# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శుక్రవారం 28, నవంబర్ 2025 | 16 పేజీలు





# పంచాయతీ.. షురూ!

**ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ**

**జిల్లా వ్యాప్తంగా 159 సర్పంచ్ స్థానాలు, 1436 వార్డు మెంబర్ స్థానాలకు ఎన్నికలు**

**పంచాయతీలో నెలకొన్న ఎన్నికల సందడి**

**అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిన అధికార యంత్రాంగం**

**నామినేషన్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు**


**నామినేషన్ ప్రక్రియను తనిఖీ చేసిన అధికారులు**

**కొత్తగూడెం, ప్రభాతవార్త :** సుమారు రెండేళ్ల నుండి ఖాళీ అయినా పంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్స్ స్థానాలకు ఎట్టకేలకు ఎన్నికలు నిర్వహించనుండడంతో పంచాయతీలో సందడి నెలకొంది... గతంలో రిజర్వేషన్ల కారణంగా ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ న్యాయస్థానం విధించడంతో ఆ ప్రక్రియ నిలిచిపోయింది ఎట్టకేలకు మరల ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేయడంతో పంచాయతీ ఎన్నికల శంఖారావం పూజించారు. అన్ని పంచాయతీలకు ఎన్నికలు జరగడంతో ఇప్పటికే ప్రభుత్వం రిజర్వేషన్లు కూడా ఖరారు చేసింది. దీంతో జిల్లా వ్యాప్తంగా గురువారం నుండి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. ఎన్నికల్లో అత్యంత కీలకమైన నామినేషన్ ఘట్టానికి అధికారులు శ్రీకారం చుట్టడంతో పంచాయతీలో ఎన్నికల కోలాహలం మొదలైంది.

2వ పేజీలో...

ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ...

పంచాయతీ ఎన్నికలు షురూ అయ్యాయి తొలి అంకమైన నామినేషన్ ప్రక్రియ గురువారం నుండి ప్రారంభమైంది. తొలి రోజు జిల్లాలో మొత్తం 159 పంచాయతీల్లో సర్పంచ్ స్థానాలు ఉండగా తొలి రోజు ఆయా పంచాయతీలో 82 మంది అభ్యర్థులు సర్పంచ్



# 1బి రికార్డు మాయం

**వారసత్వం పేరిట పుట్టుకొచ్చిన కొత్త పట్టాలు**

**ఫెన్సింగ్ వేసిన ప్రభుత్వ భూమి పరాయి పాలు**

**భారీ నజరాణాలతో ధరణి కి బురిడీ**

**2016 వరకు ఒక లెక్క.. కారు నజరణాతో మరోలెక్క**

**రెండు కార్ల కోసం 4 ఎకరాలు ధారాదత్తం**

**పినపాక నియోజకవర్గ ప్రతినిధి, ప్రభాతవార్త**

భూ యజమాన్యపు హక్కులను నిర్ధారించడంలో అత్యంత కీలకంగా,ప్రామాణికంగా రెవెన్యూ వ్యవస్థ పరిగణించే 1 బి రికార్డ్ కు చెద పట్టించిన ఆ శాఖ ప్రధాన అధికారులు ఏకంగా రికార్డ్ లెక్కలను తారుమారు చేసేశారు.తమ స్వార్ధ ప్రయోజనాల కోసం రెవిన్యూ వ్యవస్థ ను తాకట్టు పెట్టేసిన ఘనులు అసలు రికార్డుల్లోనే లేని వ్యక్తులకు 1బి లో చోటు కల్పించి కొత్త పట్టాదారు పుస్తకాలు జారీచేశారు.తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇప్పించండి మహాప్రభో అంటూ రెవిన్యూ కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి విసిగి వేసరిన నిర్భాగ్యులందరో అన్ని ఆధారాలు ఉండి కూడా అధికారులు అడిగిన అమ్యామ్యాలు ముట్టజెప్పలేక ఇప్పటికీ పట్టాలు రాక కాలి చెప్పులు అరిగిన వారెందరో ఉన్నారు.కానీ అధికారులు అడిగిన కారు నజరానా గా తమ చేతికి రాగానే చకచకా పరాయి వారి పట్టా నంబర్ తో యజమాన్యపు హక్కులు ఇంటికి నడిచి వచ్చేస్తున్నాయి.

మణుగూరు మండల పరిధిలోని ముత్యాలమ్మ నగర్ గ్రామ పంచాయతీ భూమి రికార్డుల తారుమారులో ఇద్దరు తహసీల్దార్ లు రూ 30లక్షల విలువ చేసే రెండు కార్లు నజరానా గా లంచం తీసుకున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒక తహసీల్దార్ పాసు పుస్తకం ఇస్తే మరొకరు భూమి అప్పగించినట్లు తెలుస్తుంది.సమితిసింగారం రెవిన్యూ గ్రామంలో సర్వే నంబర్ 314 సుమారు2వేల ఎకరాల పై చిలుక విస్తీర్ణం కలిగి ఉంది. మండల పరిధిలోని తోగ్గుడెం, సంతోష్ నగర్,ముత్యాలమ్మ నగర్,సమితి సింగారం,

2వ పేజీలో...




# కాంగ్రెస్ ఇంట ఇసుక పోరు



**ఆయా పంచాయతీలపైనే కన్ను**

**గోదావరి బేసిన్ సర్పంచ్‌లపై కన్నేసిన ఇసుక మాఫియా**

**సర్పంచ్ అభ్యర్థుల గెలుపే లక్ష్యం**

**పార్టీ ముఖ్యులపై వత్తిడి**

**నాయకత్వాన్ని గుప్పిట్లో పెట్టుకొని ఎత్తుగడలు**

**వ్యాపారమే ఎజండా**

**హస్తం పాత కొత్త నేతల మధ్య ఆదిపత్య పోరు**

చర్ల, (ప్రభాతవార్త)

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగడంతో పల్లెల్లో ఎన్నికల కోలాహలం మొదలైంది.మొదటి విడత జరగనున్న ఎన్నికలకు గురువారం నుండి నామినేషన్లు స్వీకరించే పక్రియ ప్రారంభం అవ్వడంతో ఆశావాహులు పార్టీ కార్యాలయం నాయకుల చుట్టి ప్రదక్షణలు చేస్తుండగా పార్టీ నాయకులు మూడు వర్గాలుగామారి ఆయా

2వ పేజీలో...



**మరో 50 సభ్యులు**

**హిడ్మాది బూటకపు ఎన్ కౌంటర్**

**30న చత్తీస్‌గఢ్ దండకారణ్య బంద్‌కు పిలుపు**

**దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటి కార్యదర్శి వికల్ప్ పేరిట లేఖ**

2వ పేజీలో...

# పోలీసుల అదుపులో దేవ్ జీ

చర్ల,నవంబర్ 27,( ప్రభాతవార్త )

ఏపిలోని మారేడుమిల్లి అటవి ప్రాంతంలో నవంబర్ 18న జరిగిన నకిలీ ఎన్ కౌంటర్ లో కేంద్ర కమిటి సభ్యుడు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటి సభ్యుడు మడివి హిడ్మాతో సహ ఆరుగురు మృతిచెందగా 19న జరిగిన మరో భూటకపు ఎన్ కౌంటర్లో ఏవోబి సభ్యుడు సురేష్ టెక్ శంకర్ తో 5గురు కాంమ్రెడ్స్ మృతిచెందారని వీరందరినీ పోలీసులు పట్టుకొని చంపారని ఈ ఎన్ కౌంటర్ కి నిరసనగా ఈ నెల 30న చత్తీస్‌గఢ్ దండకారణ్య బంద్


भारत की कम्युनिस्ट पार्टी (माओवादी)

# పంచాయతీ షురూ..

(మొదటి పేజీ తరువాయి..)

స్థానాలకు పోటీ చేస్తూ తమ నామినేషన్లను దాఖలు చేశారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా 1436 వార్డు మెంబర్ స్థానాలు ఉండగా తొలి రోజు 87 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. తొలి రోజు కావడంతో ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేయనప్పటికీ సమయం సమీపిస్తున్న కొలది గడువు దగ్గర పడుతున్నడంతో మరింతగా నామినేషన్లు దాఖలు అయ్యే అవకాశాలు ఉన్నట్లు అధికారులు తెలుపుతున్నారు.

### పంచాయతీల్లో నెలకొన్న ఎన్నికల సందడి...

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక ఎన్నికల సమర శంఖారావం పూజించడంతో పంచాయతీలో ఎన్నికల సందడి నెలకొంది గురువారం నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో ఆయా పార్టీలు అభ్యర్థులు ఎంపిక చేసి వారికి సంబంధించిన పత్రాలు అన్ని సిద్ధం చేసి నామినేషన్లు దాఖలు చేసేందుకు సంసిద్ధులవుతున్నట్లు తెలుస్తోంది గెలిచే అభ్యర్థులను అందరి ఆమోదంతో ఎంపిక చేసి కచ్చితంగా పంచాయతీ ఎన్నికల్లో గెలిచి తీరాలని పట్టుదలతో ఆయా పార్టీలు ఉన్నట్లు తెలుస్తోంది.

### అన్ని ఏర్పాట్లు పూర్తి...

పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ఇప్పటికే జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు గురువారం నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో పంచాయతీలు ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటు న్నారు జిల్లావ్యాప్తంగా 159 సర్పంచ్ స్థానాలకు 1436 వార్డ్ మెంబర్ స్థానాలకు ఎన్నికలు జరగను న్నాయి ఎందుకు సంబంధించి పోలింగ్ కేంద్రాలను సైతం అధికారులు ఇప్పటికే గుర్తించి అన్ని వస్తువులు ఉన్నాయా లేదా అని చెక్ చేస్తున్నారు అదేవిధంగా పంచాయతీలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేశారు.

### నామినేషన్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు...

పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు. నామినేషన్ కేంద్రాలకు 100 మీటర్ల దూరంలో పార్టీ కార్యకర్తలు నాయకులనుంచి ఎక్కువ మంది నామినేషన్ కేంద్రంలోకి ప్రవేశించకుండా పోలీస్ సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు అదేవిధంగా ఆయా పార్టీల కార్యకర్తలు తమ అభ్యర్థులతో వచ్చిన సమయంలో ఇతర పార్టీలు నుంచి ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేలా చూసుకుంటున్నారు ఈ నేపథ్యంలో ఇప్పటికే ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. నామినేషన్ ప్రక్రియను తనిఖీ చేసిన అధికారులు మొదటి దశ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చూసేందుకు ఎన్నికల అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాకు కేటాయించిన ఎన్నికల వ్యయ పరశీలకురాలు లావణ్య జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. అశ్వాపురం మండలంలోని నామినేషన్ కేంద్రాల ను పరిశీలించారు. అభ్యర్థులు సమర్పించిన నామినేషన్ పత్రాలు, జతపరిచిన అఫిడవిట్లు, ఖర్చుల వివరాలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు పరిస్థితులను పరిశీలించారు. ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఖర్చులు వివరాలు ఎప్పటికప్పుడు తీసుకోవాలని సూచిస్తున్నారు.

# పోలీసుల అదుపులో దేవ్‌జీ

(మొదటి పేజీ తరువాయి..)

పిలుపునిస్తున్నామని మావోయిస్టు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటి కార్యదర్శి వికల్ప్ పేరిట పత్రికలకు సంచలన లేఖ విడుదల చేసారు.

### పోలీసుల అదుపులో దేవ్ జీ

మా వోయిస్టు కేంద్ర కమిటి కార్యదర్శి తిప్పరి తిరుపతి ఆలియాస్ దేవ్ జీ పోలీసుల అదుపులో ఉన్నట్లు వికల్ప్ పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు.దేవ్ జీ తోపాటు మరో 50 మందిని హిడ్మా ఎన్ కౌంటర్ రోజునే వివిధ ప్రదేశాలలో అరెస్టు చేసారని పోలీసుల అదుపులో తిరుపతితోపాటు మరో 50 మంది సభ్యులకు ఎటువంటి హని తలపెట్ట కుండా కోర్టులో హాజరు పరచాలని కోరారు.ఏపి పోలీసుల అదుపులో ఉన్న దేవ్ జీ మిగిలిన సభ్యుల విడుదలకు న్యాయవాదులు మానవ హక్కుల సంస్థలు సామాజిక సంస్థలు ప్రజా స్వామిక వాదులు విద్యార్థులు మేధావులు పత్రికా మిత్రులు కృషిచెయ్యాలని విజ్ఞప్తి చేసారు. ఇటువంటి మారణగోమాలను ఆపడానికి ముందుకు సాగాలని ఈ అణిచివేతకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రజా ఉద్యమాలకు మద్దతుగా నిలవాలని కోరారు.కాగా హిడ్మా ఎన్ కౌంటర్ పై న్యాయ విచారణ చెయ్యాలని హక్కుల సంఘాల నేతలు ఇప్పటికే కోరుతుండగా దేవ్ జీ పోలీసుల అదుపులో ఉన్నాడని ఆయన్ని వెంటనే కోర్టులో హాజరు పరచాలని మద్దతుదారులు ప్రజా సంఘాల నేతలు హైకోర్టును ఆశ్రయించిన వేళ ఆంధ్రప్రదేశ్ డిజిపి దేవ్ జీ పోలీసుల అదుపులో లేదని కోర్టు విన్నవించినట్లు పత్రికలలో చూసాం.కాగా మావోయిస్టు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటి కార్యదర్శి వికల్ప్ పేరట విడుదలైన లేఖతో సర్వత్రా కొంత ఆందోళన నెలకొంది.

# 1బి రికార్డ్ మాయం

(మొదటి పేజీ తరువాయి..)

సీతానగరం గ్రామాల్లో విస్తరించి ఉన్న ఈ నంబర్ రెవిన్యూ శాఖ కు కాసుల వర్షం కురిపిస్తోంది. పట్టా ఒక చోట ,భూమి మరో చోట చూపిస్తూ కొంతమంది దళారులు ఇప్పటికే రియల్ పేరుతో కోట్లు కూడబెట్టుకోగా ఈ దందా మొత్తం రెవిన్యూ కనుసన్నలలో జరగడం విశేషం. ముత్యాలమ్మ నగర్ లో పంచాయతీ భవనం నిర్మిస్తున్న ప్రాంతంలో ని సర్వే నంబర్ 314 పక్కా ప్రభుత్వ భూమి అంటూ తేల్చి గతంలో ప్రభుత్వ ఖర్చులతో ఫెన్సింగ్ వేసిన రెవిన్యూ అధికారులు ఇప్పుడు భూమి తమదే అని చెప్పలేక సతమతం అవుతున్నారు. 314/140, 314/141 సర్వే నంబర్ లలో 4ఎకరాల 6 గుంటల భూమి కి యజమాని నేనే అంటూ ఓ వ్యక్తి ముందుకు రావడం తో కుంభకోణం మొత్తం బట్ట బయలు అవుతుంది. 2016 వరకు ఒకరి పేరిట హక్కులు ఉండి తోగ్గుడెం గ్రామంలో ఉన్న భూమిని హఠాత్తుగా కొత్త వ్యక్తి కి పట్టా పుస్తకం ఇచ్చేసి ముత్యాలమ్మ నగర్ లో భూమి చూపించడం తో స్థానికంగా ఉన్న గిరిజనులు నివ్వెర పోతున్నారు. సమితిసింగారం రెవిన్యూ గ్రామంలో ఖాతా నంబర్ 241 తో పై రెండు సర్వే నంబర్ లకు కొమరం మంగయ్య హక్కు దారుడిగా ఉన్నట్లు 1 బి రికార్డు స్పష్టం చేస్తోంది. తెలంగాణ ప్రభుత్వం నూతన పాసు పుస్తకాల జారీ కోసం చేపట్టిన ప్రక్రియ లో కూడా ఇదే విషయం పై సదరు వ్యక్తి కి నోటీస్ ఇవ్వడం తో పాటు పంచయితి,రెవిన్యూ కార్యాలయాల వద్ద కూడా 1 బి ప్రతిని అభ్యంతరాల కోసం ఉంచారు. ఇంత చేసిన అధికారులు, పట్టా దారుడి సంతకం ,వేలిముద్రలు లేకుండానే అదే ఇంటి పేరుతో ఉన్న వ్యక్తి వారసత్వ పు విభాగంలో పట్టా ఇచ్చేసారు. ఈ దగా కోసం అప్పటి అధికారికి దళారులు ఓ కొత్త కారు గిఫ్ట్ గా ఇచ్చిన ట్లు సమాచారం. నాటి నుంచి సర్వే నంబర్ 314 లో పలు చోట్ల దొంగ పట్టతో భూములు అమ్మేసిన కేటుగాళ్ళు తాజాగా ముత్యలమ్మ నగర్ లోని అదే సర్వే నంబర్ లో గల ప్రభుత్వ భూమిలో పాగా వేసి ఇప్పటికే రూ 1 కోటి కి పైగా భూ అమ్మకాల ద్వారా లావా దేవిలు నిర్వహించినట్లు ప్రభుత్వ భూములు కొని మోసపోయిన బాధితులు వాపోతున్నారు. ఇటీవల కాలంలో మణుగూరు రెవిన్యూ రికార్డులను చిత్తు కాగితాలు గా మార్చేసి వ్యవస్థను భ్రష్టు పట్టించిన అధికారి చేష్టల మూలంగా పలువురు ఆ భూమి ని పట్టా భూమి అని నమ్మి మోసపోయినట్లు బాధితులు గోడు వెలి బుచ్చుతున్నారు. ఇందుకు గాను ఈ అధికారికి కూడా భారీ నగదు తో పాటు కారు కొనిచ్చి నట్లు చెపుతున్నారు. రెవిన్యూ రికార్డులు ఇంత స్పష్టంగా 2016 తర్వాత అక్రమ మార్గంలో భూమి హక్కులు మారాయి అని చెపుతున్నప్పటికి అధికారులు సదరు భూమిలో జరుగుతున్న రియల్ వ్యాపారం పై నోరు మెదపడం లేదు. అసైన్ మెంట్ కమిటీ లు లేకుండా అసైన్ మెంట్ పట్టాలు ఎలా జారీ అవుతున్నాయో అన్న విషయం పై అధికారులు దృష్టి పెట్టి ముత్యాలమ్మ నగర్ భూమి పై నిగ్గు తేల్చాలని పలువురు కోరుతున్నారు

# కాంగ్రెస్ ఇంట(ఇసుక)పోరు

(మొదటి పేజీ తరువాయి..)

వర్గాల గెలుగు గుర్రాల వేటలో పడ్డారు.పంచాయతీ ఎన్నికల్లో ఫేస్ వ్యాల్యూతోపాటు ఆర్థిక బలం ఉన్న తమ అనునాయుల వైపు నేతల చూస్తు పార్టీ కేడర్ పై అంత ఫోకస్ పెట్టకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటో అర్థంకాని పరిస్థితిలో కొందరు ఉంటే పార్టీనే నమ్ముకొని ఇన్నాళ్లు పనిచేసిన కొందరు నాయకులు కార్యకర్తలు ముఖ్యనాయకుల వ్యవహారశైలిపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.వీరి దృష్టి సైతం ఇసుక పంచాయతీ పై పైనే ఉండటం విశేషం..

### ఆయా పంచాయతీలపైనే కన్ను

మండలంలో 26 పంచాయితీలు ఉండగా ముఖ్యంగా గోదావరి పరివాహక పంచాయితీలు కుదునూరు ఆర్.కొత్తగూడెం (దానవాయిపేట) సత్యనారాయణపురం కలివేరు తేగడ గొమ్ముగూడెం లింగాపురం గొంపల్లి మొగళ్లపల్లి సి.కత్తిగూడెం కొయ్యూరు సుబ్బంపేట కొత్తపల్లి పంచాయితీల సర్పంచ్ అభ్యర్థుల ఎంపికలో తీవ్రపోటీ నెలకొంది.గోదావరి పరివాహక ప్రాంతం కావడంతో ఇక్కడ గెలిచిన సర్పంచులు భవిష్యత్తులో కీలకం కానున్నారు.సీతమ్మ సాగర్ బ్యారేజ్ నిర్మాణంలో భాగంగా ప్రభుత్వం డీసిల్టేషన్ పేరుతో ఇసుక పూడికతీతకు అనుమతులు ఇచ్చింది.ఆయా పంచాయితీలలో ఇప్పటికే కొన్ని ర్యాంపులు నడుస్తుండగా భవిష్యత్తులో మరిన్ని ర్యాంపులు




మంజూరు అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి.ఇసుక నూతన ర్యాంపుల మంజూరులో సర్పంచులు కీలకం కానున్నారు.రానున్న అవసరాలను దృష్టా ఇక్కడ పోటీ చేసి గెలిస్తే చక్రం తిప్పవచ్చని కాంగ్రెస్ లో ఆశావాహులు ఎక్కువైయ్యారు.సీట్ల పంపకాల విషయంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భుదవారం జరిగిన పార్టీ ముఖ్యనేతలు కార్యకర్తల సమావేశంలో వర్గపోరు తీవ్రస్థాయికి చేరిందంటే కేవలం ఇసుక వ్యవహారామే కీలక అంశం

### కాంగ్రెస్‌లో ఇసుక పోరు

కాంగ్రెస్ పార్టీలో ఇసుక పోరు మొదలైంది.పార్టీ కార్యాలయం సాక్షి గా జరిగిన సమావేశం రసాభసాగా మారింది.గోదావరి పరివాహక ప్రాంతాల సర్పంచు అభ్యర్థుల ఎంపిక పై తాము సూచించిన వారికే టికెట్ ఇవ్వాలని రెండుమూడు వర్గాలుగా చీలి ఎవరికివారే ఆదిపత్య ధోరణి ప్రదర్శించారు.సీట్ల కేటాయింపులో నాయకుకు ఒంటెద్దు పోకడలు పోతే ఎవరికివారే తమ సొంత ఎజండాతో ముందుకు సాగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.గతంలో జరిగిన ఎన్నికలలో ఇంత పోటీ లేకపోయినా ఇసుక వ్యాపారం పుణ్యమా అంటు అధికార పార్టీ రోడ్డున పడే పరిస్థితి నెలకొంది.పార్టీలో ఎవరు టికెట్ తెచ్చుకుంటే వారికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఇసుక మాఫియా హామీ ఇవ్వడంతో సీట్ల కేటాయింపులో తమలో తామ బల ప్రదర్శన ప్రదర్శిస్తున్నారు.

### గోదావరి బేసిన్ పై కన్నేసిన ఇసుక మాఫియా..

గోదావరి పరివాహక ప్రాంతాల సర్పంచ్ అభ్యర్థులను గెలిపించే భాద్యత ఇసుక మాఫియా తమ గుప్పిట్లోకి తీసుకుంది అన్న ఆరోపనలు వ్యక్తం అవుతున్నాయి.ఇప్పటికే అధికార పార్టీ ముఖ్యనేతలతో చర్చించినట్లు ఊహగానాలు వ్యక్తం అవుతుండగా వాటిని నిజం చేకూర్చే పనిలో సొంతగూటి నాయకుల వ్యవహారశైలి ఉండటం విశేషం.ఇప్పుడు అభ్యర్థులను నిలబెట్టి గెలుపించుకుంటే భవిష్యత్తులో ఇసుక మాఫియా వ్యాపారానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తవని ముందుచూపుతో అడుగులు వేస్తున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో భారీ ఎత్తున నగదు పంపిణీ చేసి తమ తమ అభ్యర్థులను గెలిపించేందుకు సర్వం సిద్ధం అయినట్లు సమాచారం.. ఇప్పటికే అధికార పార్టీ అగ్ర నాయకత్వంతోపాటు ఈ ప్రాంత నాయకులను గుప్పిట్లో పెట్టుకొని గుట్టుగా వ్యవహారాలు నడిపిస్తున్నట్లు తెలిసింది...

### పాత కొత్త నేతల్లో ఆదిపత్య పోరు..

కాంగ్రెస్ పార్టీలో పాత కొత్త నేతల్లో ఆదిపత్య పోరు సర్పంచ్ ఎన్నికల సాక్షి గా మరోసారి బహిర్గతం అయ్యింది.పార్టీలో మొదటి నుండి ఉన్న నాయకులు కొందరు పొదెం వీరయ్య తెల్లం వెంకట్రావు అంటగాగుతుండగా కొత్తగా వచ్చిన నాయకులు ఎంఎల్ ఏ వర్గంగా చలామణి అవుతున్నారు.ఇరువర్గాల నేతలు తమ అసరాలకు తగ్గట్లుగా వ్యవరిస్తుండగా వీరి మధ్య ఇసుక పంచాయితీనే ప్రధాన అంశంగా ఉండటం విశేషం అయితే నాయకులు సైతం పార్టీలో ఇసుక వ్యాపారాలు నిర్వహించే వారికే ప్రాధాన్యత ఇచ్చే అవకాశాలు ఉండటంతో పార్టీని నమ్ముకున్న నాయకులు కార్యకర్తలు తీవ్ర అసహనానికి గురౌతున్నారు.ఏది ఏమైనప్పటికీ అధికార కాంగ్రె స్ పార్టీలో సర్పంచ్ ఎన్నికల హడావుడి కన్నా భవిష్యత్తులో జరిగే ఇసుక వ్యాపార లావాదేవీలపైనే దృష్టి ఉండటంలో పార్టీ చెడ్డపేరు తెచ్చే అవకాశంఉంది.ఇప్పటికే ఈ ప్రాంతంలో జరిగే ఇసుక మాఫియా ఆగడాలతో ప్రజల్లో పార్టీపై తీవ్ర వ్యతిరేఖతలు వ్యక్తం అవుతుండగా ప్రధాన ప్రతిపక్షం ఈ అంశాన్ని ప్రజా క్షేత్రంలోకి తీసుకువెళ్లే పరిస్థితి లేకపోవడం కాంగ్రెస్ పార్టీకి ప్రస్తుత కాలంలో కలిసివచ్చే అంశం అయినా భవిష్యత్తులో మాత్రం పార్టీకి గడ్డు పరిస్థితులు ఎదురుకాక తప్పదు..

# పత్తి పంట అవశేషాలను రైతులు తగలబెట్టొద్దు

## వరి కొయ్యలను కాలిస్తే నేలలో సేంద్రియ పదార్థాలు, పోషకాలు నశిస్తాయి పొలంలోనే దున్నుకోవాలి

కామేపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త :

కామేపల్లి మండలం లింగాల రెవెన్యూ గ్రామ పరిధిలో పత్తి కట్టే పీకిన పొలాన్ని గురువారం మండల వ్యవసాయ అధికా రి బి.తారా దేవి సందర్శించి రైతులకు పంట అవశేషాలు తగలపెట్టకుండా పొ లంలోకి దున్నుకునే అంశంపై అవగాహ న కల్పించారు. ..పంట అవశేషాలను కాల్చడం ద్వారా కలిగే నష్టాలు: 1.వరి కోయలను కాలిస్తే నెలలోనే సేంద్రి య



పదార్థాలు పోషకాలు నసిస్తాయి 2. నేలలో ఉన్న వానపాములు సూక్ష్మజీవులువేడికి చనిపోతాయి . 3.వాయు కాలుష్యం పెరిగి కార్బన్ ఉద్గారాలు వాతావరణం మార్పులకు దారి తీస్తాయి 4.పొగ వలన శ్వాస సమస్యలు ,దగ్గు ,కంటి మంట ఊపిరితిత్తుల వ్యాధులు వస్తాయి . 5.పొలంలో గాలి ప్రసరణ నీటి చెరబాటు తగ్గి తదుపరి పంట దిగుబడి తగ్గిపోతుంది. 6.భూమి గట్టిపడి నీరు నిల్వ సామర్థం తగ్గిపోతుంది క్రమేపీ చౌడ భూమిగా మారుతుంది. ..పంట అవశేషాలను సద్వినియోగం చేసుకునే మార్గం : 1.కోత తర్వాత వరి కోయలను కాల్చకుండా పొలంలో ఉంచాలి . 2.స్ట్రా షట్టర్ యంత్రంతో అవశేషాలను చిన్న ముక్కలుగా చేసుకోవాలి 3.పొలంలో నీరు పెట్టి ట్రాక్టర్ తో 20 రోజులు రెండుసార్లు దమ్ము చేస్తే వరిగడ్డి కుళ్ళి పంట కోసం అందుతుంది.తర్వాత పంటలను వేసుకోవాలని ఏవో తారా దేవి సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసా య విస్తరణ అధికారి బి.జగదీశ్వర్,రైతు లు కొనకంచి పెద్ద నాగేశ్వరావు,కొనకంచి చిన నాగేశ్వరరావు,కొనకంచి కవిత వనప ర్తి కోటయ్య,అల్లరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలుపరచాలి

## . అదనపు కలెక్టర్ శ్రీజ

కొణిజర్ల నవంబర్ 27 ప్రభాత వార్త :

స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలై, నామినేషన్ల ప్రక్రియ ప్రారంభంకావడంతో గ్రమాల్లో ఎన్నికల సందడి నెలకొన్నది. ఇట్టి ఎన్నికల ప్రక్రియను అధికారులు సామన్వయంతో పటిష్టంగా నిర్వహించి అమలు పరచాలని జిల్లా అదనపు కలెక్టర్ పి శ్రీజ ఆదేశించారు. గురువారం మండల పరిధిలో గల తనికెళ్ళ ఆర్ఓ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ, స్థానిక ఎంపీడీఓ జి వర్షతో కలిసి పరిశీలించినారు. ఎన్నికల ప్రక్రియకు సంబందించి పలు సూచనలు చేసినారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సర్పంచ్, వార్డు పదవులకు




పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు ఉండాలని,అభ్యర్థులు సమర్పించిన దరఖాస్తులు టీ పోల్ యాప్లో నమోదు చేయాలని, ఏ రోజు నామినేషన్ వివరాలు అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు జిల్లా ఎన్నికల అధికారులుకు పంపాలని, ఇట్టి ప్రక్రియ పటిష్టంగా జరిగేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో వెరిఫికేషన్ ఆఫీసర్ రామకృష్ణ,ఎంపీవో ఉపేంద్రయ్య ఆర్ఓ,ఏఆర్ఓ అధికారులు, పలువురు పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.గురువారం నాడు మండల వ్యాప్తంగా ఆయా గ్రామ పంచాయతీల నుండి 13మంది సర్పంచ్ పదవికి పోటీ, 9మంది వార్డు పదవులకు అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు.

# పంచాయితీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులుపోటీ

కామేపల్లి,నవంబర్ 27 ప్రభాతవార్త:

కామేపల్లి లో సిపిఎం మండల కమిటీ సమావేశం బాలకృష్ణ అధ్యక్షతన గురు వారం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ పాల్గొని మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల్లో సిపి ఎం పోటీ చేస్తుందని అన్నారు.సిపిఎం పార్టీ ప్రజా ఉద్యమాల పార్టీ అని స్పష్టం చేశారు.ప్రజా సమస్యల కోసం నిరంతరం జనంతో మమేకమై పరిష్కారం అయ్యే విధంగా నాయకత్వం ఉంటుందని ఈ తరుణంలో దేశంలో రాష్ట్రంలో జిల్లాలో మండలంలో ప్రజా ఉద్యమాలు చేసే నాయకులు అవసరం



ఉంటుందని ప్రజా సమస్యలపై గళం విప్పాలి అంటే సిపిఎం పార్టీ అవసరం ఉంటుందని అన్నారు. పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామస్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కారం అయ్యే విధంగా ప్రభుత్వాలపై ఒత్తిడి చేసి పని చేపించుకునేందుకు ఉపయోగ ఉంటుం దని అందుకని సిపిఎం పార్టీ అభ్యర్థుల ను ప్రజాప్రతినిధులుగా గెలిపిస్తారని ఆయన కోరారు.ఈ సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు వింజం నాగభూష ణం,మండల పార్టీ కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రెడ్డి,మండల నాయకులు బాదా వత్ శ్రీను,కాటినేని కృష్ణమూర్తి,కిన్నెర రా మచంద్రయ్య,అడప ఉపేందర్,దేగల రాంబాబు,రామకృష్ణ,బోడ నరేష్,ఎట్టి రాములు,నాగభూషణ్ తదితరులు పాల్గొ న్నారు.

## చిన్నగోపతి సిపిఐ సర్పంచ్ అభ్యర్థిగా తమ్మిశెట్టి నామినేషన్

..కొణిజర్ల నవంబర్ 27 ప్రభాత వార్త:

మండల పరిధిలో చిన్నగోపతి గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి అభ్యర్థిగా సిపిఐ పార్టీ నుండి తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, పలువురు నాయకులతో కలసి గురువారం నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్ట్ పార్టీ నుండి అభ్యర్థిగా పోటీ చేయడం సంతోషంగా ఉందని,గెలిస్తే గ్రామాభివృద్ధికి పాటుపడతానని, ప్రజలు ఆశీర్వధించి గెలిపించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రబాబు, దొండపాటి రమేష్ వెంపటి పరశురాములు, మునిగ కోటేశ్వరరావు,డేరంగుల లక్ష్మయ్య,వెంకటేశ్వర్లు,భద్రయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు



## పత్తి విక్రయ పరిమితి పెంపు ఎకరాకు 12 క్వింటాళ్లకు పెంపు

*అలేరు, నవంబర్ 27,*ప్రభాతవా ర్త ,(సీ సీఐ) కొనుగోళ్లలో ఎకరానికి ఏడు క్వింటాళ్ల పత్తినే విక్రయించే అవకాశం ఉండగా, తాజాగా 11.5 నుంచి 12 క్వింటాళ్ల వరకు అమ్ముకునే వెసులు బాటును రైతులకు కల్పించారు. ఈ మేరకు సీసీఐ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు.ఆలేరు మండలం లో 3890 ఎకరాల్లో పత్తి సాగు చేయగా మూడు జిన్నింగ్ మిల్లుల్లో సీసీఐ కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తున్నారు.




# ఒక్క బాల్య వివాహం కూడా జరగకుండా చూద్దాం



కామేపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త:

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఒక్క బాల్య వివాహం కూడా జరగకుండా చూద్దామని సిడబ్ల్యూసీ చైర్పర్సన్ భారత రాణి,జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేల్పుల విజేత అన్నారు.జాతీయ బాల్య వివాహ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్ ) సంస్థ,జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంయు క్త ఆధ్వర్యంలో ఖమ్మం గాంధీ చౌక్ లో బాలికల జూనియర్ కళాశాలలో వంద రోజుల బాల్య వివాహ నిరోధక కార్యాచరణ ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వారు మాట్లా డుతూ బాల్య వివాహాల నిర్మూలన అనే ది ప్రజల భాగస్వామ్యంతో కూడుకున్న అంశమని,ప్రజలు,యువత కౌమార బాలబాలికలు అధికారులు ఇలా అందరి సమన్వయంతో సమిష్టి కృషితో ప్రయత్నం చేస్తే 2030 లోపే బాల్యవివాహాలను ఖ మ్మం జిల్లాలో సమూలంగా నిర్మూలించ వచ్చని పునరుద్ఘాటించారు.బాలికలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని చదువుకొని ఉ న్నత స్థాయికి ఎదిగిన తర్వాతనే వివా హం గురించి ఆలోచించాలని బాలలకు భారత రాణి సూచించారు.జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని భేటీ పడావో బేటి బచావో కార్యక్రమం ద్వారా ఆడపిల్లల విద్య,ఆరో గ్యం,ఉపాధి అవకాశాల పట్ల నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని తెలిపారు.బాల్య వివాహాలు ఎవ రైనా చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటా యని హెచ్చరించారు.బాలల సమస్యల పరిష్కారానికి చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలపాలన్నారు.జిల్లా విద్యాశా ఖ అధికారి చైతన్య జైనీ మాట్లాడుతూ ఆడపిల్లలు కౌమార దశలో వచ్చే మార్పు ల పట్ల ఆందోళన పడకుండా అంగన్వాడి , ఆశా కార్యకర్తలు,అందుబాటులో ఉన్న ఆరోగ్య కేంద్రాలలో నివృత్తి చేసుకోవాలని కోరారు.రక్తహీనత రాకుండా పౌష్టికాహారం తీసుకుంటూ చక్కని ఆరోగ్యంతో చదివి తల్లిదండ్రులకు జిల్లాకు మంచి పేరు తే వాలని అన్నారు.జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి జి.రవిబాబు మాట్లా డుతూ ప్రభుత్వ కళాశాలలో చదివే బాల బాలికలకు మత్తు పదార్థాలు సామాజిక మాధ్యమాలు చరవాణి వినియోగం పట్ల ప్రతి వారాంతంలో విషయాన్ని నిపుణు లచే కౌన్సిలింగ్ నిర్వహిస్తూ వారిని సరైన మార్గంలో ఉండేలా చూస్తున్నామని తెలి పారు.యువత భవిష్యత్తు పట్ల సరైన అవగాహనతోటి చదువుకోవాలని చెడు వ్యసనాలకు బానిసైతే జీవితం దుర్భరం అవుతుందని అన్నారు.ఎయిడ్ సంస్థ డై రెక్టర్ వాణి హరి ప్రసాద్ రావు మాట్లాడు తూ తమ సంస్థ ద్వారా జిల్లాలో గత మూడేళ్లుగా బాల్యవివాహాల నిర్మూలన బాలలపై లైంగిక దాడి బాల కార్మిక వ్యవ స్థ బాలల అక్రమ రవాణాలపై నిరంతరం క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ ప్రజ లకు పిల్లలకు అందరికీ అవగాహన కల్పిస్తూ 2030 లోపే బాల్యవివాహ రహిత ఖమ్మం జిల్లాగా ప్రకటించడానికి ప్రయత్ని స్తున్నామని తెలిపారు.అందుకు సహకరి స్తున్న జిల్లా స్థాయి అధికారులందరికీ పే రుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజే శారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరఫున డా క్టర్ బిందు శ్రీ మాట్లాడుతూ చిన్న వయసులో బాల్యవివాహాలను చేయడం వలన బాలికలకు వచ్చే అనారోగ్య సమ స్యలు,మానసిక శారీరక ఇబ్బందులు, మాతా శిశు మరణాలు, రక్తహీనత, సుఖ వ్యాధులు సంక్రమణం తదితర అంశాల పై వివరిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి బాలికలు తీసుకోవలసినటువంటి తగు జాగ్రత్తలపై సూచనలు చేశారు.అనంత రం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు ఆధ్వర్యంలో నిర్వ హించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల లో విజేతలైన వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు బహు మతుల ప్రధానం,మెమొంటోలు,సర్టిఫికె ట్లు అలాగే శిశు సంక్షేమ శాఖ ఉమెన్ హ బ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రంగవ ల్లుల పోటీలలో విజేతలకు మెమొంటోలు సర్టిఫికెట్లను అతిథుల చేతులమీదుగా అందించడం జరిగింది.అనంతరం బా ల్యవివాహాలను జరుపబోము, ప్రోత్స హిం చబోము అని అందరూ ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం నందు ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె.శ్రీనివాస్, డైరె క్టర్ పోపూరి వాణి,హరి ప్రసాద్ రావు,షీ టీం ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,సైబర్ సెల్ బా ధ్యులు ప్రసాద్,కళాశాల ప్రిన్సిపాల్ అనిల్ కుమార్,ఆరోగ్యశాఖ బాధ్యులు డాక్టర్ బిందు శ్రీ,శారద దుర్గ,సుబ్రమణ్యం, వు మన్ హబ్ బాధ్యులు సమీరీన్,నరేష్, భాస్కర్, రాందాస్, జె.రవీందర్,రవిచంద్ర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తొలిరోజు సర్పంచ్ 9, వార్డు సభ్యులు ఏడుగురు నామినేషన్లు

బూర్గంపహాడ్ ,నవంబర్ 28, ప్రభాతవార్త: స్థానిక ఎన్నికలలో మొదటి విడతలో భాగంగా బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా డిసెంబర్ 11వ తేదీన జరగనున్న ఎన్నికల కు తొలి రోజు గురువారం మండల వ్యాప్తంగా ఉన్న 18 గ్రామ పంచాయతీలలో సర్పంచ్



9, వార్డు సభ్యులు 7 నామినేషన్లు దాఖలు చేశారని మండల ఎన్నికల అధికారి జమలారెడ్డి తెలిపారు. బూర్గంపహాడ్3, ముసలిమడుగు 1, లక్ష్మీ ృపురం 2, సారపాక 2, కోయగూడెం 1 చొప్పున సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ వేశారు. సారపాక 6 సోంపల్లి 1 వార్డు సభ్యులుగా నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు. ఇరవెండి, మొరంపల్లి బంజర ,టేకుల చెరువు, నాగినేని ప్రోలు, పినపాక పట్టి నగర్, ఉప్పుసాక ,అంజనాపురం, నకిరిపేట, వేపలగడ్డ, మోతె పట్టి నగర్ ,తాళ్లగొమ్మూరు ,కృష్ణసాగర్ గ్రామాలలో ఒక్క నామినేషన్ కూడా దాఖలు చేయలేదని చెప్పారు. కాగా నామినేషన్లకు ఈరోజు రేపు మాత్రమే సమయం ఉండడంతో ఈరోజు అత్యధిక సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేసే అవకాశం లేకపోలేదు. సమయం తక్కువ ఉండడంతో అభ్యర్థులు చివరి నిమిషం వరకు నామినేషన్లు దాఖలు చేసే అవకాశాలు ఉన్నాయి.

## ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేస్తాం

### ప్రతి పౌరుడు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలి

### పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్

బూర్గంపహాడ్, నవంబర్ 28, ప్రభాతవార్త: సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చిన సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలో ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేస్తామని పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ తెలిపారు. గురువారం బూర్గంపాడు మండలంలోని నాగినేనిప్రోలురెడ్డిపాలెం, బూర్గంపాడు, సారపాక, మోరంపల్లిబింజర్ గ్రామ పంచాయితీలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు, నియమనిబంధనల మేరకు ఎన్నికల ప్రవర్తన నియమావళిని(ఎన్నికల కోడ్) పటిష్టంగా అమలు చేస్తామని, ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున మండల ప్రజలు, పౌరులు, రాజకీయ పార్టీల అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. శాంతి భద్రతలకు ఎలాంటి ఆటంకం కలిగించవచ్చువద్దని కోరారు. అనుమానాస్పద కార్యకలాపాలపై పోలీసు నిఘా ఉంటుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఒక పండుగలాగా జరగాలని అందరూ చట్టాన్ని గౌరవిస్తూ శాంతియుతంగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని తెలిపారు. నియమావళి నిబంధనలు ప్రకారం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిఘా పెడుతున్నామని, ప్రజలు ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వలని, డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రతి పౌరుడు స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, నిషేదిత వస్తువులు అక్రమ మద్యం, నాటు సారా. డబ్బు, ధృవపత్రాలు లేని విలువైన ఆభరణాలు, వస్తువులు అక్రమ రవాణా జరగకుండా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తామని, సమస్య ఆత్మకమైన పోలింగ్ కేంద్రాలు ఉన్న గ్రామాల్లో ప్రత్యేకమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత ఎన్నికలలో కేసులల్లో ఉన్న నేరసులను ముందస్తుగా బైండోవర్ చేయడం, సమస్యలు సృష్టించే ట్రబుల్ మాంగ్రమ్లను ముందస్తు బైండోవర్ చేస్తామన్నారు. సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఉంచామని, తప్పుడు సమాచారం, రెచ్చగొట్టే విధంగా అవమానపరిచే విధంగా రూమర్స్ సృష్టించడం లాంటివి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తే సంబంధిత వ్యక్తులు, వాట్సప్ అడ్మిన్లపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మేడా ప్రసాద్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన పలువురు అధికారులు

బూర్గంపహాడ్, నవంబర్ 28, ప్రభాతవార్త: స్థానిక ఎన్నికల కు సంబంధించి మండల వ్యాప్తంగా 8 నామినేషన్ల



స్వీకరణ కేంద్రాలు ఏర్పాటు చేశారు. గురువారం మండల పరిధిలోని మొరంపల్లి బంజర గ్రామపంచాయతీ నామినేషన్ స్వీకరణ కేంద్రంలో జిల్లా సాధారణ పరిశీలకులు సర్వేశ్వర్ రెడ్డి, డిపిఒ అనూష ,జడ్పీ సీఈవో నాగలక్ష్మి ృ లు పరిశీలించారు రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల అధికారులకు పలు సూచనలు చేశారు. నామినేషన్ వేసే వారికి పత్రాలు అందించాలని వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు.

## భద్రాచలంలో నామినేషన్ల పర్వం

### ప్రారంభం మొదటి రోజు రెండు సర్పంచ్, 12 వార్డ్ మెంబర్ నామినేషన్ లు దాఖలు

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త : భద్రాచలంలో మొదటి విడత పంచాయతీ ఎన్నికలకునామినేషన్ పర్వం ప్రారంభమైంది. మొదటి రోజు సర్పంచ్ స్థానానికి ఇరువురు అభ్యర్థులు నామినేషన్ కు దాఖలు చేయగా.. వార్డు మెంబర్ గా పోటీ చేసేందుకు 20 వార్డులకు గాను మొత్తం 12 మంది నామినేషన్లను దాఖలు చేశారు. కాగా ఈ ప్రక్రియకు మరో 48 గంటలు మాత్రమే గడువు ఉండడంతో అధిక సంఖ్యలో నామినేషన్లు దాఖలయే అవకాశం ఉందని ఎన్నికల అధికారులు అంచనా వేస్తున్నారు. భద్రాచలం ఎన్నికల అధికారిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.శ్రీనివాసరావు వ్యవహరిస్తున్నారు. నామినేషన్ వేయడానికి వచ్చే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టారు.

## మన జీవితానికి మనమే కాపలాదారులం

## డ్రగ్స్ వ్యసనంపై అవగాహనతో ముందడుగు

బూర్గంపహాడ్, నవంబర్ 28, ప్రభాతవార్త: నాషా ముక్త్ భారత్ అభియాన్ 5 ఏళ్ల వేడుకలలో భాగంగా డ్రగ్స్ వద్దు, డ్రగ్స్ నిషేధంపై ప్రతిజ్ఞ కార్యక్రమం లో భాగంగా జిల్లా మహిళా



సాధికారత శాఖ ప్రతినిధులు స్వాతి, ప్రియాంక, మోనిక లు బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, వాటి వల్ల కలిగే శారీరక–మానసిక–సామాజిక హానుల గురించి వివరించి, డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులకు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాల్సిన అవసరాన్ని వివరిస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న “నాషా ముక్త్ భారత్” కార్యక్రమ లక్ష్యాలను పరిచయం చేశారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బ్యానర్ ముందు విద్యార్థులు డ్రగ్స్ కు బానిస కావొద్దు అంటూ సామూహికంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం ద్వారా మాదకద్రవ్యాల నుండి దూరంగా ఉండి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని విద్యార్థులు సంకల్పం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.




## రాజ్యాంగం అమలైన రోజునే రాజ్యాంగ నిర్మాతను అవమానం

### పంచాయతీ అధికారిపై చర్యలు తీసుకోవాలి !! ముద్దా పిచ్చ

భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించిన భద్రాచలం గ్రామపంచాయతీ అధికారిపై తక్షణం జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ముద్దా పిచ్చయ్య గురువారం ప్రక్కన ద్వారా డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ముద్దా పిచ్చయ్య మాట్లాడుతూ.... పంచాయతీ ఎన్నికల నియమావళి ప్రకారం భద్రాచలం గ్రామపంచాయతీ అధికారి తన సిబ్బందికి సూచనలు ఇవ్వడం వలనే అంబేద్కర్ విగ్రహాన్ని ముసుగు వేసి అవమానించడం చాలా దారుణమని, రాజకీయ పార్టీ నాయకుల విగ్రహాలకు ముసుగులు తొడగడం ఎన్నికల నియమావళి కిందికి వస్తుంది కానీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజకీయ నాయకుడు కాదు అలాంటప్పుడు పంచాయతీ అధికారి అత్యుత్సాహంతో ఏ విధంగా అంబేద్కర్ విగ్రహానికి ముసుగులు తొడుగుతారని ప్రశ్నించారు.అది కూడా



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలైన రోజునే ఈ విధంగా అవమానించడం దేశ ప్రజలందరినీ అవమానించడం గానే భావిస్తున్నామని, రాజకీయ నాయకులకు రాజ్యాంగ నిర్మాతకు తేడా తెలియని అధికారుల వలనే ఇటువంటి అవమానాలు జరుగుతున్నాయని దుయ్యబట్టారు. రాజ్యాంగం అమలైన రోజునే ఆ రాజ్యాంగ నిర్మాతకు ముసుగు తొడిగి అవమానించిన సంఘటనకు పూర్తి బాధ్యత పంచాయతీ అధికారిదేనని,తక్షణం జిల్లా కలెక్టర్ స్పందించి రాజ్యాంగం అమలైన రోజునే రాజ్యాంగ నిర్మాతను ముసుగుతో అవమానించిన పంచాయతీ అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.లేనిపక్షంలో దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని పేర్కొన్నారు.

## అంతర్రాష్ట్ర కవితల పోటీలో భద్రాద్రి వాసికి ప్రధమ స్థానం

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త : మరాఠీ తెలుగు ద్విభాషా సేవా సమితి, సిరోంచ పట్టణం(గడ్చి) రోలి జిల్లా, మహారాష్ట్ర నిర్వహించిన అంతర్రాష్ట్ర కవితల పోటీలో భద్రాచలం నివాసి, న్యాయవాది, కవి అయిన పామరాజు తిరుమలరావు రాసిన ఖిమాతృభాష వేదనఖి కవిత ప్రధమ స్థానంలో నిలిచినట్లు నిర్వాహకులు మనోహర్ సలాస్కర్ ఒక ప్రకటనలో తెలియచేసారు. ఈ కవితల పోటీలో 310 మంది కవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవి పామరాజు తిరుమలరావుని భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం, పాకాల దుర్గాప్రసాద్, యేగి సూర్యనారాయణ, జి. యస్. శంకరరావు, సోమరౌతు శ్రీనివాస్, గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత, డాక్టర్ కె. రవికుమార్, డాక్టర్ పి. రాజశేఖర్, డాక్టర్ పి. విజయరావు, ప్రముఖ కవులు మాల్యశ్రీ, ఎన్.సి. హెచ్. చక్రవర్తి, డాక్టర్ వీధుల రాంబాబు, కె. వి. వి.యస్. మూర్తి, డాక్టర్ గోళ్ళ భూపతి రావు, బోగాల శ్రీనివాస్ రెడ్డి,రాజా శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు ఎం.వి. రమణారావు, గొడపర్తి నాగరాజు, ఎం. వి. ప్రసాద్, కొడాలి శ్రీనివాసన్, పేరాల నాగరాజు, ఎం వి. రమణ, ఇండ్ల శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.



# నేటి నుంచి ఇంటర్ కంపెనీ కబడ్డీ టోర్నమెంట్

### పనులను పర్యవేక్షించిన కొత్తగూడెం ఏరియా జీఎం షాలేం రాజు

**రుద్రంపూర్, నవంబర్ 27 ప్రభాతవార్త:** ఈ వార్షిక సంవత్సరం 202526 లో కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ కొత్తగూడెం ఏరియాలో నిర్వహించుటకు నిర్ణయించడమైనది. అందులో భాగంగా గురువారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ కాలనీలో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం నందు కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ కొరకు ప్లే గ్రౌండ్ ను, క్రీడాకారుల కొరకు ఏర్పాటు చేసిన వసతి గృహాలను సంబంధిత అధికారులు ఎజిఎం(సివిల్) డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, డిజిఎం(ఈ ఎం) ఏరియా వర్క్ షాప్ జె. క్రిస్టఫర్, స్పోర్ట్స్ సూపర్వైజర్స్ ఆర్గనైజర్స్ ఇతర అధికారులతో కలసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణకు కబడ్డీ కోర్ట్స్, స్టేజ్ ప్రిపరేషన్ పనులను పర్యవేక్షించి త్వరితగతిన పనులను పూర్తి చేయాలని మన కొత్తగూడెం ఏరియా నందు నిర్వహిస్తున్న కబడ్డీ టోర్నమెంట్ ఈనెల 28 వ తేదీ నుండి 30 తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, అందుకు కావలసిన పనులను ఏమాత్రం నిర్లక్ష్యము, జాప్యం లేకుండా ప్రత్యేక చొరవతో, వివిధ కమిటీలుగా ఏర్పడి కంపెనీ లెవెల్ లో నిర్వహిస్తున్న ఈ కబడ్డీ పోటీలను ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించి మరల మన కొత్తగూడెం ఏరియాలో కోల్ ఇండియా లెవెల్ క్రీడా పోటీలను నిర్వహించుటకు అనుమతులు పొందేలా ఈ క్రీడలను నిర్వహించాలని, అలాగే కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డీ నిర్వహణకు అవసరమైన వసతులను (గ్రౌండ్ ప్రిపరేషన్ వర్క్స్, క్రీడలను ఆడుటకు వస్తున్న క్రీడాకారులకు వసతి గృహము, భోజన



వసతి, కబడ్డీ కోర్ట్ ప్రిపరేషన్, సాయంత్రం సమయాలలో కూడా నిర్వహించుటకు ఫ్లడ్ లైట్ సదుపాయాము , ఇతర కబడ్డీ నిర్వహణకు కావలసిన పనులను గూర్చి సంబంధిత అధికారులచే గ్రౌండ్ నందు పర్యటించి ఎటువంటి లోటు పాటులు జరగకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు, స్పోర్ట్స్ సూపర్వైజర్స్, ఆర్గనైజర్స్ లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఎజిఎం(సివిల్) సిహెచ్. రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, డిజిఎం(ఈ ఎం) ఏరియా వర్క్ షాప్ జె. క్రిస్టఫర్, స్పోర్ట్స్ సూపర్వైజర్స్ ఎంసి. పాస్నెట్, జాన్ వెస్లీ, సిహెచ్. అశోక్, పరసా శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ బి. భీముడు, స్పోర్ట్స్ జనరల్ కెప్టెన్ బి. వెంకటేశ్వర్లు, స్పోర్ట్స్ ఆర్గనైజర్స్ సిహెచ్ సాగర్, కే శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్ ప్రేమ్ కుమార్, జి రాజశేఖర్, ఎస్.కె గులాం గౌస్, మహేష్ ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఇన్చార్జిగా మురళి నియామకం

### అందజేసిన ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్



**రుద్రంపూర్, నవంబర్ 27 ప్రభాతవార్త:** స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణిలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్. సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ యూనియన్ కృషి చేస్తుందని తెలియజేస్తూ ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. సత్తుపల్లిలో యూనియన్ బలోపేతానికి కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సత్తుపల్లి ఇన్చార్జిగా గాదే మురళీ కృష్ణను నియమించి నియామక పత్రాన్ని అందజేసిన వైస్ ప్రెసిడెంట్ రజాక్. రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో కాంట్రాక్ట్ ఉద్యోగులకు సింగరేణి సంస్థ లాభాలలో మొదటి సంవత్సరం 5000 , రెండవ సంవత్సరం 5,500 రూపాయలు ఇప్పించిన ఘనత ఐఎన్టీయూసీ యూనియన్ అని తెలియజేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులందరూ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమలో నాయకులు క్రాంతి కుమార్, రామారావు, బాలాజీ,పోచం శ్రీనివాస్, మల్లారపు కొమరయ్య, కొలుగూరి వెంకటస్వామి, బాజీ, రవిశంకర్ , ఖాజా , చాంద్ , ఐ వి రెడ్డి , శ్రీధర్ , సురేష్ , శ్రీనివాస్ , సందీప్ , దావూద్ , రాము , రాంబాబు ,శ్రీధర్,అఫ్రోజ్,పాషా, రాజశేఖర్, కిరణ్, గోపి, విజయ్, శుభానీ,వీరబాబు, రాజేష్,ప్రసాద్, సత్యం, శుభానీ, శ్రీను లోకేష్, పవన్, వెంకటేశ్వరావు, రమేష్, ఇతర ముఖ్య నాయకులు , కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు

**పాల్వంచ టౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం హయాం లోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు అన్నారు. పాల్వంచ మండల,పట్టణ ముఖ్య నాయకుల సమావేశం గురువారం నిర్వహించారు. స్థానిక అయ్యప్ప నగర్ లోని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం 2 లక్షల రుణ మాఫీ, ఎకరానికి 12 వేల రూపాయల రైతు బరోసా, రైతు బీమా,ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు,సన్న ధాన్యం పై క్వింటాకు 500 రూపాయల బోనస్ వంటి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మహిళల కోసం ఉచిత రవాణా సౌకర్యం పొదుపు గ్రూపులకు వడ్డీ లేని రుణాలు,ఇందిరమ్మ చీరల పంపిణీ,సబ్సిడీ పై గ్యాస్ పంపిణీ 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్,రేషన్ కార్డుల పంపిణీ,రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాలు చేపట్టిందన్నారు.కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి గ్రామం లో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలు వివరించాలన్నారు.త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల సమరానికై సిద్ధం కావాలన్నారు.



పాల్వంచ మండలం పరిధి లోని రెడ్డిగూడెం(ప్రభాత్ నగర్) గ్రామానికి చెందిన పొదెం పూర్ణాచందర్ రావు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కొత్వాల, యర్రంశెట్టి ల నాయకత్వం లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్య క్రమంలో మాజీ జడ్పీ చైర్మెన్ బరిపటి వాసుదేవరావు, మాజీ జడ్పీటీసీ ఎర్రం శెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఆర్టీఏ మెంబెర్ బాదర్ల జోషి,పెద్దమ్మ గుడి మాజీ చైర్మన్ మహీపతి రామ లింగం, కాంగ్రెస్ నాయకులు అయిత గంగాధర్,దేవీలాల్, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్,దార చిరంజీవి,లింగ్యా నాయక్, బ్రహ్మాచారి, అరుణా రెడ్డి,డిష్ నాగేశ్వర రావు, చాంద్ పాషా,వై వెంకటేశ్వర రావు, ధర్మసోత్ ఉపేందర్,వాసం మంగయ్య,సామా జనార్ధనరెడ్డి,గంధం నరసింహారావు,భద్రా రెడ్డి,అజ్మీర జగదీష్ భూక్యా గిరిప్రసాద్, బానోత్ గిరి,భావ్ సింగ్, భాషా,మాలోత్ కోటి నాయక్,వాసుమల్ల సుందర్,బోశెట్టి సాంబయ్య,బండి ఉదయ్,కొత్తపల్లి రవి,కటుకూరి శేఖర్,బండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నవభారత్ విద్యార్ధినికి అంతర్జాతీయ గుర్తింపు

**పాల్వంచ టౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త:**

ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా ప్రపంచ సాహిత్య వేదిక ప్రతిష్టాత్మకంగా ఆదివారం అంతర్జాలంలో ప్రతిష్టాత్మకంగా 13 గంటల పాటు బాలసాహిత్య భేరి పేరుతో "అంతర్జాతీయ బాల రచయితల సమ్మేళనం" నిర్వహిస్తుంది. ఈ విశేషమైన కార్యక్రమంలో పాల్గొనటానికి పాల్వంచ లో ఉన్న నవభారత్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని బి.సుగంధిని ఎంపికయింది. కథ, వచన కవిత్వం, గేయం, పద్యం విభాగాల్లో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు విద్యార్థిని విద్యార్థులు 101 మంది కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ చిన్నారి కథ విభాగంలో ఎంపికైందని మూడు నిమిషాల పాటు కథ వినిపిస్తుందని పాఠశాల కరస్పాండెంట్ సంతోష్ గారు,ప్రిన్సిపల్ ఎన్.వి.కె ప్రసాద్ హర్షాన్ని వ్యక్తంజేశారు.




# ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 27:**



జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఇంగ్లీష్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి లిఖిత మరియు ఉపన్యాస పోటీలు గురువారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసయ్య అధ్యక్షతన ఈ పోటీలు జరిగాయి. ఇంగ్లీష్ లిఖిత పోటీల్లో సీనియర్స్ విభాగంలో కాకర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని రోహిత ప్రథమ స్థానం, జూనియర్ విభాగంలో జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి నంద్రు విశ్వ సన్నిద్, ఇంగ్లీష్ స్పీచ్ సీనియర్ విభాగంలో ప్రసన్న జడ్పీహెచ్ఎస్ పాపకొల్లు, జూనియర్ ఇంగ్లీష్ స్పీచ్ విభాగంలలో బిందుశ్రీ జడ్పీహెచ్ఎస్ కాకర్ల మొదటి బహుమతిని సాధించారు. మండల స్థాయిలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులు మాత్రమే జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారని అసోసియేషన్ కన్వీనర్ కాల్వ రవికుమార్, కో కన్వీనర్ నంద్రు గురుమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన ఇంగ్లీష్ సబ్జెక్ట్ బోధకులు కాజామియా, సాల్మన్ రాజ్, సీతారామరాజు, సునీత, శంకర్, భవాని, సీనియర్ ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు, ఉమా, ఉమామహేశ్వరి, శకుంతల, కృష్ణ, రామనాథం వెంకటేశ్వర్లు, సర్దార్ పటేల్, అరుణ కుమారి పాల్గొన్నారు.

# కబడ్డీ పోటీల ఏర్పాట్లను పరిశీలించిన ఐఎన్టియుసి నాయకులు...

**రుద్రంపూర్, నవంబర్ 27 ప్రభాతవార్త:**



కొత్తగూడెం ఏరియాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కో ల్ ఇండియా లెవెల్ కబడ్డీ పోటీలు శుక్రవారం నుంచి ఆదివారం వరకు ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ నందు జరగనున్నాయి. శుక్రవారం ప్రారంభం కానున్న సందర్భంగా అధికారులు, నాయకులు, కార్యకర్తలు, ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ నందు గ్రౌండ్లో జరుగుతున్న పనులను పర్యవేక్షించడం జరిగింది. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ పోటీలు మన కొత్తగూడెం ఏరియాలో జరుగుతున్న సందర్భంగా అధికారులు, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, క్రీడాకారులు, మరియు ఏరియాలో ఉన్న ప్రజలు ఉత్సాహంగా కుటుంబ సమేతంగా కబడ్డీ పోటీలను తిలకించ వలసిందిగా కోరడమైనది, కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ పోటీలు కొత్తగూడెం ఏరియాలో నిర్వహించడం పట్ల క్రీడాకారులు, ఉద్యోగులు నాయకులు, కార్యకర్తల, హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, అధికారులు, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ భీముడు, జనరల్ కెప్టెన్ వెంకటేశ్వర్లు, ఐఎన్టియుసి నాయకులు, ఎం.కొమురయ్య, గులాం గౌస్, క్రీడాకారులు, నాయకులు కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు లేని భద్రాద్రి జిల్లాగా తీర్చిదిద్దుకుందాం

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజేందర్**



**కొత్తగూడెం లీగల్, నవంబర్ 27 ప్రభాతవార్త:** జిల్లాలో అన్ని ప్రభుత్వ యంత్రాంగాలు మరియు స్వచ్ఛంద సేవా సంస్థలు కలిసి బాల్యవివాహాలు జరగకుండా చూడాలని న్యాయ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజేందర్ పిలుపునిచ్చారు. నేడు జాతీయ బాల్య వివాహ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్ )సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల పాల్వంచ లో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజేందర్ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన అనేది ప్రజల భాగస్వామ్యంతో కూడుకున్న అంశమని కావున ప్రజలు యువత కౌమార బాలబాలికలు అధికారులు ఇలా అందరి సమన్వయంతోటి సమిష్టి కృషితోటి ప్రయత్నం చేస్తే 2030 లోపే బాల్య వివాహాలను మనం భద్రాద్రి జిల్లాలో సమూ లంగా నిర్మూలించవచ్చని పునరుద్ఘాటించారు. బాల్య వివాహ నిరోధక చట్టం 2006 గురించి, దాంట్లో ఉన్న కఠినధరమైన సెక్షన్ ల గురించి వివరించడం జరిగింది. ఎవరైనా ఈ చట్టాన్ని అధిగమించి బాల్య వివాహాలు చేసినట్లయితే జైలు శిక్ష మరియు జరిమానా విధించబడుతుందని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని భేటీ పడావో బేటి బచావో కార్యక్రమం ద్వారా ఆడపిల్లల యొక్క విద్య ఆరోగ్యం ఉపాధి అవకాశాల పట్ల నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు .బాల్య వివాహాలు ఎవరైనా చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు బాలల సమస్యల పరిష్కారానికి చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలపాలన్నారు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు అంబేద్కర్, సాదిక్ పాషా మాట్లాడుతూ బాల్య వివాహాలు అనేవి ఒక సామాజిక దురాచారం అని, అనాదిగా కొనసాగుతున్నటువంటి ఈ సాంఘిక దురాచారాన్ని అందరం కలిసి సమూ లంగా నిర్మూలించాలని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యం లో అనునిత్యం గ్రామస్థాయిలో అవ గాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని బాలల పరిరక్షణ విభాగం ద్వారా బాలలకు సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. షీ టీం ఎస్సై రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదివే బాల బాలికలకు మత్తు పదార్థాలు సామాజిక మాధ్యమాలు చరవాణి వినియోగం పట్ల ప్రతి వారాంతంలో విషయాన్ని నిపుణులచే కౌన్సిలింగ్ నిర్వహిస్తూ వారిని సరైన మార్గంలో ఉండేలా చూస్తున్నామని తెలిపారు పిల్లలు ఎక్కువగా లవ్ అండ్ అట్రాక్షన్ కి గురవు తున్నారని చిన్న వయసులో పెళ్లిళ్లు చేసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. యువత భవిష్యత్తు పట్ల సరైన అవగాహన తోటి చదువుకోవాలని చెడు వ్యసనాలకు బానిసైతే జీవితం దుర్భరం అవుతుందని అన్నారు . ప్రభుత్వ జూనియర్ కాలేజ్ పాల్వంచ ప్రిన్సిపల్ శంకర్ మాట్లాడుతూ చిన్న వయసులో బాల్యవివాహాలను చేయడం వలన బాలికలకు వచ్చే అనారోగ్య సమస్యలు మానసిక శారీరక ఇబ్బందులు మాతా శిశు మరణాలు రక్తహీనత సుఖ వ్యాధులు సంక్రమణం తదితర అంశాలపై వివరిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి బాలికలు తీసుకోవలసినటువంటి తగు జాగ్రత్తలపై సూచనలు చేశారు ఎయిడ్ సంస్థ డైరెక్టర్ హరి ప్రసాద్ రావు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా జిల్లాలో గత మూడేళ్లగా బాల్యవివాహాల నిర్మూలన బాలలపై లైంగిక దాడి బాల కార్మిక వ్యవస్థ, బాలల అక్రమ రవాణాల, బాల్య వివాహాలు పై నిరంతరం క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ ప్రజలకు పిల్లలకు అందరికీ అవగాహన కల్పిస్తూ 2030 లోపే బాల్యవివాహ రహిత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాగా ప్రకటించడానికి ప్రయత్నిస్తు న్నామని తెలిపారు అందుకు సహకరిస్తున్న జిల్లా స్థాయి అధికారులందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో విజేతలైన వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు బహుమతుల ప్రధానం మెమొంటోలు అతిధులు అందరి చేతులమీదుగా అందించడం జరిగింది. అనంతరం బాల్యవివాహాలకు వ్యతిరేకంగా అందరూ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్, డైరెక్టర్ పోపూరి హరి ప్రసాద్ రావు, సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న , పంచాయతీ సెక్రటరీ వంశీకృష్ణ ,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఎస్సై లక్ష్మణ్, ఏఎస్ఐ నాగయ్య, 1098 కోఆర్డినేటర్ సందీప్ మరియు యూనిట్, ఉమెన్ హబ్ బాధ్యులు రూప , డీసీపీయూ యూనిట్, ఎయిడ్ సంస్థ సోషల్ మొబలైజర్స్ మోహన్, మాన్సింగ్, జ్యోతి, మోనిక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సారపాక సర్పంచ్ అభ్యర్థిగా బాణోతు శ్రీను నామినేషన్

**సారపాక ప్రభాతవార్త :**

ఎప్పుడు ఎప్పుడా అని ఎదురు చూస్తున్న సారపాక మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులు గా తమ అద్రుష్టాన్ని పరిక్షి ంచుకోనున్నారు సర్పంచ్ ఆశావహులు. గురువారం జరిగిన నామినేషన్ కార్యక్రమంలో సారపాక పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గా బాణోతు శ్రీను మొదట నామినేషన్ దాఖలు చేశారు. గతంలో బీ ఆర్ యస్ పార్టీ నుండి బూర్గంపాడు మార్కెట్ బోర్డు డెరెక్టర్ గా బాధ్యతలు నిర్వహించిన బాణోతు శ్రీను రాజకీయ అనుభవంతో పాటు పలు సేవాకార్యక్రమాలు, గోదావరి వరదలు వచ్చిన క్రమంలో తనదైన శైలిలో గోదావరి వరదబాధితులను పునరావాస కేంద్రాలకు తరలించడం, బాధితులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందించారు.



గురువారం జరిగిన నామినేషన్ దాఖలు కార్యక్రమంలో బీ ఆర్ యస్ నాయకులు కొనకంచి శ్రీను, ఏసోబు, కర్రి నాగ ఉన్నారు.మరో సర్పంచ్ అభ్యర్థి గుగులోత్ కిషోర్ తో పాటు వార్డు సభ్యులు కన్నెదారి రమేశ్,వారాల వేణు, ముప్వ వెంకటేశ్వరరావు (లడ్డా) బాలి కనకదుర్గ, పిల్లి గౌరి తో పాటు 9మంది వార్డు సభ్యులు నామినేషన్ వేసినట్లు పంచాయతీ కార్యదర్శి మహేష్ తెలిపారు.

## జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో దుమ్ముగూడెం విద్యార్థుల ప్రతిభ

**అభినందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ తరఫున పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేకంగా అభినందించి బహుమతులు అందించినట్లు ఐటిడిఏ ఏసీఎంవో రమేష్ తెలిపారు. గురువారం రాత్రి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువు తున్న విద్యార్థిని విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలో వివిధ సైన్స్ కు సంబంధించిన ఆకృతులు ప్రదర్శించినందున గెలుపొందిన జూనియర్



విభాగంలో దుమ్ముగూడెం మండలం కే. రేగుబల్లి 1 పాఠశాల నుంచి హెల్త్ అండ్ హైగినే థీమ్ విభాగంలో ద్వితీయ స్థానం సాధించి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న విద్యార్థి కే. శ్రావ్యకు ( 8 వ తరగతి,) ప్రధానోపాధ్యాయులు సావిత్రి మరియు గైడ్ టీచర్ జి.లత ఎస్ఏ (ఫిజిక్స్) తరఫున ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.

## తొలిరోజు నామినేషన్లు షూరు

**చర్ల,నవంబర్ 27( ప్రభాతవార్త )** చర్ల మండలంలో డిసెంబర్ 11న జరగనున్న స్థానిక సంస్థల ( పంచాయతీ )ఎన్నికలలో భాగంగా గురువారం జరిగిన నామినేషన్ల పక్రియలో మొదలైంది.మండలంలో 26 పంచాయతీలు ఉండగా మొదటిరోజు 13 పంచాయితీలకు అభ్యర్థులు నామినేషన్లు ధాఖలు చేసారు.వార్డు మెంబర్లకు ఐదుగురు సభ్యులు నామినేషన్ వేసారని ఎంపిడివో ఈదయ్య తెలిపారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## క్యాన్సర్ హాస్పిటల్‌ను వెంటనే మంజూరు చేయాలి

**సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్**



**కొత్తగూడెం టౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త:** సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం యందు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఉద్దేశించి సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల ప్రాణాల రక్షణ ప్రభుత్వ బాధ్యత అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో అత్యాధునిక సేవలతో కూడిన ప్రత్యేక క్యాన్సర్ హాస్పిటల్‌ను ప్రభుత్వం తక్షణమే మంజూరు చేయాల్సిన అవసరం తీవ్రంగా ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా కోల్‌బెల్ట్ ప్రాంతాలైన మణుగూరు, కొత్తగూడెం, కొయ్యగూడెం, ఇల్లందు మండలాల్లో ఖనిజ తవ్వకాల వల్ల ఏర్పడుతున్న దుమ్ము, కాలుష్య గాలులు, కలుషిత నీరు, ఆహార పదార్థాల ద్వారా ప్రజలు పెద్ద ఎత్తున క్యాన్సర్ బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కోల్‌బెల్ట్ ప్రాంతాల ద్వారా ప్రభుత్వం, కంపెనీలు వేల కోట్ల ఆదాయం సంపాదిస్తున్న సందర్భంలో, అక్కడ పనిచేసే కార్మికుల ఆరోగ్య పరిరక్షణపై కనీస శ్రద్ధ లేకపోవడం అన్యాయమని మండిపడ్డారు. కోల్‌బెల్ట్ ఏరియా ఉన్న అన్ని ఏజెన్సీ మండలాల్లో ఆరోగ్య శిబిరాలు, క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాలు నిర్వహించి, గుర్తించిన రోగులందరికీ ఉచిత చికిత్స కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు రవి రాథోడ్, భూక్య శ్రీను నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ రమేష్ నాయక్,జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి జరపలా లాలు నాయక్ పాల్గొన్నారు.

## మండలస్థాయి ఇంగ్లీష్ టాలెంట్ టెస్ట్, డిబేట్ లో రాణించిన రేమిడిచర్ల విద్యార్థులు ....

**నవంబర్ 27 ప్రభాతవార్త ఎర్రుపాలెం ...!!!!**



ఎర్రుపాలెం మండల స్థాయిలో గురువారం ఎర్రుపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు నిలిగితి (ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంగ్లీష్ టాలెంట్ టెస్ట్, డిబేట్ కాంపిటీషన్లో రేమిడిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పి .జావళి టాలెంట్ టెస్ట్ లో తృతీయ బహుమతినీ డిబేట్ లో సెకండ్ బహుమతిని సాధించింది. అదేవిధంగా ఎం.శివ నారాయణ డిబేట్ లో ద్వితీయ బహుమతి సాధించారనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చిన ఆంగ్ల ఉపాధ్యాయిని ఐ . పుల్లమ్మ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వైవీ రెడ్డి ,పి రాంబాబు, ఎం సతీష్ లీరీ. వజీర్ తదితరులు పాల్గొన్నారు.

# తొలిరోజు నామినేషన్లకు స్పందన

## కరువునాలుగు మండలాల్లో 48 మంది నామినేషన్లు

## అభ్యర్థుల వెతుకులాటలో రాజకీయ పార్టీలు

## పొత్తులపై ప్రకటనలు చేయని పార్టీలు

*మధిర నవంబర్ 27 ప్రభాత వార్త*

రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి తొలి దశ కు నామినేషన్ల దాఖలు ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. మధిర నియోజకవర్గం లో ఎర్రుపాలెం మధిర బోనకల్ చింతకాని మండలాల్లో తొలి విడత ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ మండలాల్లో నామినేషన్ల స్వీకరణకు అధికారులు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయడంతో గురువారం కొంతమంది సర్పంచ్ అభ్యర్థిత్వానికి, మరి కొంతమంది వార్డు సభ్యుల అభ్యర్థిలకు నామినేషన్లు దాఖలు చేశారు. మధిర మండలంలో 27 గ్రామపంచాయతీలకు గాను 19 మంది, ఎర్రుపాలెం మండలంలో 31 పంచాయతీలకు గాను 04 బోనకల్ మండలంలో 22 పంచాయతీల లో 08, చింతకాని మండలంలో 26 పంచాయతీల లో 17 నామినేషన్లు దాఖలు అయ్యాయి. గ్రామాలలో రాజకీయ వాతావరణం ఆశించినంతగా ఉత్సాహ వాతావరణం రాజకీయ పార్టీలలో కనిపించలేదు. అధికార పార్టీకి చెందిన ఆశావాహులే కొంతమంది ముందస్తు గా నామినేషన్ దాఖలకు సిద్ధపడగా, టిఆర్ఎస్ సీపీఎం సిపిఐ పార్టీలు కొన్నిచోట్ల నామినేషన్ వేశాయి. పలు గ్రామపంచాయతీలో వార్డు సభ్యులకు మాత్రమే నామినేషన్లు దాఖలైన పరిస్థితి. ఇదిలా ఉండగా ఈనెల 29 వరకు నామినేషన్ల దాఖలుకు అవకాశం ఉండడంతో రాజకీయ పార్టీల మధ్య పొత్తుల సయోధ్య అంశంపై చర్చలు జరిగే అవకాశం ఉన్నది అన్న నేపథ్యంలో చివరి రోజు శనివారం నాడు పూర్తిస్థాయి లో నామినేషన్ వేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. ప్రత్యక్షంగారాజకీయ పార్టీల గుర్తులు లేకుండా నిర్వహించే ఎన్నికల్లో పరోక్షంగా రాజకీయ పార్టీలు కీలక భూమిక పోషించడం తెలిసిందే. ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలో బీ ఆర్ఎస్ సిపిఎం దోస్తీ కట్టగా, అధికార పార్టీ కి సంబంధించి ఇప్పటివరకు ఎటువంటి అధికారిక ప్రకటన లేకపోవడం గుర్తించాల్సిన అంశం. ఇదిలా ఉండగా గ్రామాలలో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో సీనియర్లుగా ఉన్న పార్టీ నాయకుల కు ప్రాధాన్యత నిచ్చేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలిసింది. ఇదే క్రమంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల వేటలో తలమునకలైంది. మిత్రపక్షంగా ఉన్న సిపిఎం పార్టీ తనకు బలమున్న ప్రాంతాల్లో నామినేషన్లు దాఖలు చేసేందుకు సిద్ధమవుతోంది. అలాగే మరో వామపక్ష పార్టీ సిపిఐ కూడా కాంగ్రెస్ పార్టీ తో జతకట్టి సముచిత స్థానాలలో పోటీ చేసేందుకు సిద్ధమైంది. ఈ పంచాయతీ ఎన్నికల్లో టిడిపి బిజెపి జనసేన పార్టీలు కూడా అభ్యర్థులను సమన్వయంతో పోటీ చేసే స్థానాలను ప్రతిపాదించుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఆయా పార్టీల నాయకుల మధ్య ఎటువంటి సమావేశాలు జరగకపోవడం గమనించాల్సిన అంశం. కాగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు ఓటమి లకు సంబంధించి ప్రస్తుతం రాజకీయ పార్టీల మద్దతుతో పాటు ఆర్థిక వెసులుబాటు కూడా పరోక్షంగా ప్రభావితం చూపనున్న నేపథ్యంలో ఆ దిశగా అభ్యర్థులను బలపరిచేందుకు రాజకీయ పార్టీలు సమర్థులైన అభ్యర్థుల కోసం వెతుకులాడడం కకనిపిస్తున్నది. ఇదిలా ఉండగా అభ్యర్థుల నామినేషన్ల దాఖలుకు సంబంధించి నిర్దేశిత నిబంధనల మేరకు బ్యాంకు ఖాతాలు కొత్తగా తెరవాల్సి ఉన్న నేపథ్యంలో జాతీయ బ్యాంకుల్లో గురువారం సర్వర్లు పనిచేయని పరిస్థితి తో అభ్యర్థులు ఇబ్బందులు పడ్డారు. దీనికి తోడు ముహూర్తాల అంశం కూడా నామినేషన్లకు ప్రతిబింధకంగా మారిందని, చివరి రోజు శనివారం పొత్తులు అవగాహనలు కుదిరిన కుదరకపోయినా ఆశావాహులు పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలు చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. మండలంలో సిపిఐ పార్టీ మల్లారం పంచాయతీలో, సిపిఎం పార్టీ ఖమ్మంపాడు మాటూరు పంచాయతీలో, బిఆర్ఎస్ పార్టీ మహాదేవపురం ఇల్లూరు గ్రామలలో సర్పంచ్ అభ్యర్థులకు నామినేషన్ దాఖలు చేశారు. బుచ్చిరెడ్డిపాలెం తొండల గోపవరం ఇల్లూరు ఖమ్మంపాడు రాయపట్నం మాటూరు పేట తదితర గ్రామంలో సర్పంచ్ అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ నుండి నామినేషన్లు దాఖలు అయ్యాయి. క్లస్టర్ల వారిగా నామినేషన్లు దాఖలకు అధికారులు ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మధిర రూరల్ సిఐడి మధు నేతృత్వంలో మధిర రూరల్ బోనకల్ ఎరుపాలెం మండలాల్లో, వైరా సీఐ నేతృత్వంలో చింతకాని మండలంలో పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. అలాగే చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు.





## విస్తృత కమిటీ సమావేశాలను విజయవంతం

## చేయండి టీఎస్ యుటిఎఫ్ ..

*బోనకల్, ప్రభాతవార్త:*

ఈనెల 30వ తేదీన కల్లూరు పట్టణంలో జరిగే టీఎస్ యుటిఎఫ్ జిల్లా విస్తృత కమిటీ సమావేశాలనువిజయవంతం చేయాలని కోరుతూ టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం నాడు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు . రామకృష్ణ మాట్లాడుతూ ఈ విస్తృత కమిటీ సమావేశాల్లో ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ప్రభుత్వం చేపట్టవలసిన వివిధ కార్యక్రమాలకు సంబంధించి నివేదిక రూపొందించ నున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోరుతూ భవిష్యత్తులో చేపట్టబోయే ఉద్యమాలు , పోరాటాల గురించి చర్చించునున్నట్లు భవిష్యత్ కర్తవ్యాలను దిశా నిర్దేశం చేయనున్నట్లు తెలియజేశారు. పెండింగ్ డి ఎ లను చేయాలని, పిఆర్సి ని అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను చెల్లించాలని, గురుకుల పాఠశాలల టైం టేబుల్ ను మార్చాలని, హాలిడే డ్యూటీ విధులు నిర్వహించిన గురుకుల ఉపాధ్యాయులకు మరుసటి రోజు సిసిఎల్ మంజూరు చేయాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు రెగ్యులర్ స్కేల్ ఇవ్వాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ భువనకల్ మండలం అధ్యక్షులు చిన్న రంగారావు, మండల కోశాధికారి పి. నరసింహారావు, మండల కార్యదర్శిలు సిహెచ్ కోటేశ్వరరావు, అల్వాల. నాగేందర్, జి .శ్రీనివాస్, రేఖం శ్రీను, గీతా దేవి, ఎం .నరేష్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు



## జర్నలిస్ట్ కాలనీ వద్ద ఆంజనేయ స్వామి విగ్రహావిష్కరణ.

*ప్రభాతవార్త ,ఎరుపాలెం,నవంబర్ 27:*

మండల కేంద్రం ఎర్రుపాలెంలోని జర్నలిస్టుల కాలనీ వద్ద శ్రీ అభయ ఆంజనేయస్వామి విగ్రహాన్ని గురువారం ఎర్రుపాలెం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి విగ్రహానికి ఉదయం నుండి పురోహితులు కొత్తూరు సీతయ్య శాస్త్రి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు,గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో ఈ విగ్రహా ప్రతిష్ట పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. విగ్రహా దాత ఎర్రమల పూర్ణచంద్రారెడ్డిని మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్రెడ్డి, మధుర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, చావా రామకృష్ణ బొగ్గుల గోవర్ధన రెడ్డి,కంచర్ల వెంకట నరసయ్య, కడియం శ్రీనివాసరావు ఎస్ కే ఇస్మాయిల్,మల్లెల లక్ష్మణరావు ,గూడూరు వెంకటేశ్వర రెడ్డి,దివ్వెల వీరయ్య,నూతక్కి నరసింహారావు,శీలం కవిత,దేవరకొండ శ్రీను, రాజీవ్ గాంధీ, పాల్గొన్నారు








## సర్పంచ్, వార్డు నెంబర్ల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

*ముదిగొండ ప్రభాతవార్త.*

ముదిగొండ మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 3 వరకు అభ్యర్థుల నామినేషన్లు స్వీకరించనున్నట్లు మండల ఎంపీడీవో శ్రీధర్ స్వామి ప్రకటించారు. మండలంలోని వల్లభి, బాణాపురం, కమలాపురం, పమ్మి, న్యూలక్ష్మీ మ్రపురం, వనంవారి కృష్ణాపురం, ముదిగొండ, మాదాపురం, వెంకటాపురం గ్రామపంచాయతీ కార్యాల యాలను నామినేషన్ కేంద్రాలుగా నిర్ణయించారు. వల్లభి కార్యాలయంలో వల్లభి, మల్లారం గ్రామాల నామినేషన్లు స్వీకరించబడతాయి. బాణాపురం కార్యాలయంలో బాణాపురం, పెద్ద మండవ గ్రామాలకు, కమలాపురం కార్యాలయంలో కమలాపురం, గంధసిరి, అమ్మపేట గ్రామాలకు నామినేషన్ ప్రక్రియ జరుగుతుంది. పమ్మి కార్యాలయంలో పమ్మి, మల్లన్నాపాలెం, చిరుమర్రి గ్రామాల నామినేషన్లు తీసుకోనున్నారు. అలాగే న్యూలక్ష్మీ మ్రపురం కార్యాలయంలో న్యూలక్ష్మీ మ్రపురం, పండ్రేగుపల్లి, ఖానాపురం, సువర్ణాపురం గ్రామాల నామినేషన్లను స్వీకరిస్తారు. వనంవారి కృష్ణాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో వనంవారి కృష్ణాపురం, వల్లాపురం, ముత్తారం గ్రామాల నామినేషన్లు తీసుకోబడతాయి. ముదిగొండ కార్యాలయంలో ముదిగొండ, యడవల్లి లక్ష్మీ మ్రపురం గ్రామాలకు సంబంధించిన నామినేషన్లు స్వీకరిస్తారు. మాదాపురం కార్యాలయంలో మాదాపురం, యడవల్లి, కట్టకూరు గ్రామాలకు, వెంకటాపురం కార్యాలయంలో వెంకటాపురం, గోకినేపల్లి, మేడేపల్లి గ్రామాల అభ్యర్థుల నామినేషన్లు జరుగుతాయి. ప్రతి గ్రామపంచాయతీకి చెందిన వార్డ్ సభ్యుల నామినేషన్లను కూడా ఇదే కార్యాలయాల్లో స్వీకరించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. పారదర్శకంగా, శాంతియుతంగా ఎన్నికల ప్రక్రియ జరిగేందుకు మండలంలోని అన్ని కేంద్రాల్లో అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారు.

## కట్టకూరులో సీసీ కెమెరాల ప్రారంభం -

## ఎన్నికల కోడ్‌పై అవగాహన కల్పించిన సీఐ మురళి

*ముదిగొండ ప్రభాతవార్త.*

ముదిగొండ మండలం కట్టకూరు గ్రామంలో సీసీ కెమెరాలను సీఐ మురళి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, గ్రామంలో భద్రతా వాతావరణం నెలకొల్పడంలో వీటి వినియోగం ఎంతో ముఖ్యం అని సీఐ మురళి పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో, ఎన్నికల నియమాలను ఎవరూ ఉల్లంఘించకూడదని ఆయన స్పష్టం చేశారు. ఓటర్లను ప్రభావితం చేసే చర్యలు లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే సోషల్ మీడియాలో కూడా పోలీసులు నిరంతర నిఘా ఉంచుతున్నట్లు వెల్లడించారు. రాజకీయంగా రెచ్చగొట్టే పోస్టులు, వ్యక్తులను అవమానించే వ్యాఖ్యలు, తప్పుడు సమాచారం పంచడం వంటి చర్యలు ఎన్నికల కోడ్ ఉల్లంఘనగా పరిగణించబడతాయని హెచ్చరించారు. మండల ప్రజలు చట్టాలకు లోబడి, ప్రాంతీయ శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని సీఐ మురళి కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# సమాచార హక్కు చట్టంతో పారదర్శక పాలన

## ఆర్టీఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి

**కొత్తగూడెం, నవంబర్ 27 ప్రభాతవార్త:**

సమాచార హక్కు చట్టంతో పారదర్శక పాలన సాధ్యమవుతుందని సమాచార హక్కు కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి అన్నారు. గురువారం సమాచార హక్కు చట్టం దరఖాస్తులపై వచ్చిన అప్పీళ్లను ఆయన పరిశీలించారు అనంతరం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో గ నిర్వహించిన ఆర్టీఐ సమీక్షా సమావేశంలో సమాచార హక్కు చట్టం అమలు, పెండింగ్ కేసుల పరిశీలన, పౌర సమాచార అధికారుల పనితీరుపై ఆర్టీఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి విస్తృతంగా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, వివిధ శాఖల పౌర సమాచార అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో మాట్లాడుతూ... కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి... "సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్యానికి శక్తినిచ్చే కీలక సాధనం అని, ఈ చట్టం ద్వారా మాత్రమే ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన సాధ్యమవుతాయి అన్నారు. అవినీతిని



నిర్మూలించడమే ఈ చట్టం ప్రధాన లక్ష్యం. అందువల్ల ప్రతి అధికారి చట్టంలోని నిబంధనలపై సంపూర్ణ అవగాహనతో పని చేయాలి అని స్పష్టం చేశారు. అధికారులు ప్రజలకు సకాలంలో, సరైన, పూర్తి సమాచారాన్ని అందించడం అత్యవసరమని తెలిపారు. ఆర్టీఐ ద్వారా సమాచారం అందించినప్పుడే ప్రజలకు నమ్మకం పెరుగుతుందని ఆయన అన్నారు. గత రెండేళ్లుగా ఆర్టీఐ కమిషన్ నియామకం లేకపోవడం వల్ల అనేక దరఖాస్తులు, అప్పీలు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు. పెండింగ్ కేసులన్నింటిని వేగంగా పరిష్కరించేందుకు జిల్లాల వారీగా పర్యటన చేపట్టుతున్నామని తెలిపారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసులపై పూర్తి వివరాలు సేకరించి, త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ శాఖలో రికార్డుల నిర్వహణ పద్ధతిని మరింత మెరుగుపరచడం, దరఖాస్తులకు నిర్ణీత గడువులోగా సమాధానం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. ఆర్టీఐ చట్టం పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో అధికారులు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పౌర సమాచార అధికారులు తమ శాఖల పరిధిలో ఉన్న కేసుల స్థితిపై వివరాలు కమిషనర్ కు వివరించారు. భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రతి శాఖ తమకు వచ్చిన సమాచార హక్కు చట్టం దరఖాస్తులను సకాలంలో సమాచారం అందించాలని అన్నారు. ప్రతి శాఖ అధికారులు తమ శాఖ పరిధిలో సమాచార హక్కు చట్టం దరఖాస్తుల వివరాలతో కూడిన రిజిస్టర్ లో పొందుపరచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు సంబంధించిన పౌర సమాచార అధికారులు, సహాయ పౌర సమాచార అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా సాగాలి
## ఎన్నికల సాధారణ పరిశీలకుడు సర్వేశ్వర్ రెడ్డి

**కొత్తగూడెం, నవంబర్ 27 ప్రభాతవార్త:**



గ్రామపంచాయతీ ఎన్నికలు-2025 ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఎన్నికల సాధారణ పరిశీలకుడు, గిరిజన సంక్షేమ శాఖ అదనపు డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి గురువారం బూర్గంపహాడ్, భద్రాచలం మండల పరిధిలోని నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. మోరంపల్లి బంజర్, లక్ష్మీపురం, పినపాక పట్టి నగర్, బూర్గంపాడు, భద్రాచలం గ్రామపంచాయతీల నామినేషన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సదుపాయాలు, హెల్ప్‌డెస్క్‌ల పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలు, భద్రతా ఏర్పాట్లను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎన్నికల సాధారణ పరిశీలకుడు సర్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..నామినేషన్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా సాగాలని అధికారులను, సిబ్బందిని సూచించారు. అభ్యర్థులకు అవసరమైన సమాచారం సకాలంలో అందేలా హెల్ప్‌డెస్క్‌లను సమర్థవంతంగా నిర్వహించాలని, అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అభ్యర్థులకు సహాయం అందించాలన్నారు. అలాగే, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగాలని కట్టుదిట్టమైన సూచనలు చేశారు. నామినేషన్ కేంద్రాల్లో ఏర్పాట్ల పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు, భద్రాచలం ఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు

**కొత్తగూడెం, నవంబర్ 27 ప్రభాతవార్త:**



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని శ్రీయుత జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో దివ్యాంగుల ఆటల పోటీలు నవంబర్ 29 శనివారం న ప్రగతి మైదానం, బూడిద గడ్డ కొత్తగూడెం నందు నిర్వహించడం జరుగుతుంది. జూనియర్ కేటగిరి 18 సంవత్సరాల లోపు, సీనియర్ కేటగిరి 18 నుంచి 54 సంవత్సరాల లోపు వారు అర్హులు. కేటగిరి(బాలలు/బాలికలు, పురుషులు/మహిళలు) వారిగా అంధులకు షార్ట్ పుట్, రన్నింగ్, చెస్. బధిరులకు షాట్ పుట్, జావెలిన్ త్రో, రన్నింగ్. శారీరక దివ్యాంగులకు షాట్ పుట్, జావెలిన్ త్రో, క్యారం. ఇంటలెక్చువల్ డిసేబులిటీ షార్ట్ పుట్, రన్నింగ్ క్రీడలు నిర్వహించబడును. ఈ క్రీడలలో మొదటి స్థానంలో నిలిచిన వారికి దివ్యాంగుల సంక్షేమ శాఖ హైదరాబాద్ వారు ప్రత్యేక స్పోర్ట్స్ అకాడమీలో శిక్షణనిచ్చి, రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొనేందుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. కావున జిల్లాలోని ఆసక్తి కలిగిన దివ్యాంగ క్రీడా కారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లెనినా పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తున్నారు. ఇతర వివరాలకు 6301981960, 8331006010 సంప్రదించగలరు.

## పిఆర్సి వెంటనే ప్రకటించాలి

**లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త:**



లక్ష్మీదేవి పల్లి మండలం మహాసభల సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ఎస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలు మరియు పిఆర్సిని వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు టెట్ నుండి 2010 కి ముందు నియమితులైన ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు తర్వాత టీఎస్ యుటిఎఫ్ లక్ష్మీదేవి పల్లి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా లక్ష్మా, ప్రధాన కార్యదర్శిగా జి నాగేశ్వరావు, ఉపాధ్యక్షులుగా అనసూయ, సురేష్ కార్యదర్శులుగా కృష్ణ, పూర్ణచంద్రరావు మాధవి లక్ష్మి ఆడిటర్ గా బాలు ని ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారిగా హాథిరాం వ్యవహరించారు. ఈ మహాసభలకు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్ కృష్ణ, టీఎస్ యుటిఎఫ్ వైస్ ప్రెసిడెంట్ ఎం రాజయ్య, జిల్లా కార్యదర్శులు పద్మారాణి ,తావురియా జిల్లా ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ దాసు, సుజాతనగర్ మండల కమిటీ సభ్యులు రామదాసు ,రాజారావు శంకర్ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 11న అయ్యప్పల నగరసంకీర్తన
### వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ

**లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త:**



కొత్తగూడెం ముర్రేడు వాగు వాగు ఒడ్డున వేంచేసి కొలువుఅయ్యినట్టి అయ్యప్ప స్వామి సన్నిదానంలో డిసెంబర్ నెల 11వ తేదీ న నగర సంకీర్తన, దీక్షా పరులు, అగ్ని పునీతం మహాపడి పూజాకార్యక్రమం జరుపతలపెట్టిన దరిమిలా సదరు కార్యక్రమానికి సంబందించిన పోస్టరును గురువారం ఆవిష్కరించబడినది. ఆవిష్కరణ కార్యక్రమంలో ఆలయ సెక్రెటరీ పి. నిరంజన్ రావు ఆలయ ప్రధాన గురుస్వామి సుంకర నరసింహారావు, దుర్గారాశి సమ్మయ్య, ముద్దాంగుల శేఖర్, ముద్దంగుల భాస్కర్, గుడిమెట్ల నాగేశ్వరరావు, జయప్రకాష్, దూపకుంట్ల శ్రీనివాసరావు, విద్యాసాగర్, ఏ.కోటేశ్వరరావు శివలింగం, ఒడెలు మరియు ఇతర గురు స్వాములు భక్త బృందం పాల్గొన్నారు . ఇతర గురు స్వాములు భక్త బృందం పాల్గొన్నారు.

## నాలుగు సర్పాలు అడవిలో విడుదల

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం లో ప్రాణాధార ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు సంతోష్, రెస్క్యూ సభ్యుడు శ్రీకాంత్ (చోటు) కొత్తగూడెంలోని పలు ప్రాంతాల్లో ఇళ్లలోకి సర్పాలు చేరిన సమాచారంతో వెళ్లి సురక్షితంగా వాటిని అదుపులోకి తీసుకొని జనాలకు అవగాహన కల్పించిన అనంతరం గురువారం నాలుగు సర్పాలను (వాటిలో మూడు నాగుపాములు ఉండగా ఒక జెర్రి పోతు పాము) దట్టమైన అటవీ ప్రాంతంలో విడుదల చేశారు. మనుషులకు సర్పాలకు రెండు విధాలుగా మేలు చేయడమే తమ ఉద్దేశమని తెలిపారు, ఎలుకలు, పందికొక్కులు పందులు కుక్కలు వలె పాములు ఎలాంటి వ్యాధికారకాలు కావని ఇళ్ల లోపలకి చేరకుండా తలుపులు కిటికీలు కు జాలి అమర్చుకుంటే సమస్య ఉండదని, సర్పాలు ప్రకృతిలో భాగమేనని వాతావరణంలో మార్పులు ఆహారం కోసమే సర్పాలు బయటకు వస్తాయని సంతోష్ వివరించారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన వ్యయ పరిశీలకురాలు

**కొత్తగూడెం, నవంబర్ 27 ప్రభాతవార్త:**



మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలు పాటిస్తూ కొనసాగుతున్నాయో లేదో తెలుసుకునేందుకు గురువారం ఎన్నికల వ్యయ పరిశీలకురాలు లావణ్య అశ్వాపురం మండలంలోని నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. రాంచంద్రపురం, మొండికుంట, నెల్లిపాక, మల్లిమడుగు, అశ్వాపురం, తురవారిగూడెం గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించి అక్కడి ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యయ పరిశీలకురాలు అభ్యర్థులు సమర్పిస్తున్న నామినేషన్ పత్రాలు, జతపరచిన అఫిడవిట్లు, ఖర్చుల వివరాలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు పరిస్థితులను పరిశీలించారు. వ్యయ పరిశీలకులు లావణ్య మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఖర్చుల వివరాలు ఎప్పటికప్పుడు తీసుకోవాలన్నారు. అభ్యర్థులు వ్యయం వివరాలు సమర్పించినట్లు అయితే గెలుపు రద్దు అవుతుందనే విషయాన్ని కూడా అభ్యర్థులకు స్పష్టంగా తెలియ చేయాలని ఆమె తెలిపారు. గ్రామపంచాయతీలో పోటీ చేసే అభ్యర్థులకు వ్యయాలకు సంబంధించి ప్రత్యేక బ్యాంకు ఖాత ఉండాలని ఆమె సూచించారు. సర్పంచ్, వార్డు మెంబర్లు నిబంధనలకు అనుగుణంగానే ఖర్చు పెట్టాలనే విషయము అభ్యర్థులకు స్పష్టంగా తెలియ చేయాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## తపాల స్టాంపుల ప్రదర్శనోత్సవం-2025

ఖమ్మం కల్చరల్ నవంబర్ 27 ప్రభాతవార్త:



ఖమ్మం జిల్లాస్థాయి ఫిలాటలీ ఎగ్జిబిషన్ (తపాల స్టాంపుల/బిళ్ళల ప్రదర్శన) ఖమ్మం పెక్స్ 2025 జిల్లా పంచాయితి రిసోర్స్ సెంటర్ , ఖమ్మం నందు గురువారం ప్రారంభించారు . ఖమ్మం పట్టణంలో మొట్టమొదటి సారిగా నిర్వహించబడిన ఈ ప్రదర్శన కేంద్ర తపాల శాఖ, ఖమ్మం వారి ఆధ్వర్యంలో శ్రీ వి.ఎ. స్వామి (తపాల శాఖ సూపరింటెండెంట్ ) పర్యవేక్షణలో సుందరంగా ముస్తాబైంది . ఖమ్మం పట్టణ ప్రముఖ నేత్రవైద్యులు డా.నరేంద్ర కుమార్ సాబు మరియు ప్రముఖ న్యాయవాది దేవేంద్ర జైన్ ముఖ్య అతిథులుగా వచ్చారు . భారత దేశ స్వాతంత్ర్యానికి ముందు దాని తర్వాత మన దేశంలో మరియు ప్రపంచ వ్యాప్తంగా జరిగిన మార్పులకు అనుగుణంగా తపాల సాక్షాంపుల , బిళ్ళల మరియు నాణేల ప్రదర్శనను కన్నుల విందుగా తపాల కార్యాలయ సిబ్బంది ఏర్పాటు చేశారు . ఖమ్మం పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని , విద్యార్థులు వారి ఉపాద్యాయుల పర్యవేక్షణలో ఈ ప్రదర్శనని తిలకించారు . ఎకో క్లబ్ ఎన్విరాన్మెంటల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు డా++ కడవెండి వేణుగోపాల్ ప్రముఖ పర్యావరణ , సామాజిక వేత్త అతిథులకు పర్యావణ హితమైన జనపనార సంచులను బహుకరించారు . వారితోపాటు ఖలీల్ అహ్మద్ , విశ్రాంత ఉపాధ్యాయులు మరియు 3 హెచ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ అధ్యక్షులు పాల్గొన్నారు .

## స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని విస్తృత తనిఖీలు

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్.

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.

స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. అర్ధరాత్రి సమయాల్లో తిరుగుతున్న అనుమానిత వ్యక్తుల వివరాలు, వేలిముద్రలను తనిఖీ చేస్తున్నారని అన్నారు. విజబుల్ పోలీసింగ్ పటిష్టంగా అమలు చేస్తేనే నేరాలు నియంత్రణలో వుంటాయన్న నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. పోలీస్ గస్తీ పెంచి, పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. హోటళ్ళు, లాడ్జీలపై పోలీసులు సోదాలు నిర్వహించి అనుమానిత వ్యక్తుల పూర్తి వివరాలను సేకరించి, అనంతరం వారికి వెసులుబాటు కల్పిస్తున్నారు. అదేవిధంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా గంజాయి , రేషన్ బియ్యం, ఇసుక వంటి అక్రమ రవాణా కట్టడి చేసేలా చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసిన జిల్లా పోలీస్ యంత్రాంగం వాహన తనిఖీలు ముమ్మరం చేస్తున్నారని తెలిపారు.



# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చూడాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని

ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 27, ప్రభాత వార్త:




ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిఇఓ చైతన్య జైని ఉపాధ్యాయులను ఆదేశించారు. జిల్లాలోని 28 పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జై ని సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బాల బాలికలకు నాణ్యమైన విద్య అందేలా చూడాలని, పాఠ్య , సహపాఠ్య కార్యక్రమాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అన్ని రంగాలలో ముందంజలో ఉండేలా వినూత్నమైన కార్యక్రమాలకు రూపకల్పన జరపాలని సూచించారు.విద్యార్థులను విజ్ఞాన యాత్రలకు తీసుకొని వెళ్లడం, వారికి శాస్త్ర సాంకేతిక రంగాలు, పరిశోధన, అభివృద్ధి రంగాలపై మక్కువ పెరిగేలా మరిన్ని ఇంటరాక్షన్ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా ఒకేషనల్ విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ బాలికలకు ఆత్మరక్షణ విద్యను బాలురకు ఇతర ఒకేషనల్ శిక్షణలు అందజేస్తూ పీఎం శ్రీ పాఠశాలలు ది బెస్ట్ అనిపించుకునేలా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ, క్వాలిటీ కోఆర్డినేటర్ పెసర ప్రభాకర్ రెడ్డి, జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ రూబీ, మండల విద్యాశాఖ అధికారులు వీరస్వామి, వెంకటేశ్వర్లు, నివేదిత, సత్యనారాయణ, తదితరులు జిల్లాలోని 28 పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## మీడియా సెంటర్‌ను ప్రారంభించిన అదనపు కలెక్టర్

ఖమ్మం, నవంబర్27, ప్రభాత వార్త :



స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా కలెక్టరేట్ మొదటి అంతస్తులోని ఎఫ్ 3 లో ఉన్న డిపిఆర్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ.ఎం.సీ)ను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.జిల్లాలో ఎన్నికల సజావు నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపున కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు, ఎన్నికలు సక్రమంగా నిర్వహించడంలో పాత్రికేయులు తమ వంతు పాత్ర పోషించాలని, ఎతికల్ ఓటింగ్, ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి ప్రజలకు వివరించాలని, ఎన్నికలకు సంబంధించి సరైన సమాచారం ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మీడియా సెంటర్ ద్వారా పాత్రికేయులకు అవసరమైన సరైన సమాచారం సకాలంలో అందించడం జరుగుతుందని, ఎన్నికల సందర్భంగా ఎటువంటి ఊహాగానాలకు చెందిన వార్తలను వెరిఫై చేసుకోకుండా రాయవద్దని అదనపు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఎన్నికల ప్రచారంలో వీడియోలు వినియోగించాలంటే ముందుగా మీడియా సెంటర్ లోని ఎంసిఎంసీ కమిటీని సంప్రదించి అనుమతి తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో డిపిఆర్ఓ ఎం.ఏ. గౌస్, డిపిఓ ఆశాలత, అదనపు పిఆర్వో ఎండి. అయూబ్ ఖాన్, ఎంసిఎంసి కమిటీ సభ్యులు, కార్యాలయ టైపిస్ట్ ప్రవళిక, కంప్యూటర్ ఆపరేటర్లు నవీన్, హరీష్, సిబ్బంది చింతల శ్రీనివాస్ రావు, చావా నారాయణ, తాజుద్దీన్, మంగ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## భలే మంచి రోజు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

### సుధాస్ ఎంటర్టైన్మెంట్ అధినేత సుదర్శన్

ఖమ్మం కల్చరల్ నవంబర్ 27 ప్రభాతవార్త:



ఘంటసాల పుట్టినరోజు ప్రతి ఏటా జరిపే భలే మంచి రోజు ఘంటసాల మధుర గీత వాహిని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సుధా ఎంటర్టైన్మెంట్ శతగోపం సుదర్శన్ కోరారు గురువారం ఖమ్మం వెల్నెస్ హాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 28సంవత్సరాలుగా ఈ కార్యక్రమం దిగ్విజయమైందన్నారు ఈ కార్యక్రమం వ్యవస్థాపకులు విజయసారథి మరణంచాలా ఆవేదన కు గురి చేసిందన్నారు .ఆయన జ్ఞాపకాలను కొద్దిసేపు గుర్తు చేసుకున్నారు .1997లో తొలిసారిగా ఖమ్మం రిక్క బజార్ పాఠశాలలో భలే మంచి రోజు కార్యక్రమం జరిగిందని తెలిపారు డిసెంబర్ 7వ తేదీన భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగే భలే మంచి రోజు కార్యక్రమాన్ని 29వ కార్యక్రమంగా ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు ఆయన వివరించారు విజయసారధి ఆత్మ సంతృప్తి కలిగే విధంగా భలే మంచి రోజు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు ఘంటసాల పై ఉన్న అభిమానంతో భలే మంచి రోజు కార్యక్రమం ఖమ్మం ప్రేక్షకులకు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు భలే మంచి రోజు కార్యక్రమానికి ప్రముఖ గాయకులను ఆర్కెస్ట్రా ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు స్పెషల్ ఎట్రాక్షన్ గా ప్రవీణ్ గాయకుడు ఖమ్మం వస్తున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. 30 మంది గాయని గాయకులు పాల్గొంటున్నారని ఆయన తెలిపారు యాంకర్ గా శ్రీమణి వ్యవహరిస్తున్నారు. విజయ సారథి స్మృతి పథంలో భలే మంచి రోజు ప్రోగ్రాం జరుగుతుందని ప్రజలు ప్రేక్షకులు ఆదరించాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో డాక్టర్ వాసుదేవ్ ప్రముఖ గాయకులు ఎస్వీ రమణ సునంది వినోదిని సంస్థ అధ్యక్షులు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు

## భగవద్గీత కంఠస్థ పోటీలలో విద్యార్థుల ప్రతిభ

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త:

స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి చిరాగ్ త్రిపాఠి గీతాజయంతి సందర్భంగా విశ్వహిందు పరిషత్, జిల్లాస్థాయిలో నిర్వహించిన శ్రీమద్భగవద్గీత కంఠస్థ పోటీలలో ప్రథమ బహుమతి పొంది రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. స్వర్ణపతకం కైవసం చేసుకున్న విద్యార్థిని త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వి.సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా, ప్రముఖ యోగ గురువు శ్రీగుమలాపురం సత్యనారాయణ పాల్గొన్నారు.



# పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన దేవి ప్రసన్న

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 27:



మణుగూరు మండలం ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన తోట దేవి ప్రసన్న గురువారం మర్యాదపూర్వకంగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లును కలిశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ బలోపేతంపై చేపట్టాల్సిన చర్యలు, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలతో సమన్వయం, ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సంకల్పాలు చేరవేసే విధానాలపై విస్తృతంగా చర్చించారు. జిల్లాలో పార్టీ నిలదొక్కుకునేలా కట్టుదిట్టమైన వ్యూహాలు, మహిళా నాయకత్వానికి ఇవ్వాల్సిన ప్రాధాన్యం, బూత్ స్థాయి బలగాలను మరింత చైతన్యవంతం చేసే దిశగా కార్యాచరణపై కూడా చర్చించి నట్లు, జిల్లా అభివృద్ధి, ప్రజా సేవల విస్తరణ, పార్టీ కార్యకలాపాల పురోగతి కోసం పరస్పర సహకారంతో ముందుకు సాగాలని వారు ఏకాభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు , పినపాక మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం , కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి , శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు , మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా, 14 టైర్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అన్ని మండలాల ముఖ్య నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 30 నుంచి మేడారంకు ప్రత్యేక బస్సులు

### మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ కె. శ్యామ్ సుందర్

ప్రభాతవార్త, మణుగూరు, నవంబర్ 27:




తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మణుగూరు డిపో ఆధ్వర్యంలో మేడారం, శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లి గద్దెల దగ్గరకు బస్సు ను ఈ నెల 30 తేదీ ఉదయం 6:30కు, మధ్యాహ్నం 12:30 కి ఏర్పాటు చేయడం జరిగిందని డిపో మేనేజర్ కె శ్యాంసుందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మణుగూరు అశ్వాపురం, పినపాక కరకగూడెం మండలాల ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని ఆ తల్లులను దర్శించుకోవచ్చని అన్నారు. ఈ విధంగా ప్రతి ఆదివారం జాతరకు ప్రత్యేక బస్సు లను భక్తుల కోరిక మేరకు అదనంగా కూడా నడపడం జరుగుతుందని మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 9490553145 కు సంప్రదించాలని తెలిపారు

## డీసీసీ అధ్యక్షులు దేవి ప్రసన్నకు ఘనం సన్మానం

మణుగూరు, ప్రభాత వార్త, నవంబర్27:



ఇటీవల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టి తొలి సారిగా మణుగూరుకు విచ్చేసిన తోట దేవి ప్రసన్నకు మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు దేవి ప్రసన్నకు పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. మండలం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకు నవీన్, శివసైదులు తో పాటు మండలంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మణుగూరులో సర్పంచ్ లకు 9, వార్డులకు 23 నామినేషన్లు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 27:



మణుగూరు మండలంలో సర్పంచ్ ల స్థానాలకు 9 మంది అభ్యర్థులు, వార్డు సభ్యుల స్థానాలకు 23 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు గురువారం మణుగూరు ఎంపీవో పి. వెంకటేశ్వరరావు తెలిపారు. మండలంలో 14 గ్రామ పంచాయతీలు, 132 వార్డులు ఉండగా ఐదు గ్రామపంచాయతీల్లో 9 మంది సర్పంచ్ స్థానాలకు అభ్యర్థులుగా, ఆరు గ్రామపంచాయతీల్లో 23 మంది వార్డు సభ్యుల స్థానాలకు అభ్యర్థులుగా నామినేషన్లను దాఖాలు చేసినట్లు, మండలం లోని సాంబాయిగూడెంలో2, సమితి సింగారంలో2, రామానూజవరంలో 1, పగిడేరులో2, దమక్కపేటలో 2 చొప్పున సర్పంచ్ స్థానాలకు 9మంది అభ్యర్థులు నామినేషన్లు వేసినట్లు, కూనవరంలో4 సమితి సింగారంలో3, సాంబాయిగూడెంలో 8, రామానూజవరలో1, పగిడేరులో 1 దమక్కపేటలో6 మంది చొప్పున వార్డు స్థానాలకు 23 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు. అన్ని నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మణుగూరు డిఎస్పి వీ రవీంద్రారెడ్డి పర్యవేక్షణలో మణుగూరు సిఐ పాటి నాగబాబు ఆధ్వర్యంలో ఎస్సైలు తమ సిబ్బంది కలిసి పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు.

## 1బి రికార్డ్ మాయం

### వారసత్వం పేరిట పుట్టుకొచ్చిన కొత్త పట్టాలు

### ఫెన్సింగ్ వేసిన ప్రభుత్వ భూమి పరాయి పాలు

### భారీ నజరాణాలతో ధరణి కి బురిడీ

### 2016 వరకు ఒక లెక్క...కారు నజరణాతో మరోలెక్క

### రెండు కార్ల కోసం 4 ఎకరాలు ధారాదత్తం

పినపాక నియోజకవర్గ ప్రతినిధి,ప్రభాతవార్త ,నవంబర్ 27

భూ యజమాన్యపు హక్కులను నిర్ధారించడంలో అత్యంత కీలకంగా,ప్రామాణికంగా రెవెన్యూ వ్యవస్థ పరిగణించే 1 బి రికార్డ్ కు చెద పట్టించిన ఆ శాఖ ప్రధాన అధికారులు ఏకంగా రికార్డ్ లెక్కలను తారుమారు చేసేశారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం రెవిన్యూ వ్యవస్థ ను తాకట్టు పెట్టేసిన ఘనులు అసలు రికార్డుల్లోనే లేని వ్యక్తులకు 1బి లో చోటు కల్పించి కొత్త పట్టాదారు పుస్తకాలు జారీచేశారు.




## మండలంలో మొదలైన పంచాయతీ ఎన్నికల సందడి

### తొలి రోజే భారీ నామినేషన్లు

పినపాక,ప్రభాతవార్త,నవంబర్ 27

స్థానిక ఎన్నికల షెడ్యూల్ తాలూకా నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో మండలంలో పంచాయతీ ఎన్నికల వేడి మొదలైంది. మూడు విడతలలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ సందర్భంగా గ్రామస్థాయిలో ఎన్నికల హుషారు కనిపిస్తోంది. తొలి రోజు నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రారంభమవ్వడంతో గ్రామ పంచాయతీలలో పోటీచేసే అభ్యర్థులు, నాయకులు, వారి అనుచరులతో ప్రభుత్వ కార్యాలయాల వద్ద రద్దీగా కనిపించింది. మండల పరిధిలోని జానంపేట, సీతంపేట గ్రామాల్లో సర్పంచ్, వార్డ్ మెంబర్ పదవులకు పోటీ పడుతున్న అభ్యర్థులు, వారిని బలపరిచే పార్టీల నాయకుల సమక్షంలో నామినేషన్లను దాఖలు చేసి అధికారులకు అందజేశారు. అధికారుల పర్యవేక్షణలో ప్రశాంతంగా నామినేషన్ ప్రక్రియ సాగింది. తొలి రోజే నామినేషన్లు రావడంతో ఎన్నికల ఊపు మరింత పెరిగింది. తదుపరి రోజుల్లో ఇంకా ఎక్కువ సంఖ్యలో అభ్యర్థులు రంగంలోకి దిగే అవకాశాలున్నాయి. ఇంకా అనేక పంచాయతీలలో నామినేషన్ లు దాఖలు చేయడం కోసం పార్టీల నాయకులు గెలుపు గుర్రాల కోసం తీవ్రంగా వెతుకుతున్నారు. బలమైన అభ్యర్థులను బరిలో దింపేందుకు సమీకరణాలను అంచనా వేసి అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు. తొలి రోజు నామినేషన్ల ప్రక్రియ అంతంత మాత్రంగానే ఉన్నా రెండవ రోజు నుండి మరిన్ని నామినేషన్లు దాఖలయ్యే అవకాశం ఉంది. గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగకుండా ఏడూళ్ల బయ్యారం సిఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ సురేష్ లు పటిష్టమైన భద్రత చర్యలు తీసుకుంటున్నారు.

## ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో ఉత్తమ ప్రతిభ కనపరచిన జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

పినపాక,ప్రభాత వార్త,నవంబర్ 27:



తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీ పరీక్షలలో మండల పరిధిలోని ఏడుళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీలలో మండల స్థాయి జూనియర్ విభాగంలో 8వ తరగతి చెందిన సిహెచ్ లోహిత్ మొదటి బహుమతి గెలుపొందారు. సీనియర్స్ విభాగంలో 9వ తరగతికి చెందిన కే దిలీప్ మొదటి బహుమతి గెలుపొందాగా. ఎడ్యుక్వెస్ట్ ఇంగ్లీష్ టాకింగ్ జూనియర్ విభాగంలో ఎనిమిదవ తరగతికి చెందిన జి పల్లవి మొదటి బహుమతి గెలుచుకుంది, సీనియర్ విభాగంలో పదవ తరగతి కి చెందిన పి కౌశిక్ మొదటి బహుమతి గెలుపొందాగా విజేతలకు ఏడూళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## జిల్లాకు వచ్చిన ఎన్నికల పరిశీలకులు

కొత్తగూడెం, నవంబర్ 27 ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి జిల్లాకు సాధారణ పరిశీలకులుగా సర్వేశ్వర్ రెడ్డి , వ్యయ పరిశీలకులు లావణ్య నియమించబడ్డారు. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రానికి చేరుకున్న వారిని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ఐ డి ఓ సి కార్యాలయం కలెక్టర్ ఛాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్, అబ్జర్వర్లకు పూల మొక్కను అందించారు. అనంతరం ఎన్నికలకు సంబంధించి పలు అంశాలపై చర్చించారు.

## మండలం లో ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేస్తాం

**గుండాల, నవంబరు 27 ప్రభాతవార్త :**

సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో సబ్ డివిజన్ పరిధిలో ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేస్తామని డిఎస్పీ చంద్రభాను తెలిపారు. మండలంలో గురువారం డిఎస్పి పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు, నియమనిబంధనల మేరకు ఎన్నికల ప్రవర్తన నియమావళిని (ఎన్నికల కోడ్) పటిష్టంగా అమలు చేస్తామన్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున మండల ప్రజలు, పౌరులు, రాజకీయ పార్టీలు అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలని డిఎస్పి అన్నారు. శాంతి భద్రతలకు ఎలాంటి ఆటంకం కలిగించవద్దని కోరారు. అనుమానాస్పద కార్యకలాపాలపై పోలీసు నిఘా ఉంటుందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఒక పండుగలాగా జరగాలని అందరూ చట్టాన్ని గౌరవిస్తూ శాంతియుతంగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని అన్నారు. నియమ, నిభందనల ప్రకారం ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి నిఘా పెడుతున్నాం, ప్రజలు ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు డయల్ 100 కు సమాచారం అందించాలని కోరారు. ప్రతి పౌరుడు స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని నిషేదిత వస్తువులు అక్రమ మద్యం, నాటు



సారా, డబ్బు, ధృవపత్రాలు లేని విలువైన ఆభరణాలు, వస్తువులు అక్రమ రవాణా జరగకుండా ముమ్మరంగా తనిఖీలు నిర్వహించాలని పోలీసులకు ఆదేశించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్న గ్రామాల్లో ప్రత్యేకమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామని గత ఎన్నికలలో కేసుల్లో ఉన్న నేరస్తులను ముందస్తుగా బైండోవర్ చేయడం, సమస్యలు సృష్ఠించే ట్రబుల్ మాంగర్స్ లను ముందస్తు బైండోవర్ చేస్తామన్నారు. సోషల్ మీడియా పై ప్రత్యేక నిఘా ఉంచాం, తప్పుడు సమాచారం, రెచ్చగొట్టే విధంగా, అవమానపరిచే విధంగా రూమర్స్ సృష్టించడం లాంటివి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తే సంభందిత వ్యక్తులు, వాట్సప్ అడ్మిన్ లపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. డి. యస్. పి. వెంట గుండాల సి.ఐ. యల్. రవీందర్, యస్. ఐ. సైదా రవూఫ్ తదితరులు ఉన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గరుకు స్థంభం ప్రతిష్టా





**ఇల్లందు అర్బన్, నవంబర్ 27, ప్రభాతవార్త**

:పట్టణంలోని 7వ వార్డు శ్రీ కృష్ణ భజన మందిరంలో గురువారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గరుకు స్థంభం ప్రతిష్టాపన చేశారు. ప్రాతఃకాలం నుండే మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని గణపతి పూజలో పాల్గొన్నారు. అనంతరం శ్రీ కృష్ణుడికి ప్రత్యేక పూజలు, యంత్ర పూజ, పంచామృతాలతో గరుకు స్థంభానికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తిమయ వాతావరణంలో మహిళలు సౌందర్యలహరి పారాయణం, విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. అదేవిదంగా బీదలకు సీతకాలాన్ని పురస్కరించుకొని రగ్గులు, ఒకరికి ఒక నెల నిత్యావసర వస్తువుల పంపిణి, మరొకరికి కొంత ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ వీ106ఏ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు బోనగిరి రవికిరణ్, ప్రధాన కార్యదర్శి కటకం సత్యేంద్ర కుమార్, కోశాధికారి తీర్థాల నాగరాజు, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ గొల్ల రాధాకృష్ణ, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సభ్యులు దివాకర్ గుప్తా, ఐఈసి ఆఫీసర్ చిదిరాల లింగయ్య, ఐపీసీ ఆఫీసర్లు అర్వపల్లి రాధాకృష్ణ, వ్యామసాని జనార్ధన్, రీజియన్ చైర్పర్సన్ శీమకుర్తి రాజమనోహర్, జోన్ చైర్మన్ పుల్లూరు సతీష్ కుమార్, పర్మినెంట్ ప్రాజెక్ట్ ఇంచార్జి జొన్నల ఉపేంద్రనాథ్ గుప్తా, చంద్రుపట్ల రోశయ్య, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్స్ యెలుగూరి మధుబాబు, సైఫా రాజశేఖర్, దొడ్డ రాజు, ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు పొద్దుటూరి నాగేశ్వరరావు, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, వాసవి క్లబ్ సభ్యులు కొత్తగుండ్ల భాస్కర్, గందె సురేష్, రామిడి శంకర్, చారుగుండ్ల జగ్గయ్య, బోనగిరి రమేష్, కొత్తూరు రామారావు, గ్రంథసిరి నరేందర్, కొత్త కొండ కుమార్, బోనగిరి కల్పన, కటకం అలేఖ్య, మహిళలు పాల్గొన్నారు.




## ఇల్లందులో మాజీ కౌన్సిలర్ రవి నాయక్ తల్లి జ్ఞాపకార్ధ సేవా కార్యక్రమాలు



**ఇల్లందు, నవంబర్ 27, ప్రభాతవార్త:**

ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని స్టేషన్ బస్తీ ప్రాంతానికి చెందిన కన్నుమూత భగతమైన భారత సోనీ (వయసు 100) జ్ఞాపకార్థంగా, వారి కొడుకు మాజీ వార్డ్ కౌన్సిలర్ బానోతు రవి నాయక్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు ఉపయోగపడే ఒక బేడ్ ను ఆసుపత్రికి బహుకరణ చేయడం జరిగింది. దీనితో పాటు, స్టేషన్ బస్తీ ప్రాంతంలోని ప్రభుత్వ ఉర్దూ పాఠశాల, స్టేషన్ బస్తీ సెంటర్లో మజీద్ వద్ద గల మరో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు టిఫిన్ బాక్స్లు పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమాలను పరిశీలించి స్థానికులు ఎంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో బానోత్ లస్కర్, లక్ష్మణ్, రాములు, రాంసింగ్, శంకర్, రవి నాయక్, ఇందిరా, మహేందర్, సుమన్, గూగులోతు ప్రకాశ్, ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రి ఆర్.ఎమ్.ఓ డాక్టర్ రామ్ నివాస్ నాయక్, ఆసుపత్రి సిబ్బంది, మేకల శ్యామ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు నియోజకవర్గ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇన్ఛార్జిగా ప్రతాపని మోహన్‌రావు...

**ఇల్లందు అర్బన్, నవంబర్ 27, ప్రభాత వార్త**

:నియోజకవర్గ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇన్ఛార్జిగా ప్రతాపని మోహన్‌రావును నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం జిల్లా కార్పొరేషన్ ఇన్ఛార్జ్ ప్రొద్దుటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ పేద ఆర్యవైశ్యుల సంక్షేమం, ఆర్థిక పురోగతికి కార్పొరేషన్ చేపట్టిన పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా మోహన్‌రావు సమర్థవంతంగా పనిచేస్తారని విశ్వసిస్తున్నాం అని తెలిపారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రజలకి చేరేలా సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. బాధ్యతలు స్వీకరించిన ప్రతాపని మోహన్‌రావు మాట్లాడుతూ సమాజ అభ్యున్నతి కోసం కృషి చేస్తానన్నారు. అర్హులైన పేద ఆర్యవైశ్య కుటుంబాలకు కార్పొరేషన్ పథకాలను పారదర్శకంగా అందించేందుకు నిబద్ధతతో పని చేస్తాను అని తెలిపారు. ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర చైర్మన్ కల్వ సుజాత, జిల్లా ఇన్ఛార్జ్ నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, యువజన సంఘం అధ్యక్షుడు నరేంద్రుల అను, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, శ్రీ హరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ డైరెక్టర్ కండె రమేష్ తదితరులు పాల్గొన్నారు.. ఇల్లందు నియోజకవర్గ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇన్చార్జిగా ప్రతాపనీ మోహన్ రావు నీ నియమించడం పట్ల రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ సభ్యులు, మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు , సీనియర్ జర్నలిస్ట్ పసుమర్తి లక్ష్మణరావు హర్షం వెల్లిబుచ్చారు.

# కనువిందు చేసిన గిరిజన మ్యూజియం

## గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ సెక్రెటరీ సర్వేశ్వర్ రెడ్డి

**భద్రాచలం ప్రభాత వార్త :**

ఐటీడీఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మ్యూజియంలో పాత తరం గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు, వస్తువులు చూపరులకు కనువిందు కలిగేలా ఉన్నాయని గ్రామపంచాయతీ ఎన్నికల పరిశీలకులు మరియు గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ సెక్రెటరీ సర్వేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఆయన సందర్శించి మ్యూజియంలోని ప్రతి కళాఖండాలను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యూజియంలో ఏర్పాటు చేసిన ఆర్చరీ కోర్టు చాలా బాగుందని కానీ బాణాలు వేయడానికి వచ్చే పర్యాటకులకు చిన్న పిల్లలకు పెద్దలకు వేరువేరుగా కొలతలు పెట్టి స్టేజి రూపంలో కట్టాలని అలాగే చిన్న పిల్లలు బోటింగ్ చేసే కొలను డిజైన్ మార్చాలని అన్నారు. మ్యూజియం సందర్శించడానికి వచ్చే యాత్రికులకు మ్యూజియం ఎంట్రెన్స్





లోనే వివిధ కళాఖండాలతో తోరణం లాంటిది ఏర్పాటు చేయాలని, అలాగే యాత్రికులు బస చేయడానికి సపరేట్ గదిని ఏర్పాటు ఏర్పాటు చేయాలని అన్నారు. మ్యూజియం ఆవరణలో నిర్మించిన పాతకాలపు ఇండ్లు గిరిజన తెగల వారిగా వారి సంస్కృతికి తగ్గట్టు డిజైన్ చేయాలని అన్నారు. చిన్నారులకు ఆటవిడుపుగా క్రీడాస్థలం, యువకుల కోసం బాక్స్ క్రికెట్ ఏర్పాటు చేయడం చాలా బాగుందని అన్నారు. మ్యూజియమును పర్యాటకులు అధిక సంఖ్యలో వచ్చి సందర్శించే విధంగా ఇంకా కొత్త రకం డిజైన్లు రూపొందించాలని, సందర్శనకు వచ్చే పర్యాటకుల ద్వారా ఫీడ్బ్యాక్ తీసుకొని వారికి తగ్గట్టు అభివృద్ధిని బట్టి మ్యూజియంలో కళాఖండాలు పొందుపరచాలని అన్నారు. అనంతరం మ్యూజియం సంబంధించిన మెమొంటోను అడిషనల్ సెక్రెటరీ కి అందించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, డీఎస్ఓ ప్రభాకర్, ఏ టి డి ఓ చంద్రమోహన్, మేనేజర్ ఆదినారాయణ, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి, సహాయకులు రాందాస్, పోశాలు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## 4లేబర్ కోడ్లను రద్దు చేయాలి..

**. ఇల్లందు అర్బన్, నవంబర్ 27, ప్రభాతవార్త:**



కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక 4లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపుమేరకు గురువారం ఇల్లెందు జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య కు గోదావరి లోయ బొగ్గగని కార్మిక సంఘం(ఐ ఎఫ్ టి యు)ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో జి ఎల్ బి కే ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల శ్రీనివాస్, పోశం బాబు, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కొక్కుసారంగపాణి, ఏరియా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు రావూరి ఉపేందర్ రావు, డి.మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలను కలిసిన కొత్తగూడెం మెడికల్ కళాశాల విద్యార్థులు

*దమ్మపేట, నవంబర్ 27 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును గురువారం కొత్తగూడెం మెడికల్ కళాశాల విద్యార్థులు కలుసుకున్నారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ సారధ్యంలో మండలంలోని గండుగులపల్లిలో



తుమ్మల నివాసంలో కలుసుకొని మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల క్రితం కొత్తగూడెంకు మంజూరైన మెడికల్ కళాశాల భవన నిర్మాణం పూర్తి కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సమస్యను తుమ్మలకు వివరించారు. వారి సమస్యలను విన్న మంత్రి తుమ్మల కళాశాల సమస్యను ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారం అయ్యేవిధంగా చూస్తానని అన్నారు. కొత్తగూడెం ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఆయన దృష్టికి తీసుకువెళ్తానని, విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

## వినాయకపురంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం

*అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 27 ప్రభాతవార్త:*

గామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయ లక్ష ్యంతో అశ్వారావుపేట మండలంలోని వినాయకపురం గ్రామంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే జారె



మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ప్రజల సంక్షేమం ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రజలకు అందేలా చేయడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే అభివృద్ధి మరింత వేగవంతమవుతుందన్నారు. నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును వివరించాలని సూచించారు. అభ్యర్థుల విజయమే గ్రామాల అభివృద్ధికి బలమైన పునాది అవుతుందన్నారు. ప్రజల నమ్మకాన్ని గెలుచుకునేలా ప్రతి గ్రామంలో సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రం, తుమ్మ రాంబాబు, మొగళ్లపు చెన్నకేశవులు, జేష్ట సత్యనారాయణ చౌదరి, చిన్నంశెట్టి సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన పేట సిఐ

*దమ్మపేట, నవంబర్ 27 ప్రభాతవార్త:*

గామపంచాయతీ ఎన్నికల సందర్భంగా దమ్మపేట మండల పరిధిలో ఏర్పాటు చేయబడిన 10 సర్పంచ్, వార్డు మెంబర్ల నామినేషన్ సెంటర్‌లను అశ్వరావుపేట సిఐ నాగరాజు గురువారం పరిశీలించారు. స్తానిక ఎస్ఐ సాయి కిషోర్‌తో కలిసి వాటన్నిటిని సిఐ సందర్శించి, నామినేషన్ సంబంధించిన బందోబస్తు ఏర్పాటు గురించి తగు సూచనలు ఇచ్చారు. మండల పరిధిలో స్థానిక సంస్థలు ఎన్నికలకు సంబంధించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నందున అందరూ కూడా ఎన్నికల నియమావళిని పాటించవలసిందిగా సిఐ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎన్నికల నియమావళిని విడుదల చేసిన ఎంపిడిఓ దమ్మపేట మండలంలోని 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎంపిడిఓ రవీందర్‌రెడ్డి గురువారం ఎన్నికల నియమావళిని విడుదల చేశారు. మండలంలోని 10 నామినేషన్ క్లష్టర్‌లలో ఈనెల 30వ తేదీ నుండి డిసెంబర్ 2వ తేదీ వరకూ ఉదయం 10.30 నుండి సాయంత్రం 5గంటల వరకూ నామినేషన్‌లు స్వీకరించడం జరుగుతుందని ఈ క్రమంలో క్లష్టర్‌లలో అమలు చేయాల్సిన నిబంధనలను ఆయన వివరించారు. సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు పోటీ చేసే అభ్యర్థికి 21ఏళ్ళు నిండి ఉండాలని, ఇంటి పన్ను నో డ్యూ ధృవీకరణ తప్పనిసరి అని అన్నారు. సర్పంచ్ జనరల్ రూ.2వేలు, ఎస్సీ, ఎస్టీ, బిసిలకు రూ.1000, వార్డు సభ్యుడికి రూ.500లు, రూ.250 డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు




## పోటీ ప్రపంచంలో ఇంగ్లీష్ తప్పనిసరి

### ఆంగ్లంపై విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 27 ప్రభాతవార్త:*

ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎక్కడికి వెళ్లాలన్నా ఇంగ్లీషు అవసరం తప్పనిసరి అని హైస్కూల్ హెచ్ఎం హరిత పేర్కొన్నారు. గురువారం ఎల్టా ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఎల్టా కన్వీనర్ ఆంగ్లోపాధ్యాయులు హరిబాబు ఆద్వర్యంలో జరిగిన ఈ పోటీల ప్రారంభ సమావేశమునకు ముఖ్యఅతిధిగా హాజరైన హరిత మాట్లాడుతూ విద్యార్థి దశనుండే ఆంగ్లంలో మాట్లాడడం వస్తే ఉద్యోగ నిర్వహణకు ఇతర కార్యకలాపాలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని, ఈపోటీ ప్రపంచంలో ఏదేశంలో 2నైనా నెగ్గుకురావాలంటే ఇంగ్లీషు నేర్చుకోవాల్సిన అవసరం ఎం 2తైనా ఉందని అన్నారు. విద్యార్థులకు జూనియర్, సీనియర్ విభాగ ంలో ఆంగ్లోపన్యాసం, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనం తరం విజే తలకు బహుమతులు అందించారు. ఇందులో ప్రధమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు డిసెంబర్ 18న జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహిస్తామని హరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్టా సభ్యులు రాజేష్, కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయులు కొండలరావు, వీరేశ్వరరావు, సిఆర్‌పి ప్రభాకరా చార్యులు అన్ని పాఠశాలల ఆంగ్లభాషోపాధ్యాయులు పాల్గొన్నారు.



## కొత్తగూడెంలో 29న జరిగే దీక్ష దివాస్‌ను విజయవంతం చేయాలి

### !! మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ పిలుపు

*దమ్మపేట, నవంబర్ 27 ప్రభాతవార్త:*

కొత్తగూడెంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఈనెల 29న జరిగే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల అధ్యక్షులు దొడ్డ రమేష్ పిలుపునిచ్చారు. గురువారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అన్న నినాదంతో తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉద్యమ నాయకుడు కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష ్యంగా 200 9నవంబర్ 29న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించి, 11 రోజుల సుదీర్ఘ దీక్షతో తెలంగాణను ఏకం చేసిన కేసీఆర్ డిసెంబరు 9న తెలంగాణ రాష్ట్రం ఇస్తున్నట్లుగా ప్రకటన వెలువడిన తరువాత తన 11 రోజుల దీక్షను విరమించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రధాన ఘట్టమైన అదీక్షను గుర్తు చేస్తూ అరోజుని "దీక్ష దివస్"గా జిల్లా పార్టీ కార్యాలయంలో పెద్ద ఎత్తున కార్యక్రమం చేయాలని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. కావున ఈ సమావేశానికి నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు సూచనల మేరకు పార్టీ శ్రేణులందరూ దీక్ష దివస్‌ను విజయవంతం చేయాలన్నారు.






## పాఠశాలకు ఆడిటోరియం వితరణ

*దమ్మపేట రూరల్ నవంబర్ 27 ప్రభాతవార్త :*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం నాగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ తండ్రి ఉమామహేశ్వరరావు జ్ఞాపకార్థం ఆడిటోరియం నిర్మించారు. నాగుపల్లి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేసిన కీ:శే ఉమామహేశ్వరరావు ఇదే పాఠశాలలో చదువుకున్న వారి పిల్లలు భారవి, గౌతమ్ తండ్రి జ్ఞాపకార్థం రూ : 10 లక్షలు వెచ్చించి పాఠశాల ఆవరణలో గాదె ఉమామహేశ్వరరావు అలీవ్ ఫౌండేషన్ ద్వారా ఆడిటోరియంను




నిర్మించి పాఠశాలకు అంకితం ఇచ్చారు. కార్యక్రమంలో ఉమామహేశ్వరావుతో కలిసి పనిచేసిన సహచరులు పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బజ్జూరి సరళ ఆడిటోరియం నిర్మించిన దాతలను సన్మానించారు. అలాగే నిర్మాణానికి సహకారాన్ని అందించిన బుగ్గపాడు గ్రామానికి చెందిన శివ బాబు, వెంకన్న ను అభినందించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు పీవీ. పూర్ణచంద్రరావు, డి. రంగారెడ్డి, నారాయణరెడ్డి, సొంటి నారాయణ, ప్రభుదాస్, పార్థసారథి, బాల నాగేశ్వరరావు, జి. రమణ, పొన్నగంటి వెంకయ్య, సోమిరెడ్డి పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప ఇరుముడి కార్యక్రమం

*దమ్మపేట రూరల్ నవంబర్ 27 ప్రభాతవార్త :*

అయ్యప్ప స్వామి మాల ధరించి భక్తిశ్రద్ధలతో 41 రోజుల దీక్షను పూర్తి చేసుకున్న అయ్యప్పలకు గురువారం గురు స్వామి రంజిత్ ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమాన్ని మల్లారం రోడ్డు లోని పీఠం వద్ద వైభవంగా నిర్వహించారు. 41 రోజు దీక్ష తర్వాత నిర్వహించే ఇరుముడి కార్యక్రమం ఎంతో విశిష్టత కలిగి ఉంది. మాలాదారుల, భార్య, పిల్లలు, తల్లిదండ్రులు, బంధువులు కొబ్బరి కాయలో నెయ్యి నింపడం ముఖ్యమైన భాగం. శబరిమల యాత్రలో 18 మెట్లు ఎక్కడానికి ఇరుముడి తప్పనిసరి. ఇరుముడి కార్యక్రమానంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం సమయంలో శబరిమలైకు అయ్యప్పలు



బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసనచన, వకృత్వ పోటీలు

*దమ్మపేట, నవంబర్ 27 ప్రభాతవార్త:*

మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు ఇంగ్లీష్‌పై వ్యాసరచన, వకృత్వ పోటీలను గురువారం నిర్వహించారు. దమ్మపేట లయన్స్‌క్లబ్, ఆంగ్ల భాషోపాధ్యాయుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రం దమ్మపేటలో నిర్వహించిన పోటీల్లో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సెక్రటరీ రాసూరి వేణుగోపాల్, డిస్ట్రిక్ 2చెర్ పర్సన్ దారా యుగంధర్, హైస్కూల్ హెచ్ఎం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో నామినేషన్ల పర్వం ప్రారంభం

**నామినేషన్ల స్వీకరణ కు 7 కేంద్రాల ఏర్పాటు**

వైరా రూరల్ నవంబర్ 27 (ప్రభాత వార్త)

వైరా మండలంలో మొదటి విడత పంచాయతీ ఎన్నికలకునామినేషన్ పర్వం ప్రారంభమైంది ఈ నెల 27 నుంచి 29 వరకు నామినేషన్లు స్వీకరిస్తామని 30 వ తారీకు నామినేషన్ల పరిశీలన డిసెంబరు మూడో తారీకు నామినేషన్ ఉపసంహరణ అనంతరం తుది జాబితా ప్రకటిస్తామని డిసెంబర్ 11వ తారీఖున ఎన్నికల జరుగుతాయని అధికారులు తెలిపారు వైరామండలంలోని మొత్తం 22 గ్రామపంచాయతీల కు సంబంధించి నామినేషన్లు స్వీకరణ కు ఏడు కేంద్రాలను ఏర్పాటు చేశారు ముసలమడుగు, సిరిపురం, గరికపాడు, గన్నవరం, పాలడుగు గొల్లపూడి ,రెబ్బవరం పంచాయితీ కార్యాలయాలలో నామినేషన్ కేంద్రాలు ఏర్పాట్లు చేశారు. పోటీ చేయు అభ్యర్థుల నుండి ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను ఆయా కేంద్రాల్లో పోలింగ్అధికారుల ముసలిమడుగుగ్రామపంచాయతీకార్యాలయంలోవ ుసలిమడుగు, లక్ష్మీపురం, నారపునేనిపల్లి, గ్రామాలకు చెందిన నామినేషన్ స్వీకరిస్తారు.సిరిపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో సిరిపురం, పుణ్యపురం ,స్టేజి పినపాక క గ్రామాలకు చెందిన నామినేషన్ స్వీకరిస్తారు గరికపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలోగరికపాడు ,లింగన్నపాలెం ,దాచపురం,విప్పలమడగ్రామాల చెందిన



నామినేష న్లు స్వీకరిస్తారు. గన్నవరంగ్రామపంచాయతీ కార్యాలయంలో గన్నవరం, గోవిందాపురం ఖానాపురం, కొండకుడిమ గ్రామాలకు చెందిన నామినేషన్లస్వీకరిస్తారు. పాలడుగుగ్రామపంచాయతీకార్యాలయంలోపాలడుగు, వల్లపురం, గ్రామాలకు చెందిననామినేషన్ల స్వీకరిస్తారుగొల్లపూడిగ్రామపంచాయతీకార్యాలయంలోగొల్లపూడి అష్టగుర్తి గొల్లెనపాడుగ్రామాలకు చెందిన నామినేషన్లుస్వీకరిస్తారు ుబ్బవరం గ్రామపంచాయతీకార్యాలయంలోరెబ్బవరం,తాటిపూడి, కొష్టాల గ్రామాలకు చెందిన నామినేషన్ల స్వీకరిస్తారు.




## ఖో ఖో పోటీల్లో తెలంగాణ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థుల ప్రతిభ




.ఏన్కూరు, నవంబర్ 27, ప్రభాతవార్త

:జిల్లా స్థాయి కల్లూరు మండలంలో జరిగిన ఎస్.జీ.యఫ్ క్రీడా పోటీల్లో మం డల కేంద్రమైన ఏన్కూరులోని తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర విద్యార్థు లు అత్యంత ప్రతిభను కనబరిచారు.ఖో ఖో విభాగంలో..వి సాత్విక్..ఎం హే మచరణ్..షణ్ముఖ నాయక్..లేసాక్షి నందన్ నాలుగురు విద్యార్థులు వికారా బాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.రాష్ట్ర స్థాయికి ఎంపికై న విద్యార్థులను పాఠశాలలో..ప్రిన్సిపాల్ వేముల రాజు,ఏటిపి శ్రీనివాస్,డి ప్యూటీ వార్డెన్ జమున రాణి,అంజద్ పాషా,పిఈటి వీర,పిడి సునీల్,ఉపా ధ్యాయులు లక్ష్మి,సునీల్,విశ్వేశ్వరరావు,రజిని,విజయకుమారి,కుటుంబరా వు,శ్రీనివాస్ రెడ్డి,రవికుమార్,శివకుమార్,సతీష్,నరసింహారావు ప్రత్యేకంగా అభినందించారు.

# ఎట్టకేలకు మోగిన స్థానిక నగారా

ఏన్కూరు, నవంబర్ 27, ప్రభాత వా




:ఎట్టకేలకు ఎదురుచూస్తున్న స్థానిక ఓట్ల పండుగకు సంధిగ్ధము తెర దించు తూ..రాష్ట్ర ఎన్నికల సంఘం రాష్ట్ర వ్యాప్తంగా..మూడు దశల్లో ఎన్నికలు ని ర్వహణకు శ్రీకారం చుట్టింది.రాష్ట్రంలోని అధికార విపక్షాలు స్వతంత్ర చిన్న చితక పార్టీలు..స్థానిక ఎన్నికలలో అనుసరించవలసిన విధానాలపై అస్త్ర..శాస్త్రాలతో సిద్ధమయ్యారు.అభివృద్ధి..సంక్షేమం..ఆరు గ్యారంటీలను నమ్ముకున్న అధికార పార్టీ.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు..నిరుద్యోగులకు ఉద్యోగాలు..ఆరు గ్యారెం టీల అమలు వంటి అంశాలను నమ్ముకొని వీటిని ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్లి వీటి ఆధారంగా ప్రచారం చేయాలని ఈ ఎన్నికలలో రాష్ట్రంలో అమలవు తున్న అభివృద్ధి..విధానాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా.. స్థానిక ఎన్నికలలో లబ్ధిపొందాలని అధికార కాంగ్రెస్ భావిస్తుంది.ఇటీవల కొ డంగల్ నియోజకవర్గంలోని హకీంపేట్ లో జరిగిన బహిరంగ సభలో స్థానిక ఎన్నికలలో అభివృద్ధి కోసం పాటు పడే వారికి ఓటు వేసి గెలిపించాలి అన దం ద్వారా కొడంగల్ ప్రాంతం నుంచే స్థానిక ఎన్నికల సందడి ప్రారంభం అ యిందని భావించవచ్చు.అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ లు.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం..పేదలకు సన్నబియ్యం..మహిళ లకు ఇందిరమ్మ చీరల పంపిణీ..రుణమాఫీ సన్నాలకు బోనస్..ఇందిరమ్మ చీర ల పంపిణీ..రుణమాఫీ..సన్నలకు బోనస్..రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ విధానాలు ఈ ఎన్నికలలో అధిక స్థానాలుకైవసం చేసుకుంటామని కాంగ్రెస్ పార్టీ తమ ధీమా ను తెలియజేస్తుంది.ప్రభుత్వ వైఫల్యాలపై బిఆర్ఎస్ పోరాటం. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు హామీలు అమలు విష యంలో ఘోరంగా విఫలమ యిందని ఇవే అంశాలను స్థానిక ఎన్నికలలో ప్రజలకు వివరించాలని విపక్ష పార్టీ బీఆర్ఎస్ భావిస్తుంది. అందులో భాగంగా..రైతుబంధు..రుణమాఫీ..నాలుగువేల ఆసరా పింఛన్..పేద ఆడబిడ్డలకు కళ్యా ణలక్ష్మి..తులం బంగారం..మహిళలకు రెండు వేల ఐదు వందల రూపాయ లు..రైతులకు విత్తనాల కొరత..గన్ని బ్యాగుల కొరత వంటి ప్రజా వ్యతిరేక వి ధానాలను ప్రజలకు వివరించడం ద్వారా..ఈ స్థానిక ఎన్నికలలో అధిక స్థానా లను గెలవాలని భావిస్తుంది.మోడీ చరిష్మానే నమ్ముకుంటున్న బీజేపీ పార్టీ. గత పన్నెండు ఏళ్లగా కాంగ్రెస్..బీఆర్ఎస్ పార్టీలు రాష్ట్రములో ఎలాంటి సంక్షే మ విధానాలను అమలు చేయడం లేదని..ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమల్లో ఘోరంగా విఫలం చెందిందని ప్రజలకు వివరించి ఈ ఎన్నిక లలో లబ్ధి పొందాలని చూస్తుంది.అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్ర జా సంక్షేమ పథకాలు ఈ ఎన్నికలలో మాకు కలిసి వచ్చే అంశాలు అని రాష్ట్ర బీజేపీ పార్టీ భావిస్తుంది.కాంగ్రెస్..బీఆర్ఎస్..బీజేపీ పార్టీలు స్థానిక ఎన్నికల లో తమ తమ ఉనికిని చాటుకోవాలని తహ తహ లాడుతున్నాయి.

## వృద్ధాశ్రమాలు పెరగడం దురదృష్టకరం

వైరా రూరల్ నవంబర్ 27 (ప్రభాతవార్త )



వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం లయన్ మాదినేని దుర్గాప్రసాదరావు మాతృమూర్తి కీర్తిశేషులు నాగేశ్వరి తిది రోజున ఆమె జ్ఞాపకార్థం వైరా మండలం గొల్లపూడి గ్రామంలో వృద్దుల విశ్వాస వసతి గృహం నందు అన్నదాన కార్యక్రమాన్ని వారి కుమారులు నిర్వహించారు ఈ సందర్భంగా జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు క్లబ్బు మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత మాట్లాడుతూ వృద్ధాశ్రమాలు ప్రతి సంవత్సరం పెరుగుతున్నాయని" ఇది చాలా బాధాకరమని మారుతున్న పరిస్థితులు మారుతున్న సాంకేతిక అవసరాల దృష్ట్యా ఇటువంటి వృద్ధాశ్రమాలు ఏర్పడుతున్నాయని ఆయన అన్నారు.వృద్ధాశ్రమాలు సంఖ్య పెరగడానికి మొదటి మరియు ప్రధాన కారణం మారుతున్న ప్రజల జీవనశైలి పూర్వం కుటుంబాలు ఉమ్మడి కుటుంబాలు ఉండేవని" అక్కడ పెద్దలను గౌరవించే వారిని మరియు వారి పిల్లలు మరియు వారి మనములు చూసుకునేవారిని అయినప్పటికీ వారి కుటుంబాల ప్రారంభంతో వృద్దులు తరచుగా తమరు తాము రక్షించుకోవడానికి ఒంటరిగా మిగిలిపోతారని అన్నారుఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్అధ్యక్షులువైబుచ్చిరామారావుఅబ్బూరి రమేష్ మాదినేని నాగరాణి మాదినేని లక్ష్మణరావు పుప్పాల అనంతరామయ్య ఆశ్రమ నిర్వాహకులు కవిత తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీల వారీగా నామినేషన్లు స్వీకరించు కేంద్రాలు

కారేపల్లి నవంబర్ 27 ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి మూడవ విడత యందు డిసెంబర్ మూడో తేదీ నుండి ప్రారంభమయ్యే నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి ఆయా పంచాయతీల పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు తీసుకునే కేంద్రాలను ఎంపీడీవో తెలిపారు. సింగరేణి మండలం లో 41 గ్రామపంచాయతీలలో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమయ్యేందుకు వీలుగా13 కేంద్రాల ద్వారా నామినేషన్లను స్వీకరించనున్నారు. మండలంలో 356 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. కారేపల్లి గ్రామపంచాయతీ నందు సింగరేణి అప్పాయిగూడెం పంచాయతీలకు సంబంధించి నామినేషన్లను డిసెంబర్ మూడో తేదీ నుండి స్వీకరించనున్నారు. అదేవిధంగా గేటు కారేపల్లి గ్రామ పంచాయతీ నందు గేట్ కారేపల్లి దుబ్బ తండా రేకులగూడెం, కొత్త కమలాపురం గ్రామపంచాయతీ నందు కొత్త కమలాపురం పాత కమలాపురం గంగారం తండా పంచాయతీలకు సంబంధించి వార్డు మెంబర్లు సర్పంచ్ల నామినేషన్ పత్రాలను దాఖలా చేయవచ్చు. పేరుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో పేరుపల్లి సూర్య తండా రావోజీ తండా, మాదారం పంచాయతీ కార్యాలయంలో మాదారం కొత్త తండా మంగళ్ తండా మంగల్ తండా గుంపెల్లగూడెం పంచాయతీలు, భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ నందు భాగ్యనగర్ తండా గుట్ట కింద గుంపు పోలంపల్లి పంచాయతీల కు చెందిన అభ్యర్థులు నామినేషన్లు వేయవచ్చు. సీతారాంపురం గ్రామపంచాయతీ కార్యాలయం లో ఉసిరికాయలపల్లి సీతారాంపురం చిన్నమడింపల్లి తొడిదలగూడెం పంచాయతీలు కోమట్ల గూడెం గ్రామపంచాయతీ నందు కోమట్ల గూడెం గాదెపాడు కొమ్ముగూడెం పంచాయతీలకు చెందిన పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లను స్వీకరిస్తారు. అదేవిధంగా మాణిక్యారం గ్రామపంచాయతీ కార్యాలయం మాణిక్యారం ఎర్రబోడు మట్ల గూడెం పంచాయతీలు, విశ్వనాథపల్లి పంచాయతీ కార్యాలయం లో విశ్వనాథపల్లి భజ్జ తండా గిద్ద వారి గూడెం వెంకటయ్య తండా పంచాయతీలు, రేలకాయల పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో రేలకాయలపల్లి గేటు రేలకాయలపల్లి జైత్రం తండా. పంచాయతీల లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు స్వీకరిస్తారు. అదేవిధంగా బీమలపాడు పాడు పంచాయతీ కార్యాలయం చీమలపాడు బోటి తండా నాను నగర్ తండా పంచాయతీలు, బాజు మళ్ళాయి గూడెం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు బాజిమ లాయిగూడెం. పాటి మీద గుంపు టేకులగూడెం గ్రామపంచాయతీలకు చెందిన వార్డు సభ్యులు సర్పంచులు తమ నామినేషన్లను దాఖల చేయాల్సి ఉంటుందన్నారు.

## ముందస్తు మ్యానిఫెస్టోలతో అభ్యర్థులు ప్రచారం

కారేపల్లి నవంబర్ 27 వార్త

సింగరేణి మండలంలో గ్రామపంచాయతీలో ఎన్నికలకు సంబంధించి మూడవ విడతలో డిసెంబర్ 17వ తేదీన జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో మండలంలో అభ్యర్థుల ప్రచారం ఊపందుకుంది. సింగరేణి మండలంలో 41 గ్రామపంచాయతీలలో కారేపల్లి మినహా మిగతా 40 ఏజెన్సీ పంచాయితీలు. అయితే ఎన్నికల షెడ్యూలు విడుదల కావడంతో ఆయా గ్రామ పంచాయతీల్లో పోటీ చేసే అభ్యర్థులు ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. కాగా పలు పంచాయతీలలో పోటీ చేసే అభ్యర్థులు ముందస్తు ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసి ప్రచారం ప్రారంభించారు. మండలాల వారీగా కొన్ని గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు గ్రామాల్లో విస్తృతంగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇకపోతే పలు పంచాయతీలో అభివృద్ధి పనులకు ఆర్థికంగా సహాయం చేస్తామని మాకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు.

# వంద పడకల హాస్పటల్ ను పరిశీలించిన హెల్త్ కమిషనర్...

## సిబ్బంది కొరతను నివారించండి ఎమ్మెల్యే....

సత్తుపల్లి నవంబర్ 27 ప్రభాత వా

స్తత్తుపల్లి పట్టణంలో నూతనంగా నిర్మించి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న 100 పడకల హాస్పటల్ ను తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ జె అజయ్ కుమార్ గురువారం పరిశీలించారు. ఈ హాస్పటల్ నిర్మాణాలు పూర్తి చేసుకొని గత కొన్ని నెలల నుంచి ప్రారంభానికి సిద్ధంగా ఉందని సిబ్బంది ఆయనకి వివరించడంతో త్వరగా ప్రారంభోత్సవం చేసుకొని ప్రజలకు వైద్య సేవలు అందించాలని కమిషనర్ అజయ్ కుమార్ హాస్పటల్ సూపర్డెంట్ వెంకటేశ్వర్లను కోరారు. అదేవిధంగా హాస్పటల్లో సాధారణ కాన్పులు సంఖ్య పెంచాలని సిబ్బందిని ఆయన కోరారు. వంద పడకల హాస్పిటల్ లకు సరైన సిబ్బంది కావలసి ఉందని వారిని నియమించి సిబ్బంది కొరతను తీర్చాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, హెల్త్ కమిషనర్ అజయ్ కుమార్ ను కోరారు. 34కోట్ల రూపాయలతో అన్ని అంగులతో నిర్మించినటువంటి ఈ హాస్పిటల్కు సరైనటువంటి సిబ్బంది నియమించినప్పుడే ప్రజలకు అన్ని విధాలుగా వైద్య సేవలో అందించడం జరుగుతుందని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కమిషనర్ను ఎమ్మెల్యే కోరారు. హాస్పటల్లో కొన్ని నెలలుగా విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందికి జీతాలు రాక ఇబ్బంది పడుతున్నామని వాటిని వెంటనే విడుదల చేయాలని కమిషనర్ అజయ్ కుమార్ కు సిబ్బంది వినతిపత్రం అందించారు. ఆయన వెంట ఖమ్మం డి సి హెచ్ ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్, సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు సూపర్డెంట్లు డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ కిరణ్, డాక్టర్ రమేష్, లతోపాటు ఆస్పటల్ వైద్యులు డాక్టర్ సురేష్ నారాయణ, డాక్టర్ జయలక్ష్మి, డాక్టర్ సాత్విక్, డాక్టర్ సాంబశివరావు డాక్టర్ జె చాందిని, డాక్టరు ఆకాష్, డాక్టర్ పూజ, డాక్టర్ ప్రణవ్, డాక్టర్ ఖాసిం, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రూ 20 లక్షల సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఉమామహేశ్వరరావు కుమారులు.....

## తండ్రి ఆశయానికి కుమారులు వారసులయ్యారు...

సత్తుపల్లి నవంబర్ 27 ప్రభాత్ వా

వ్యాయామ ఉపాధ్యాయునిగా పని చేసి దివంగతులైన గాదె ఉమామహేశ్వరరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా తనయులు భారవి, గౌతమ్ లు వారి ఆలివ్ ఫౌండేషన్ ద్వారా సత్తుపల్లి దమ్మపేట మండలాల పరిధిలోని ఇరవై లక్షల రూపాయల విలువైన సేవాకార్యక్రమాలు చేశారు. సత్తుపల్లి లోని రాజీవ్ రోడ్డులో గురువారం ఉమా మహేశ్వరరావు సంస్మరణ కార్యక్రమంలో భాగంగా రూ8 లక్షల50, వేలువిలువగల అంబులెన్స్ ను లయన్స్ క్లబ్ కు అందచేసారు. మండల పరిధిలో గల బుగ్గపాడు తమ గ్రామ ప్రజల కోసం లక్ష50 వేలు రూపాయల విలువగల మహా ప్రస్థానాన్ని ఆ గ్రామ ప్రజలకు అందచేసారు. అలాగే దమ్మపేట మండలం నాగుపల్లి ఉన్నత పాఠశాలకు రూ 10 లక్షల రూపాయల విలువగల సమావేశ మందిరాన్ని నిర్మించి పాఠశాలకు అందచేశారు. ఈ సందర్భంగా సత్తుపల్లిలో ఏర్పాటు సంస్మరణ సమావేశంలో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ రేపాల మదన్ మోహన్ మాట్లాడుతూ తమ తండ్రిసంస్మరణార్థం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా తండ్రి ఆశయాలకు వారసులుగా నిలిచారని ఆలివ్ ఫౌండేషన్ నిర్వాహకులైన గాదె భారవి, సుజాత, గౌతమ్ లకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉమామహేశ్వరరావు భార్య కమల కుమారితో సత్తుపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జి. రవి, రమణ ,చల్లగుళ్ళఅప్పారావు, లయన్స్ క్లబ్ వివిధ హోదాలలో ఉన్న దారా కృష్ణారావు, ఎం. ప్రభాకరరెడ్డి, గండ్ర సోమిరెడ్డి, పెనుగొండ రమేష్, వెల్ది జగన్మోహన రావు, జివి. రమణ, బిల్డర్ బొంతు చిన్న మాధవరావు, రావి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఇన్చార్జిగా మురళి..

## నియామక పత్రం అందజేసిన ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్..

సత్తుపల్లి నవంబర్ 27 ప్రభాత వా

సత్తుపల్లి పట్టణం సింగరేణిలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమావేశం గురువారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ హాజరై సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ యూనియన్ కృషి చేస్తుందని తెలియజేస్తూ ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. సత్తుపల్లిలో యూనియన్ బలోపేతానికి కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సత్తుపల్లి ఇన్చార్జిగా గాదే మురళీ కృష్ణను నియమించి నియామక పత్రాన్ని వైస్ ప్రెసిడెంట్ రజాక్అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో కాంట్రాక్ట్ ఉద్యోగులకు సింగరేణి సంస్థ లాభాలలో మొదటి సంవత్సరం 5000 , రెండవ సంవత్సరం 5,500 రూపాయలు ఇప్పించిన ఘనత ఐఎన్టీయూసీ యూనియన్ అని తెలియజేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులందరూ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమలో నాయకులు తీగల, క్రాంతి కుమార్, రామారావు, బాలాజీ, పోచం శ్రీనివాస్, మల్లారపు కొమరయ్య, కొలుగూరి వెంకటస్వామి , బాజీ , రవిశంకర్ , ఖాజా , చాంద్ , ఐ వి రెడ్డి , శ్రీధర్ , సురేష్ , శ్రీనివాస్ , సందీప్ , దావూద్ , రాము , రాంబాబు , శ్రీధర్, అఫ్రోజ్, పాషా , రాజశేఖర్, కిరణ్ , గోపి , విజయ్ , శుభానీ, వీరబాబు, రాజేష్, ప్రసాద్, సత్యం, ఎస్.కె శుభానీ, ఎల్ శ్రీను లోకేష్, పవన్, కె వెంకటేశ్వరావు, రమేష్, ఇతర ముఖ్య నాయకులు , కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.



# కాలేజీ బస్సును ఢీ కొట్టిన లారీ..

## .పెను ప్రమాదం నుంచి బయటపడ్డ 40 మంది విద్యార్థులు ...

సత్తుపల్లి నవంబర్ 27 ప్రభాత వార్త

విద్యార్థులతో ఇంటికి వెళుతున్నఇంజనీరింగ్ కాలేజీ ప్రవేట్ బస్సును లారీ అతి వేగంగా వచ్చి ఢీ కొట్టిన సంఘటన సత్తుపల్లి పట్టణ శివారు తమ్మిలేరు వంతెన సమీపంలో గురువారం సాయంత్రం జరిగింది. కాలేజీ బస్సు డ్రైవర్ అత్యంత శాఖ శక్యంగా బస్సును లారీ ఢీ కొట్టిన వెంటనే పక్కకు పెట్టటంతో బస్సులో ప్రయాణిస్తున్న 40 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు పెను ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం సత్తుపల్లి మండలం బి గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన విద్యార్థులు కాలేజీ సమయం పూర్తి అయిన తర్వాత సాయంత్రం సత్తుపల్లి వైపుతిరిగి బస్సులో ఇళ్ళకి వెళ్ళటానికి బయలుదేరారు. సత్తుపల్లి సమీప తమ్మిలేరు వంతెన సమీపానికి రాగానే హైదరాబాదు నుంచి కాకినాడ వైపుచాపల మేతతో వెళ్తున్న లారీ, డ్రైవర్ మద్యం మత్తులో అతివేగంగా డ్రైవ్ చేసుకుంటూ ఎదురుగా వస్తున్న ఇంజనీరింగ్ బస్సును ఢీ కొట్టి పక్కనే ఉన్న రైలింగును డి కొని లారీ పల్టీ కొట్టింది. లారీ అతి వేగంగా వస్తున్న తీరును ముందుగానే గమనించిన ఇంజనీరింగ్ ప్రైవేట్ బస్ డ్రైవర్ అతి చాకచక్యంగా బస్సును ఈ ప్రమాదం నుంచి తప్పించి 40 మంది విద్యార్థుల ప్రాణాలను కాపాడగలిగారు. డ్రైవర్ కు స్వల్ప గాయాలు అవటంతో ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ ప్రమాదంపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.






# ఐక్య క్రిస్మస్ సంబరాలకు మట్టా దయానంద్ కు ఆహ్వానం

కల్లూరు, నవంబర్ 27, ప్రభాతవార్త

కల్లూరు లో డిసెంబర్ 9న జరిగే ఐక్య క్రిస్మస్ సంబరాలకు అంతర్జాతీయ సువార్తికులు యంగ్ హోలీ టీం వ్యవస్థాపకులు డాక్టర్ జాన్ వెస్లీ గారు రానున్నారు. ఈ సభలకు సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ లకు ఏఐసీసీ మండల కమిటీ ప్రేమ పూర్వక ఆహ్వానాన్ని అందించడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి క్రిస్మస్ సంబరాలకు వస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రెవ తేళ్ల ఎబినేజర్, ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ దయాకర్, ప్రధాన కార్యదర్శి మోదుగు జాన్ పరంజ్యోతి, ఐక్య క్రిస్మస్ సంబరాల కోశాధికారి ఆదూరి రాజశేఖర్ పాల్గొన్నారు.



# పార్టీ బలాన్ని గ్రామాల్లో మరింత పటిష్టం చేయాలి

దమ్మపేట, నవంబర్ 27 ప్రభాతవార్త:

గ్రామపంచాయతీలలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించాలని ప్రతి గ్రామంలో పార్టీ బలాన్ని మరింత పటిష్ఠం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సూచించారు. గురువారం మండలంలోని గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో మండలవ్యాప్తంగా ఉన్న పరిస్థితులను అంచనా వేసి గ్రామస్థాయి వ్యూహాలపై నాయకులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. గ్రామాలలో రాజకీయ పరమైన సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించేలా సమిష్టిగా పనిచేయాలన్నారు ఇంటింటా తిరిగి ప్రభుత్వ పథకాల వల్ల ప్రజలకు చేరిన ప్రయోజనాలను వివరించాలన్నారు. అభ్యర్థి వ్యక్తిత్వం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతను ప్రజలకు స్పష్టంగా చెప్పాలన్నారు. ఎన్నికల నిబంధనలు ప్రచార విధానాలు బూత్ స్థాయి బాధ్యతలపై ప్రత్యేకంగా చర్చించారు. ప్రతి గ్రామంలో బూత్ కమిటీలు మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నాయకులు ఏకమై పని చేస్తే ఉత్తమ ఫలితాలు సాధిస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నన్ను గెలిపించండి... గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా..!

### మూటాపురం పిఏసిఎస్ సొసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ళ కృష్ణారావు హామీ

*నేలకొండపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త :*

మూటాపురం గ్రామ సర్పంచ్ గా తనను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని మూటాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మాజీ డైరెక్టర్ రావెళ్ళ కృష్ణారావు వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రకటించిన నేపథ్యంలో మూటాపురం జనరల్ స్థానంగా కేటాయించబడింది. దీంతో ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లోని మూటాపురం గ్రామం కు చెందిన కాంగ్రెస్ నాయకుడు, ఆ గ్రామ పిఏసిఎస్ సొసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ళ కృష్ణారావు ప్రకటించిన ఎన్నికల హామీలు సామాజిక మాధ్యమంలో హల్ చల్ చేస్తున్నాయి. గురువారం సామాజిక మాధ్యమాల ద్వారా ఆయన మేనిఫెస్టో విడుదల చేశారు.



గ్రామ సర్పంచ్ గా తనను గెలిపిస్తే ఐదేళ్ల పాటు గ్రామంలో అందరి ఇంటి, నీటి పన్నులు తానే చెల్లిస్తానని చెప్పారు. వీరన్నస్వామి ఆలయానికి ఎకరం పొలం విరాళంగా ఇస్తానని ఆయన ప్రకటనలు చెప్పారు. ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేస్తానని, ప్రతీ దేవాలయానికి ఉత్సవాల కోసం రూ.50 వేలు అందిస్తానని, విజేతలుగా నిలిచే విద్యార్థులకు బహుమతులు, బాగా చదివే వారికి సైకిళ్లు ఉచితంగా పంపిణీ చేస్తానన్నారు. అయ్యప్ప మాలధారులకు నిత్యాన్నదానం, ప్రతీ దసరాకు 100 మందికి వస్త్రాలు, 10 మంది పేద మహిళలకు కుట్టుమెషీన్లు అందిస్తానన ఆయన ప్రకటించారు. ఇంటింటికీ ఉచిత మినరల్ వాటర్ సరఫరా చేస్తానని, పెళ్లిళ్లు, జాతరలకు అవసరమైన డీజే, మైక్ లను సమకూరుస్తానని చెప్పారు. మృతదేహాల కోసం ఫ్రీజర్ను ఉచితంగా అందిస్తానని, శ్మశానానికి తీసుకెళ్లేలా వైకుంఠ రథం ఏర్పాటు చేస్తానని ఆయన ప్రకటించారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన నేపథ్యంలో మూటాపురం పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ రావెళ్ళ కృష్ణారావు చేసిన ఎన్నికల హామీలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం కావడంతో ఆగ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధిక స్థానాల్లో విజయం సాధించాలి

### మండల టిడిపి అధ్యక్షుడు ఆరేకట్ల కొండలరావు పిలుపు

*నేలకొండపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త:*

స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధిక స్థానాల్లో విజయం సాధించాలని నేలకొండపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆరేకట్ల కొండలరావు పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. గురువారం నేలకొండపల్లి నందు మండతెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశములో ఆరేకట్ల కొండలరావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వార్డు కానీ, సర్పంచ్ పదవికి అవకాశం ఉన్నచోట కానీ అవసరం మేరకు టిడిపితో కలిసి వచ్చే పార్టీలతో కలిసి వచ్చే రాజకీయ పార్టీల వ్యక్తులతో మంచి వ్యక్తులను గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఎన్నుకోవటానికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఆయన దిశా నిర్దేశ చేశారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, ఏఎంసీ మాజీ చైర్మన్ సూరపనేని రామకృష్ణ, టిడిపి రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు నూక హనుమంతరావు, గోగినేని వెంకట సీతారామారావు, తీగ వెంకటేశ్వర్లు, అక్కినేని నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, వంకాయలపాటి పద్మ, పచ్చ సీతారామయ్య, బండారు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల దినోత్సవంను ఘనంగా నిర్వహించాలి

### టిడి జేపిసి చైర్మన్ పీ.వీ. చలమయ్య పిలుపు

*నేలకొండపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త:*

దివ్యాంగుల దినోత్సవంను ఘనంగా నిర్వహించాలని టీడీ.జేఏసీ చైర్మన్ పీ.వీ.చలమయ్య పిలుపు నిచ్చారు. గురువారం నేలకొండపల్లి నందు టీడీ



జేఏసీ సంఘ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పి.వి. చలమయ్య మాట్లాడుతూ వచ్చే నెల డిసెంబర్ 3 న జరిగే ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పలు కార్యాక్రమాలు చేపట్టాలని ఆయన చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలలో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ఆయన కోరారు. కాంగ్రెస్ మేనిఫెస్టో లో దివ్యాంగులకు ఇచ్చిన హామీని అమలు చేయకపోవటం బాధాకరమని ఆయన చెప్పారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు దివ్యాంగులు పోటీ చేసిన చోట ఇతరులు పోటీ చేయకుండా చూడాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు నాగేశ్వరరావు, వీరన్న, పుల్లయ్య, రమాదేవి. అనిత, వర్ష, నాగలక్ష్మి ్ర, వేణు, మురళీధర్, సురేష్. బ్రహ్మయ్య, కోటేశ్వరరావు.

## పాలేరులో అత్యధిక సర్పంచ్ స్థానాలు మనవే..

### ఆత్మీయ సమ్మేళనంలో బిఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డి.

*తిరుమలాయపాలెం, నవంబర్ 27(ప్రభాత వార్త)*

పాలేరులో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే అత్యధిక గ్రామపంచాయతీలు స్థానాలు మనమే కైవసం చేసుకుంతామని బిఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామంలో గురువారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాషబోయిన



వీరన్న ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే, పాలేరు నియోజకవర్గంలో అధికార పార్టీ కంటే బిఆర్ఎస్ పార్టీయే ఎక్కువ సర్పంచ్ స్థానాలు కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇదే ఉత్సాహంతో ప్రతి ఒక్కరూ పని చేయాలని ఆయన తెలిపారు. అనంతరం ఇటీవల కాలంలో అధికార పార్టీ నేతల వేధింపులు తాళలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు, సోషల్ మీడియా అధ్యక్షులు (బానోతు రవి) ఆర్మీ రవి ను సుద్ధవాగు తండాలో తన నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఆయనను శాలువతో సత్కరించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.






## పంచాయతీ ఎన్నికల్లో సిపిఐ పోటీ చేస్తుంది

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ వెల్లడి

*నేలకొండపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సిపిఐ పోటీ చేస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి లోని కర్నాటి కృష్ణయ్య భవన్ నందు సిపిఐ మండల కార్యవర్గ



సమావేశం సిపిఐ మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కర్నాటి భానుప్రసాద్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సిపిఐ ఐదు గ్రామ పంచాయతీలలో పోటీ చేస్తుందని ఆయన చెప్పారు. భైరవునిపల్లి, అజయ్ తండా, సదాశివపురం, కొత్త కొత్తూరు, తిరుమలాపురం గ్రామాలలో సిపిఐ పోటీలో ఉంటుందని చెప్పారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్య పై పోరాటం చేసే పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, మండల సహాయ కార్యదర్శి మాలోతు అయోధ్య, కార్యవర్గ సభ్యులు పాలపాటి అశోక్, అనంతు పుల్లయ్య, చావా గణపతి రావు, మేకల పుల్లయ్య, చిర్ర ప్రసాద్, రంజిత్, వల్లాల కృష్ణ పాల్గొన్నారు.

## జూపెడ సర్పంచ్ గా విజయం నల్లేరు పై నడకే:బిఆర్ఎస్ నాయకులు నిమ్మల నరసింహారెడ్డి.

### పార్టీ క్యాడర్,గ్రామస్తుల అభీష్టం మేరకు ఎన్నికల్లో పోటీ చేస్తాతి

*రుమలాయపాలె, నవంబర్ 27(ప్రభాత వార్త)*

గ్రామపంచాయతీ ఎన్నికల్లో తిరుమలాయపాలెం మండలంలోని జూపెడ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ మద్దతుతో బరిలో నిలిచి భారీ మెజారిటీతో గెలుపొందుతానని నిమ్మల నరసింహారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూపెడ గ్రామంలోని పటిష్టమైన బిఆర్ఎస్ పార్టీ క్యాడర్, గ్రామస్తులు, శ్రేయోభిలాషుల అభీష్టం మేరకు సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని వెల్లడించారు. గ్రామస్థుల ఆదరణతో గత ముప్పై ఏళ్లుగా తమ కుటుంబ సభ్యులు ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగుతున్నారని చెప్పారు. గ్రామ అభివృద్ధి విషయంలో గత ముప్పై ఏళ్లలో తమ కుటుంబం ఏనాడు రాజీ పడింది లేదని గుర్తు చేశారు. పంచాయతీ ఎన్నికల్లో గ్రామస్తుల సంపూర్ణ సహకారం, మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆశీస్సులతో విజయ బావుటా ఎగురవేస్తానని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ హయాంలో తెలంగాణ తొలి సిఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన రైతు బంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి ్ర, రుణమాఫీ, ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలు, గ్రామాల్లో చేపట్టిన వైకుంఠధామం



నిర్మాణం, పంచాయితి ట్రాక్టర్, ట్యాంకర్, హరితహారం, పల్లె ప్రకృతి వనం వంటి అభివృద్ధి కార్యక్రమాలు తనకు అదనపు బలమన్నారు. గ్రామంలోని పది వార్డులలో మొత్తం 1274 మంది ఓటర్లు ఉన్నారని, పంచాయతీ ఎన్నికల్లో పొత్తులో భాగంగా కలిసి వచ్చే కామ్రేడ్ లతో ముందుకెళ్తామని, గెలిచిన అనంతరం అభివృద్ధికి పర్యాయ పదంగా జూపెడ గ్రామాన్ని అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని తెలియజేశారు.

# తొలి రోజు 148 నామినేషన్లు దాఖలు

## వ్యూహాలు ప్రతి వ్యూహాలలో రాజకీయ పార్టీలు బిజీ బిజీ

## డమ్మీ అభ్యర్థులను దింపేందుకు రంగం సిద్ధం




ఖమ్మం నవంబర్ 27, ప్రభాతవార్త: ఖమ్మం జిల్లాలో తొలి విడుత జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు మొదటి రోజు నామినేషన్లు 148 నామినేషన్లు దాఖలు అయ్యాయి. వీటిల్లో సర్పంచ్ స్థానాలకు 99 నామినేషన్లు దాఖలు కాగా, వార్డు స్థానాలకు 49 నామినేషన్లు కలుపుకొని మొత్తం 148 నామినేషన్లు దాఖలు అయ్యాయి. మొదటి విడత ఎన్నికలు కొణిజర్ల, రఘునాథపాలెం, వైరా, బోనకల్లు, చింతకాని, ఎర్రుపాలెం, మధిర మండలాల్లో 192 గ్రామపంచాయతీలకు అదే విధంగా1740 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. వీటికి నామినేషన్ల గరువు మూడు రోజులు ఎలక్షన్ కమిషన్ విధించగా తొలి రోజు నామమాత్రంగా నామినేషన్లు దాఖలు అయ్యాయి. నేడు రేపు రెండు రోజులు నామినేషన్లు వేసేందుకు తుది గడువు ఉంది. అనంతరం నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ, అనంతరం పోటీల్లో ఉన్న అభ్యర్థుల జాబితాను ప్రకటించనున్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఈ ఎన్నికలు గ్రామాలలో ప్రతిష్టాత్మకంగా కొనసాగనున్నాయి. ఇప్పటికే రిజర్వేషన్ల ప్రక్రియ ముగించుకుని నామినేషన్ల ఘట్టానికి ప్రారంభమై ఎన్నికల ప్రక్రియ మరింత వేగం పుంజుకుంది.

రెండవ విడుదల కామేపల్లి , ఖమ్మం రూరల్, కూసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి , తిరుమలాయపాలెం మండల పరిధిలోని మొత్తం 183 సర్పంచ్ స్థానాలకు,1686 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. మూడో విడతలో ఏన్కూరు, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, వెంసూరు, తల్లాడ ,సింగరేణి మండలాలలో మొత్తం 191 సర్పంచ్ స్థానాలకు, అదేవిధంగా 1742 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అధికారాంతరంగం అన్ని చర్యలు చేపట్టారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా క్షేత్రస్థాయిలో అన్ని అంశాలను పరిశీలించి ఎన్నికలు విజయవంతంగా ముగించేందుకు అధికార యంత్రం ముందస్తు వ్యూహాన్ని పన్నింది. ప్రజలు స్వచ్ఛందంగా ఎటువంటి గొడవలకు తావు లేకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నామినేషన్ల ప్రక్రియ కొనసాగడంతో సమర్థవంతమైన అభ్యర్థులను రంగంలోకి తెలిపేందుకు వివిధ రాజకీయ పార్టీలు కసరత్తు చేపట్టాయి. డమ్మీ క్యాండిడేట్లను రంగంలోకి దించి తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఒకే పేరుతో ఉన్న అభ్యర్థులను కొన్ని పార్టీలు రంగంలోకి దింపటం విశేషం. ఎలాగైనా సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకునేందుకు ప్రధాన పార్టీలు రంగంలోకి దిగాయి. డబ్బు మద్యం ఇతర ప్రలోభాలను ముందు వరుసలో పెట్టి అభివృద్ధి మంత్రంగా ప్రచారాన్ని ముమ్మరం చేయనున్నారు.

# కాంగ్రెస్ తీరు మారకపోతే కేసీఆర్ గతే పడుతుంది

## ఖమ్మం రైతు దీక్షలో బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి

ఖమ్మం, నవంబర్ 26, ప్రభాతవార్త



రాష్ట్రంలో అన్నం పెట్టే రైతన్న ఆవేదనలో కూరుకు పోతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తూ కాలం గడుపుతోందని భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వద్ద బీజేపీ , కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన రైతు దీక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సాక్షి గా ప్రమాణం చేసిన పాలకులు, నేడు రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి పక్షపాత వైఖరిని అవలంబిస్తున్నారని ఆయన మండిపడ్డారు. బాబాసాహెబ్ ఆశయాలకు విరుద్ధంగా పాలన సాగిస్తూ, రైతుల ను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తప్పు చేస్తూ పతనానికి బాటలు వేసుకుంటోందని, రైతుల జోలికొస్తే కాంగ్రెస్ పార్టీకి కూడా కేసీఆర్ గతే పడుతుందని ఆయన జోస్యం చెప్పారు.వ్యవసాయ రంగానికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా నిలుస్తోందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటూ కేంద్రంపై నిందలు వేస్తోందని కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదే వరావు, పుల్లయ్య, వెంకట్, కిరణ్, వీరస్వామి, వెంకట నారాయణ, రాములు, గోపి, బాలకృష్ణ, రమేష్ గుప్తా, ప్రసాద్, సుబ్బారావు, చింతకాని రామారావు, భద్రం, కృష్ణ, నాయకులు సన్నీ ఉదయ్ ప్రతాప్, మండడపు సుబ్బారావు, చిలివేరి రమేష్, నున్నా రవి కుమార్, నాయుడు రాఘవరావు, గుత్తా వెంకటేశ్వర్లు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, రవి రాథోడ్,పెరుమాళ్ళ విజయ రాజు, ఆర్‌విఎస్ యాదవ్ పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలి

## ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలి : ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైమ్, నవంబర్ 27 ప్రభాతవార్త:



జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ తరఫున కట్టుదిట్టమైన చర్యలను చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనను విడుదల చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ 22 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు,06 స్టాటిక్ సర్వేలయన్స్ బృందాలు,06 అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులను,04 అంతర్ జిల్లా చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎఫ్ఎస్టి (ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్),ఎస్ఎస్టి (స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్), చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బందికి కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు. డ్యూటీ పాస్‌పోర్ట్ అందుకున్న వెంటనే, ఎఫ్ఎస్టి,ఎస్ఎస్టి సిబ్బంది సంబంధిత ఇన్చార్జ్ అధికారిని సంప్రదించి,వారి మొబైల్ నంబర్‌ను తీసుకొని వారితో సమన్వయం పాటించాలని సూచించారు. తప్పనిసరిగా మండల ప్రధాన కార్యాలయంలోనే ఉండాలని,రిలీవర్ వచ్చే వరకు డ్యూటీ స్థలాన్ని విడిచి వెళ్లకూడదని తెలిపారు.తనిఖీ సమయంలో ఆపబడిన ప్రతి వాహనాన్ని సమయం,వాహనం నంబర్,ప్రయాణ ఉద్దేశం మరియు తీసుకున్న చర్యతో సహా రిజిస్టర్‌లో సరిగ్గా నమోదు చేయాలని అన్నారు. ఏదైనా నగదు, మద్యం, బహుమతులు, బంగారం లేదా అనుమానాస్పద వస్తువులు దొరికితే వాటికి కాపలాగా ఉండి ఇన్చార్జ్ బృందానికి సహాయం చేస్తూ వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్‌కు ఎస్కార్ట్ చేసి,ఎటువంటి ఆలస్యం లేకుండా ఎస్‌హెచ్ఓ/సిఐ/డిఎస్‌పికి తెలియజేయాలని తెలిపారు. తనిఖీ మరియు స్వాధీనం చేసే సమయంలో మొబైల్ వీడియో రికార్డింగ్ ఉండేలా చూసుకోవాలన్నారు. తద్వారా పారదర్శకతను నిర్ధారించి,ఆరోపణలను నివారించవచ్చని తెలియజేశారు. ఎలాంటి రాజకీయ పార్టీ కార్యకర్తలు ఓటర్లను ప్రభావితం చేయకుండా చూసుకోవాలన్నారు. అలా కనిపిస్తే ఇన్చార్జ్ సూచనల మేరకు ఎన్నికల నిబంధనల ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల తనిఖీ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అన్ని విభాగాల అధికారులతో సమన్వయం పాటిస్తూ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ అధికారులు, సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వర్తించాలని కోరారు.

# న్యూఇరా జాన్సన్ కిడ్స్‌లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్






ఖమ్మం విద్యా విభాగం, ప్రభాతవార్త, నవంబర్ 27

స్థానిక న్యూ ఇరా జాన్సన్ కిడ్స్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్‌ను గురువారం ఘనంగా నిర్వహించారు. రెండు రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు రకరకాల ఆరోగ్యకరమైన వంటకాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. దీనివల్ల వ్యాధులు దరిచేరవన్నారు. రెండవ రోజు జరిగిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ భూమేశ్వరరావు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సహజ సిద్ధమైన ఆహార పదార్థాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ,రోజురోజుకు పెరుగుతున్న ఊబకాయ గ్రస్తులు.మన ఆరోగ్యం..మన చేతుల్లోనే..

**ఏన్కూరు,నవంబర్ 27, ప్రభాత వార్త**

:నిత్యజీవితంలో ప్రతి ఐదు మందిలో ఇద్దరు వ్యక్తులు ఊబకాయంతో బాధవ డుతూ ఆరోగ్యాన్ని గుల్ల చేసుకుంటున్నారు.ఊబకాయం రుగ్మతగా భావిం చి సమాజంలో కొంతమంది హేళనకు గురవుతున్నారు.దీంతో ఊబ కాయం ఉన్న వ్యక్తులు మానసికంగా కుంగు బాటుకు గురవుతున్నారు.సరైన ఆహార నియమాలను పాటించుకోవడంతో ఊబకాయాన్ని ఎదుర్కొంటున్నారు.ఆహా ర నియమాలను పాటించడంలో సరైన సమయంలో..సరైన నిర్ణయాలు తీసు కోకపోవడంతో ఊబకాయానికి గురై మానసిక ఒత్తిడి గురవుతున్నారు.ఒత్తి డినే తట్టుకోలేక కొంతమంది ఇబ్బందులకు గురవుతున్నారని.ఇటువంటి వి ధానాలకు స్వస్తి పలకాలంటే నిత్య జీవితంలో ఆహార అలవాట్లను మార్పు చేసుకోవడమే ఉత్తమమని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భూక్యా రాములు అంటున్నారు.వివరాలు ఇలా..నిత్య జీవితంలో వట్టిపీడిస్తున్న రుగ్మతలలో ప్రధానమైనది ఊబకాయంగా పలువురు భావిస్తున్నారు.ఆహార అలవాట్లను విపరీతంగా పెంచుకోవడముతో..శరీరంలో క్యాలరీల శాతం ఎక్కువై ఊబకాయానికి గు రవుతున్నారు.దీంతో పాటు బయట ఆహారానికే అలవాటు పడడంతో ఊ బకాయం పెరిగిపోతుంది.దీంతో కూర్చున్న వ్యక్తి పైకి లేవలేక పోతున్నారు.స మాజంలో ఊబకాయా



న్ని ఒక హేళనగా చూస్తుండడంతో పలువురు మాన సిక ఒత్తిళ్లకు గురవుతున్నారు.మన పూర్వీకులు పాటించిన పద్ధతులను పా టించకపోవడంతో ఊబకాయగ్రస్తులు విపరీతంగా పెరిగిపోతున్నారు.పూర్వి కులు కష్టించి పనిచేయడంతో ఊబకాయానికి దూరంగా ఉండే వారని పెద్దలు చెబుతున్నారు.ఆహారపు అలవాటలను సైతం పెద్దలు క్రమ పద్ధతిలో పాటిం చడంతో ఆరోగ్యంగా ఉండి..ఆయు ప్రమాణాలను పెంచుకునే వారిని తెలు స్తోంది.ప్రస్తుత సమాజంలో ఇబ్బడి..ముబ్బడిగా ఆహారపు అలవాట్లను విప రీతంగా పెంచుకోవడంతో ఊబకాయ వ్యాధిగ్రస్తులు విపరీతంగా పెరిగిపోతు న్నారు.ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి కింద కూర్చుని తిన్న సంఘ టనలు లేకుండా పోయాయి.డైనింగ్ టేబుల్ లకు అలవాటు పడి కుర్చీలలో కూర్చుని ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఊబకాయానికి లోనవుతున్నారు. అదే విధముగా మహిళలు సైతం ఇంటి ముందర చెత్తాచెదారాలను తొలగిం చడానికి పెద్దపెద్ద కట్టెలతో కూడిన చీపురులను వినియోగించడంతో శారీరక శ్రమ లేకుండా పోతుంది.దీని కారణంగా క్యాలరీల శాతం ఎక్కువ అయ్యే ప రిస్థితులు మొందుగా ఉన్నాయని పలువురు భావిస్తున్నారు.ప్రతి నిత్యం శా రీరక శ్రమను అలవర్చుకొని ఆహారపు నియమాలను క్రమపద్ధతిలో పాటిస్తే ఊబకాయాన్ని దూరంగా పెట్టవచ్చని నిపుణుల ు అంటున్నారు.ఊబకాయం నియంత్రణ మన చేతుల్లోనే..డాక్టర్.భూక్యా రాములు.ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి.సమ సమాజంలో ప్రతి ఒక్కరూ ఏదో విధంగా రుగ్మతలకు గురై మానసిక ఆం దోళనలతో సతమతమవుతున్నారు.దీనంతటికీ ఒత్తిడి కారణమని..తనవా దన.ఆహారపు అలవాట్లతోనే ఒత్తిడిని జయించవచ్చు.దీంతో గుండె జబ్బు లు..ఊబకాయం లాంటి వ్యాధులకు దూరంగా ఉండవచ్చు..ప్రధానంగా ఆ హారపు అలవాట్లను మార్చుకొని..యోగా లాంటి కార్యక్రమాలను దైనందిత జీవితంలో అలవాటు చేసుకుంటే రుగ్మతలకు దూరంగా ఉండవచ్చు.రోజులో ఉదయం ఒక గంట..సాయంత్రం ఒక గంట యోగా కార్యక్రమాలను నిర్వహిం చే అలవాటును ప్రతి ఒక్కరూ.. రోజువారి కార్య క్రమాలలో భాగం చేసుకోవా లని ఆయన సూచించారు.మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని ఆయన అన్నారు.

## జాతీయ స్థాయి పోటీల్లో ఆదర్శ విద్యార్థుల ప్రతి భ వెయిట్ లిఫ్టింగ్ లో గోల్డ్ మెడల్



**కారేపల్లి నవంబర్ 27 ప్రభాతవార్త**

ఆదర్శ పాఠశాలలకు సంబంధించి జాతీయ స్థాయిలో జరిగిన పోటీల్లో కారేపల్లి ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు నాలుగు బంగారు ఐదు రజిత ఒక కాంస్య పథకం సాధించారు. ఇటీవల హైదరాబాదులో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో ఆదర్శ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని బి పల్లవి ఇంటర్ సిఇసి రెండవ సంవత్సరం విద్యార్థి ఉదయ్ కిరణ్ గోల్డ్ మెడల్ సాధించారు. అదేవిధంగా మహారాష్ట్రలో జరిగిన ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాఠశాలకు చెందిన బి పల్లవి ఉదయ్ కిరణ్ లకు గోల్డ్ మెడల్ సాత్విక యశస్విని అమూల్య ప్రియ నిఖిత ఎం భరత్ లకు రజిత పథకం సాధించగా బి విగ్నేష్ కు కానిస్టేబుల్ లభించింది. ఎస్ జి ఎఫ్ పోటీలలో మెడల్స్ సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ ఇలియాట్ ప్రేమ్ కుమార్ అధ్యాపక సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణిస్తే జాతీయస్థాయిలో గుర్తింపు రావడమే కాకుండా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. మానసిక ప్రశాంతతకు క్రీడలు దోహదం చేస్తాయని సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులకు సహకారం అందించిన అధ్యాపక సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## అత్యధిక పంచాయితీలను గెలుచుకోవాలి

**కామేపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త:**

పంచాయితీ ఎన్నికలలో అత్యధిక పంచా యతీలను గెలిపించేందుకు బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు శక్తివంచన లేకుం డా కృషి చేయాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ పిలుపు నిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల కు సమయాత్తం లో కామేపల్లి మండలం లోని ముఖ్య నాయకులతో గురువారం కొత్త లింగాలలో నిర్వహించిన సమావేశం లో ఆమె పాల్గొని ప్రసంగించారు.ఎన్నికల కార్యాచరణ పై దిశా నిర్దేశం చేశారు.బీ ఆర్ఎస్ పార్టీ తరవున బరిలో నిలిచే సర్పంచ్ అభ్యర్థులను వార్డు మెంబర్లను గెలిపించి సత్తాను చాటి చెప్పాలని కోరా రు.ఈ సమావేశంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య,మండల ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు, సామ మోహన్ రెడ్డి,వడియాల కృష్ణారెడ్డి, కాట్రాల రాంబాబు,మూడు కృష్ణ ప్రసాద్, బోడేపూడి వీర ప్రతాప్,బట్టు శంకర్ నా యక్ ,అజ్మీరా రాజు,కొనకంచి శంకర్ రావు



,నునావత్ సూర్య,శెట్టి శ్రీనివాస్ రావు, కన్నమాల రాంబాబు,ముత్తిబోయిన రా మ్మూర్తి, జల్లి రాములు,మేదర శ్రీనివాస రావు,కన్నమాల వెంకన్న,గంట సంపత్, బియ్యని వినయ్,కురం సుధాకర్, షేక్ పాషా,ముప్పల రాము,శెట్టి సంతోష్ రా వు,అంగడాల అనంతరములు,జర్పల మోతిలాల్ పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో

**కారేపల్లి నవంబర్ 27 ప్రభాతవార్త**



పంచాయతీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ నిర్వహించే పోలింగ్ కేంద్రాలను గురువారం ఎంపీడీవో శ్రీనివాసరావు సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్తు నేటి సరఫరా ఉండేలా చూడాలని కార్యదర్శులను ఆదేశించారు.భాగ్యనగర్ తండ గ్రామపంచాయతీలో నామినేషన్ రిసీవింగ్ సెంటర్. పోలింగ్ స్టేషన్స్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో విద్యుత్ సదుపాయం, నీరు, తదితర వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పెండ్ర అనిల్ కుమార్, పాఠశాల యాజమాన్యం, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**కారేపల్లి నవంబర్ 27 ప్రభాతవార్త**

ఆదర్శ పాఠశాలలకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీల్లో కారేపల్లి ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇరువురు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీల్లో 2 బంగారు ఐదు రజిత ఒక కాంస్య పథకం సాధించారు. హైదరాబాదులో జరిగిన వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో ఆదర్శ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని బి పల్లవి ఇంటర్ సిఇసి రెండవ సంవత్సరం విద్యార్థిఉదయ్ కిరణ్ గోల్డ్ మెడల్ సాధించారు. ఇరువురు మహారాష్ట్రలో జరిగే జాతీయ పోటీలో ఉన్నారు రాష్ట్రస్థాయి పోటీల్లో పాఠశాలకు చెందిన బి పల్లవి ఉదయ్ కిరణ్ లకు గోల్డ్ మెడల్ సాత్విక యశస్విని అమూల్య ప్రియ నిఖిత ఎం భరత్ లకు రజిత పథకం సాధించగా బి విగ్నేష్ కు కానిస్టేబుల్ లభించింది. ఎస్ జి ఎఫ్ పోటీలలో మెడల్స్ సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ ఇలియాట్ ప్రేమ్



కుమార్ అధ్యాపక సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణిస్తే జాతీయస్థాయిలో గుర్తింపు రావడమే కాకుండా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. మానసిక ప్రశాంతతకు క్రీడలు దోహదం చేస్తాయని సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులకు సహకారం అందించిన అధ్యాపక సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## గురప్ప మృతదేహానికి నివాళుల ర్పించిన గోపాల్ రెడ్డి



**కామేపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో మృతి చెందిన దేవేండ్ల గురప్ప మృతదే హానికి తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిష న్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి,మం డల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసిం హారెడ్డి,మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి జగన్నా థ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివ య్య,షేక్ ఫత్తే మహమ్మద్,దేవుండ్ల రామ కృష్ణ గురువారం పూలమాలవేసి నివా ళులర్పించారు.గురప్ప కుటుంబ సభ్యుల ను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలో త్ భావుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి లో మందుల షాపులు తనిఖీ

**కామేపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన కామేపల్లి లో ఖమ్మం డ్రగ్ ఇన్స్పెక్టర్ మందుల



షాపులను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు మందుల షాపుల లో మందులను తనిఖీ చేసి వివరాలు సేకరించారు.యాంటీబయాటిక్ మందులు అధికంగా అమ్మకూడదని ఆదేశించారు.తనిఖీలో ఖమ్మం రూరల్ ఇన్స్పెక్టర్ దేవేందర్ రెడ్డి,అర్బన్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని పలు గ్రామా లలో మందుల షాపులను వారు తనిఖీ చేశారు.

## భద్రాద్రి రామయ్య సేవలో బొర్రెడ్డి అయోధ్య రెడ్డి

భద్రాచలం కల్చరల్ ప్రభాత వార్త :

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని గురువారం రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ బొర్రెడ్డి అయోధ్య రెడ్డి దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు



దేవస్థాన కార్యనిర్వహణాధికారి కే. దామోదర్ రావు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా అయోధ్య రెడ్డి ధ్వజ పీఠాన్ని దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజల అనంతరం దేవస్థానం ఆవరణంలో గల శ్రీ లక్ష్మీ ్మ తాయారు అమ్మ వారిని దర్శించుకున్నారు. వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేయగా... కార్యనిర్వహణాధికారి దామోదర్ రావు స్వామివారి శాలువాతో సత్కరించి శ్రీ స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

## భద్రాచలంలో నామినేషన్ల పర్వం ప్రారంభం మొదటి రోజు

### రెండు సర్పంచ్, 12 వార్డ్ మెంబర్ నామినేషన్ లు దాఖలు

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :

భద్రాచలంలో మొదటి విడత పంచాయతీ ఎన్నికలకునామినేషన్ పర్వం ప్రారంభమైంది. మొదటి రోజు సర్పంచ్ స్థానానికి ఇరువురు అభ్యర్థులు





నామినేషన్ కు దాఖలు చేయగా.. వార్డు మెంబర్ గా పోటీ చేసేందుకు 20 వార్డులకు గాను మొత్తం 12 మంది నామినేషన్లను దాఖలు చేశారు. కాగా ఈ ప్రక్రియకు మరో 48 గంటలు మాత్రమే గడువు ఉండడంతో అధిక సంఖ్యలో నామినేషన్లు దాఖలయే అవకాశం ఉందని ఎన్నికల అధికారులు అంచనా వేస్తున్నారు. భద్రాచలం ఎన్నికల అధికారిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.శ్రీనివాసరావు వ్యవహరిస్తున్నారు. నామినేషన్ వేయడానికి వచ్చే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన గల ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముఖ్య కార్యనిర్వాహణాధికారిని బి. నాగలక్ష్మి ్మ సందర్శించారు. ఈ సందర్భంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు విషయంలో పలు సూచనలు చేశారు.

## కలెక్టర్, ఎమ్మెల్యేల హామీతో దీక్ష విరమణ

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 27 (ప్రభాతవార్త):

జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే హామీతో 10రోజులుగా సిపిఐ ఆధ్వర్యంలో పేదలు చేస్తున్న దీక్షను గురువారం విరమించారు. ఇళ్ళను



నిర్దాక్షి ణ్యంగా కూల్చేసిన చర్యకు నిరసనగా చేస్తున్న దీక్షకు స్పందిస్తూ తహశీల్దార్ ఇళ్ల స్థలాలు, పట్టాలు, ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేస్తామని హామీ ఇవ్వగా గురువారం కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే నష్టపోయిన పేద ప్రజలకు అర్హులైన వారికి ఇల్లు కేటాయిస్తామని చెప్పిన క్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, నరాటి ప్రసాద్, సయ్యద్ సలీమ్‌లు దీక్షలో ఉన్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపచేశారు. పేద ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తారని ఆశిస్తున్నామని, నష్టపోయిన వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని, హామీలు నెరవేర్చకపోతే మరలా నిరసన దీక్షకు సిద్ధం అని నాయకులు పేర్కొన్నారు.

## ప్రతీ వాహనంను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

### ఎంపీడీవో యం. యర్రయ్య వెల్లడి

### జిల్లా సరిహద్దు వద్ద చెక్ పోస్ట్ లో తనిఖీలు

నేలకొండపల్లి, నవంబర్ 27 (ప్రభాతవార్త):

ప్రతీ వాహనంను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని నేలకొండపల్లి ఎంపీడీవో, మండల కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారి యం.యర్రయ్య వెల్లడించారు. జిల్లా సరిహద్దు గ్రామమైన పైనంపల్లి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్ పోస్ట్ సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో యం. యర్రయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మద్యం. డబ్బు. ఇతరత్రా వస్తువులు అక్రమంగా రవాణా చేయకుండా చూడాలని ఆదేశించారు ఎంతటి వారి వాహనం అయినా సరే తనిఖీ చేయాల్సిందేన్నారు. విధుల పట్ల నిర్లక్ష ్యంగా వ్యవహరిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన చెప్పారు. ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని ఆయన చెప్పారు. ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తే చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో టీడీజేపీసీ చైర్మన్ కు తీవ్ర గాయాలు

నేలకొండపల్లి, నవంబర్ 27 (ప్రభాతవార్త):



రోడ్డు ప్రమాదంలో టీడీ జేపీసీ చైర్మన్ పి.వి.చలమయ్యకు తీవ్ర గాయాలైయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రం లో గురువారం జరిగిన సంఘం సమావేశంలో పాల్గొని తిరిగి పైనంపల్లి గ్రామం లోని తన ఇంటికి వెళ్తుండగా స్థానిక పెట్రోల్ బంక్ వద్ద బైక్ నుంచి దిగుతుండగా ప్రమాదవశాత్తు కిందపడటంతో తీవ్ర గాయాలైయ్యాయి. సహచర సంఘం నాయకులు స్థానిక ప్రభుత్వ హస్పిటల్ కు తరలించి ప్రథమ చికిత్స చేయించారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ టీడీజేపీసీ చైర్మన్ చలమయ్యను పలువురు సంఘం నాయకులు పరామర్శించారు. త్వరగా, కోలుకోవాలని వారు ఆకాంక్షి ంచారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

దుమ్ముగూడెంనవంబర్ 27 (ప్రభాతవార్త):

. నిరుపేద కుటుంబంలో అనారోగ్యం పాలై చికిత్స కూడా చేయించుకోలేని ఆర్థిక పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలకు దుమ్ముగూడెం మండలం గౌరవరం గ్రామంలో స్థాపించబడిన బ్యూటిఫుల్ లైఫ్ అసోసియేషన్ ఒక నిరుపేద కుటుంబానికి గురువారం చిరు ఆర్థిక సహాయాన్ని అందించారు ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం పెద్ద రామాపురం



గ్రామానికి చెందిన నాగుల్ మీర అనే నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి అనారోగ్యానికి గురై చికిత్స కూడా చేయించలేని పరిస్థితిలో ఉండగా బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ ప్రతినిధులను సంప్రదించగా అతని కి ఆ సంస్థ 2000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించింది ఈ సందర్భంగా ఆ సంస్థ ఉపాధ్యక్షుడు కనితి రాజు మాట్లాడుతూ నిరుపేద కుటుంబమైన నాగుల్మేరా కుటుంబాన్ని దాతలు ఆదుకోవాలని 7702422183 నెంబర్ కు సహాయం అందించాలనిఆయన విజ్ఞప్తి చేశారు

## దుమ్ముగూడెంలో నామినేషన్లు షురూ

దుమ్ముగూడెం.నవంబర్ 27 (ప్రభాతవార్త):

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గురువారం దుమ్ముగూడెం మండలంలోని నామినేషన్ల పర్వం కొనసాగింది మండల పరిధిలోని 37 గ్రామ పంచాయతీలు ఉండగా మొదటి రోజు నామినేషన్ల దాఖల్లో భాగంగా 10 పంచాయతీలలో సర్పంచుల కు గాను 11 నామినేషన్లు దాఖలు అయ్యాయి అలాగే వార్డులకు 8 నామినేషన్లు దాఖలు అయ్యాయి శుక్ర శనివారం రెండు రోజులపాటు నామినేషన్లు స్వీకరణ జరుగుతుందని గ్రామపంచాయతీ సర్పంచులకు వార్డు మెంబర్లకు పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చని దుమ్ముగూడెం ఎంపీడీవో వివేక్ రామ్ ఎన్నికల్లోపోటీ చేసే అభ్యర్థులకు తెలిపారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్య పలువురు ఎన్నికల అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు



## సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

### సమాచారహక్కు మానవహక్కు లా సమితి సభ్యులు

నాగార్జునసాగర్(ప్రభాత వార్త నవంబర్ 27

నందికొండ మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలంటూ సమాచారహక్కు మానవహక్కు లా సమితి సభ్యులు నందికొండ మున్సిపాలిటీ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. సమాచారహక్కు మానవహక్కు లా సమితి రాష్ట్ర కోశాధికారి గొట్టిముక్కల శివశంకరా చారి మాట్లాడుతూ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో గత కొంతకాలంగా కోతుల బెడద అధికమైందని, కోతుల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, నందికొండ మున్సిపాలిటీ లో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్స్ ను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని, మూలనపడ్డ చెత్త సేకరణ వాహనాలను తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలని, పారిశుద్ధ్య కార్మికులకు రావలసిన ఐదు నెలల జీతభత్యాలను సైతం త్వరితగతిన అందించాలని తమ సంస్థ తరఫున నందికొండ మున్సిపల్ కమిషనర్ చింత వేణుకు వినతి పత్రం అందజేశామని తెలిపారు. ఇట్టి విషయమై మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి కోతుల నివారణకు తీసుకోవాల్సి న చర్యలపై ఉన్నత అధికారులకు నివేదిక సమర్పిస్తామని, మున్సిపల్ ఆఫీస్ లో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్స్ ను సైతం త్వరితగతిన అందుబాటులోకి తెస్తామని, చెత్త సేకరణ వాహనాలను కూడా అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులకు అందవలసిన ఐదు నెలల జీతాల విషయమై స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డికి పారిశుద్ధ్యకార్మికులతో కలిసి వినతి పత్రం అందజేశామని ఆయన ఉన్నతాధికారులతో మాట్లాడి కార్మికులకు జీతాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు మానవ హక్కు ల సమితి రాష్ట్ర కోశాధికారి జి శివశంకరాచారి, దాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జి బద్రి తదితరులు పాల్గొన్నారు.

